Published by Telangana

TS-25-0034017

# సత్యమేవ జయతే

తెలుగు దినపత్రిక

- ధర్మం నిలబడాలి, సత్యం గెలవాలి, సత్యం మాత్రమే గెలవాలి జైహింద్

సంపుటి : 01 సంచిక : 219 ప్రచురణ : తెలంగాణ, ఎడిటర్ : జె. భాస్కర్, శుక్రవారం 05-09-2025 పేజీలు : 12 వెల : 2/-

## విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా "సత్యమేవ జయతే" తెలుగు దినపత్రికలో బ్యూరో మండలాల రిపోర్టర్గా పనిచేయుటకు జిల్లాల నియోజకవర్గ స్థాయిలో ఉత్సవంతులు అయిన యువతి యువకులు కావలెను కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును. రిపోర్టర్లుగా అపాయింట్మెంట్ అయిన తర్వాత వారికి లైన్ అకౌంట్ కూడా ఇవ్వబడును. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ 9959479375



2లో

## రేప్ కేసులో 20ఏళ్ల జైలు శిక్ష

# ప్రజలను అన్ని విధాల ఆదుకుంటాం



హైదరాబాద్ : 100 ఏళ్ళలో రాని భారీ వరద వచ్చింది... ప్రజలను సంపూర్ణంగా ఆదుకుంటామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. గురువారం కామారెడ్డి జిల్లాలోని వరద ప్రభావిత ప్రాంతాలను సీఎం రేవంత్ రెడ్డి సందర్శించారు. గురువారం కామారెడ్డి జిల్లా పర్యటన నిమిత్తం తాడ్వాయి మండలం ఎర్రపహెడ్ హెలిప్యాడ్ కు చేరుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బృందానికి ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, జిల్లా ప్రత్యేక అధికారి రాజీవ్ గాంధీ హన్మంతు, కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ ఘనంగా స్వాగతం పలికారు. పర్యటనలో ముఖ్యమంత్రి వెంట మంత్రులు సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు పాల్గొన్నారు.

2



## మా బంధం దౌత్యానికి మించినది: సింగపూర్‌పై మోదీ కీలక వ్యాఖ్యలు

- ఏఐ, గ్రీన్ షిప్పింగ్ వంటి భవిష్యత్ రంగాల్లో సహకారం
- చెన్నైలో సింగపూర్ సహకారంతో నైపుణ్యాభివృద్ధి కేంద్రం
- వాణిజ్య ఒప్పందాల సమీక్షకు ఇరు దేశాల నిర్ణయం
- యూపీఐ-పేనౌ అనుసంధానంలో చేరిన మరో 13 భారత బ్యాంకులు

భారత్, సింగపూర్ మధ్య సంబంధాలు కేవలం దౌత్యపరమైన అంశాలకే పరిమితం కాదని, ఇరు దేశాల భాగస్వామ్యం సాంప్రదాయ రంగాలను దాటి అత్యాధునిక సాంకేతిక రంగాల వైపు శరవేగంగా విస్తరిస్తోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. సింగపూర్ ప్రధాని లారెన్స్ వాంగ్‌తో కలిసి గురువారం న్యూఢిల్లీలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇరు దేశాల మధ్య సంబంధాలు పరస్పర ప్రయోజనాలే లక్ష్యంగా, శాంతి, శ్రేయస్సు అనే ఉమ్మడి దార్శనికతతో ముందుకు సాగుతున్నాయని మోదీ అన్నారు.సింగపూర్ ప్రధానిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత లారెన్స్ వాంగ్ భారత్‌లో పర్యటించడం ఇదే మొదటిసారి. ఇరు దేశాల మధ్య దౌత్య సంబంధాలు ఏర్పడి 60 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా ఈ పర్యటనకు మరింత ప్రాధాన్యత లభించింది. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ, "భారత్ 'యాక్ట్ ఈస్ట్' విధానంలో సింగపూర్ ఒక కీలకమైన స్తంభం లాంటిది. ఇండో-పసిఫిక్ ప్రాంతంలో శాంతి,

మిగతా 2లో



2లో

## గణేష్ నిమజ్జనానికి 30వేల మంది పోలీసులతో భారీ బందోబస్తు..

## రాష్ట్రంలో పలు జిల్లాల్లో నాలుగు రోజుల పాటు వర్షాలు



2



2లో

## అమిత్ షా హైదరాబాద్ పర్యటన రద్దు

## ఇంకెన్నాళ్లు బిఆర్ఎస్‌కు దోచిపెడతారు:బండి సంజయ్



2

## పంజాబ్ లో వరద బీభత్సం: 37 మంది మృతి



%ఛండీగఢ్: పంజాబ్‌లో వరద బీభత్సం సృష్టించింది. భారీ వర్షాలు కురవడంతో నదులు, కాలువలు ప్రమాదస్థాయిని దాటి ప్రవహించాయి. వరదలో కొట్టుకొనిపోయి ఇప్పటివరకు 37 మంది మృతి చెందారు. పంజాబ్ పలు గ్రామాలు నీళ్లలో మునిగిపోయాయి. రహదారులన్నీ జలమయంగా మారాయి. పశువులు వరదలలో కొట్టుకొనిపోయి వందల సంఖ్యలో చనిపోయి ఉంటాయని స్థానిక మీడియా వెల్లడించింది. పంజాబ్‌లో 37 ఏళ్ల తర్వాత భారీ వర్షపాతం నమోదైంది. 23 జిల్లాల్లో 1.75 లక్షల హెక్టార్ల పంట నష్టం జరిగింది. పంజాబ్ ప్రభుత్వం రూ.71 కోట్ల తక్షణ సాయం ప్రకటించింది.

## ఆఫ్ఘనిస్థాన్‌లో 2200కు పెరిగిన భూకంప మృతుల సంఖ్య



2

## రెండు ఓటరు కార్డులు కలిగి ఉండడం నేరం!:



దేశవ్యాప్తంగా ఓటర్లకు భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) ఒక కీలకమైన హెచ్చరిక జారీ చేసింది. ఒక వ్యక్తి పేరు మీద ఒకటి కంటే ఎక్కువ ఓటర్ గుర్తింపు కార్డులు ఉండటం తీవ్రమైన నేరమని, అలాంటి వాటిని వెంటనే ప్రభుత్వానికి అప్పగించాలని స్పష్టం చేసింది. ఈ నిబంధనను ఉల్లంఘించిన వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తేల్చిచెప్పింది.ఎన్నికల ప్రక్రియలో పారదర్శకతను కాపాడటంలో భాగంగా ఈసీఐ ఈ నిర్ణయం తీసుకుంది. ఒకే వ్యక్తి బహుళ ఓటు హక్కును వినియోగించుకోవడాన్ని నివారించేందుకే ఈ నిబంధనలను కఠినంగా అమలు చేస్తున్నట్లు పేర్కొంది. ప్రజాప్రాతినిధ్య చట్టం ప్రకారం ఇది శిక్షార్హమైన నేరమని అధికారులు గుర్తు చేస్తున్నారు.

# ప్రజలను అన్ని విధాల ఆదుకుంటాం

కామారెడ్డి జిల్లాలో ఇటీవల కురిసిన వర్షాలతో లింగంపేట్ మండలంలో దెబ్బతిన్న లింగంపల్లి కురుడు బ్రిడ్జి, బుడిగిడ గ్రామంలోని దెబ్బతిన్న పంట పొలాలను కామారెడ్డి పట్టణం జి ఆర్ కాలనీ లో దెబ్బతిన్న రోడ్లు, ముంపుకు గురైన భవనాలను సీఎం పరిశీలించారు. జి ఆర్ కాలనీలో వరద ప్రవాహం వల్ల దెబ్బతిన్న 100 కుటుంబాలకు 11 వేల 500 రూపాయల చొప్పున నష్టపరిహారం చెల్లించినట్లు అధికారులు వివరించారు.

ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, వరదల సమయంలో ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు ప్రజా ప్రతినిధులు అధికారులు సమన్వయం చేసుకొని ముందుకు వెళ్లడం వల్ల ప్రాణ నష్టం తగ్గిందని సీఎం తెలిపారు. కామారెడ్డి ప్రాంతంలో ప్రజా ప్రతినిధులు సమస్య రాగానే అందుబాటులోకి రావడం వల్ల నష్టం తగ్గిందని అన్నారు. వరద ముప్పు రాగానే ఇంచార్జ్ మంత్రివర్యులు సీతక్క, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, ఎమ్మెల్యే ఎంపీ ఇతర ప్రజాప్రతినిధులు నీటిపారుదల రెవెన్యూ, పోలీస్ , ఆర్%ఉ%బీ పంచాయతీరాజ్ వివిధ శాఖల అధికారులను సమన్వయం చేసుకుంటూ ప్రజలను ఆదుకునేందుకు కృషి చేశామని అన్నారు.కామారెడ్డి పట్టణంలో ముంపుకు గురైన ప్రాంతాల ప్రజలకు జరిగిన నష్టం మరోసారి రాకుండా శాశ్వత పరిష్కారం ఆలోచించాలని ముఖ్యమంత్రి కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజల సమస్యలకు పరిష్కారం చూపేందుకు ప్రభుత్వం 100 శాతం చిత్తశుద్ధితో పని చేస్తుందని అన్నారు.ప్రైవేట్ పాఠశాలలు చదివే పిల్లలు కూడా వరదల వల్ల పుస్తకాలు కోల్పోయారని కలెక్టరేట్ నిధుల నుంచి వెంటనే మంజూరు చేయాలని అన్నారు. వరద బాధితుల సహాయార్థం స్థానికంగా ఉన్న పరిశ్రమలతో మాట్లాడి సిఎస్ఆర్ నిధులను సమర్ధనీయంగా వినియోగించాలని సీఎం సూచించారు. కామారెడ్డి నియోజకవర్గాన్ని కొడంగల్ స్థాయిలో అభివృద్ధి చేయడం జరుగుతుందని అన్నారు. ప్రజల కష్టాలలో అండగా ఉండేందుకు తాను ముందు ఉంటానని అన్నారు. 103 సంవత్సరాల క్రితం 23 లక్షలతో నిర్మించిన పోచారం ప్రాజెక్టు భారీ వరదలను తట్టుకొని దృఢంగా ఉందని అన్నారు.వరదల వల్ల తెగిపోయిన రోడ్లు బ్రిడ్జి లను మరమ్మత్తు వేగవంతంగా పూర్తి చేస్తామని అన్నారు. వరదల వల్ల ఇండ్లు కోల్పోయిన వారికి ఇందిరమ్మ ఇండ్లు అందించాలని అన్నారు. వరదల వల్ల ప్రాణాలు కోల్పోయిన బాధితుల కుటుంబాలకు వెంటనే ఐదు లక్షల నష్టపరిహారం విడుదల చేయాలని సీఎం ఆదేశించారు. పశు సంపద నష్టపోయిన రైతులకు కూడా పరిహారం అందించాలని, ఇండ్లలోకి నీళ్లు వచ్చిన వారికి పరిహారం అందేలా చూడాలని, జిల్లా కలెక్టర్ స్వయంగా కాలనీలను తనిఖీ చేస్తూ ఎవరు మిస్ కాకుండా అందరికీ పరిహారం అందించాలని అన్నారు. లింగంపేట్ మండలంలో ఆర్%ఉ%బీ వంతెన తాత్కాలిక మరమ్మత్తులతో సరిపెట్టకుండా బ్రిడ్జి నిర్మాణానికి పూర్తిస్థాయి ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు తలెత్తకుండా బ్రిడ్జి కమ్ బ్యారేజ్ లేదా బ్రిడ్జి కమ్ చెక్ డ్యాం తరహాలో నిర్మించేందుకు సాధ్యాసాధ్యాలు పరిశీలించాలని, పూర్తి స్థాయి అంచనాలతో బ్రిడ్జి నిర్మాణానికి ప్రతిపాదన సిద్ధం చేయాలని సీఎం ఆదేశించారు. 100 సంవత్సరాల్లో రానంత భారీ వరద వచ్చిందని, ఇటువంటి క్లిష్ట పరిస్థితులలో ప్రజలను పూర్తిస్థాయిలో ఆదుకుంటామని అన్నారు. వరదల వల్ల పంట పొలాల్లోకి వచ్చిన ఇసుక మేటలు తొలగిస్తామని, వరద నష్టం పై అధికారులు అంచనా సమర్పించిన వెంటనే పంట పొలాలకు నష్టపరిహారం అందజేస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. నిజామాబాద్ ఇంచార్జి మంత్రి వర్యులు దనసరి అనసూయ సీతక్క మాట్లాడుతూ,ప్రజల కష్టాలలో భాగస్వామ్యం కావాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి నేడు కామారెడ్డిలో పర్యటిస్తున్నారని తెలిపారు.ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ మాట్లాడుతూ, తక్కువ సమయంలో భారీ వర్షం కురవడం వల్ల ఫ్లాష్ ఫ్లడ్స్ వచ్చాయని, ప్రభుత్వం అలర్ట్ చేసిన వెంటనే అధికారులు, నాయకులు కలిసికట్టుగా పని. చేయడం వల్ల 300 పైగా ప్రజల ప్రాణాలు కాపాడ గలిగామని అన్నారు. హైవే దెబ్బ తినడం వల్ల ఇబ్బందులు పడిన ఇతర రాష్ట్రాల ప్రజలకు కూడా ప్రభుత్వం పూర్తి సహాయ సహకారాలు అందించడం జరిగిందని అన్నారు .పిసిసి చీఫ్, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ, వరదల సమయంలో ముఖ్యమంత్రి ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తూ ప్రజలను ఆదుకున్నామని అన్నారు. వాతావరణ పరిస్థితుల కారణంగా గతంలో రాలేకపోయామని , పోచారం, నిజం సాగర్ ప్రాజెక్టు వరద ఉధృతి ఎప్పటికప్పుడు పరిశీలించి చర్యలు చేపట్టామని అన్నారు. జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కర్ మాట్లాడుతూ, వరదల వల్ల కామారెడ్డి జిల్లా లో తీవ్ర నష్టం జరిగిందని , ముఖ్యమంత్రి వెంటనే అధికార యంత్రాంగం అప్రమత్తం చేసి ప్రజల కష్టాల తొలగించేందుకు చర్యలు చేపట్టారని, దీని కోసం కృషి చేసిన అధికారులకు అభినందనలు తెలిపారు.కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణా రెడ్డి మాట్లాడుతూ, వరదల సమయంలో అధికారులు బాగా పని చేసి ప్రజల ప్రాణాల సంరక్షించారన్నారు, కామారెడ్డి ప్రజలలో ఆత్మస్థైర్యం నింపేందుకు ముఖ్యమంత్రి పర్యటించడం చాలా సంతోషంగా ఉందని, ఇక్కడే సమస్యలను శాశ్వత పరిష్కారం చూపాలని ఎమ్మెల్యే కోరారు. వరదల వల్ల దెబ్బతిన్న రోడ్లు బ్రిడ్జి మరమ్మత్తు పనులు వేగవంతంగా పూర్తి చేయాలని ఆయన కోరారు.ఈ పర్యటనలో ముఖ్యమంత్రి వెంట రాష్ట్ర ఉన్నతాధికారు, ప్రజా ప్రతినిధులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.ఇటీవల కురిసిన భారీ వర్షాల వలన పంటలు, రహదారులు, గృహాలు, మౌలిక వసతులు తీవ్రంగా దెబ్బతిన్న నేపథ్యంలో రాష్ట్ర ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. సంబంధిత శాఖలు అప్రమత్తంగా ఉండి నష్ట నివారణ చర్యలు వేగవంతంగా చేపట్టారని అభినందించింది వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా తక్షణ సహాయక చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.శుక్రవారం సాయంత్రం సీఎం కామారెడ్డి కలెక్టరేట్ లో మంత్రులు, ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ముఖ్య మంత్రి మాట్లాడుతూ, ప్రజలకు చిన్న సమస్య వచ్చినా వెంటనే స్పందించాలన్నారు. విపత్తు సమయంలో పాలన యంత్రాంగం ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వరద సహాయక చర్యల్లో అధికారులు చూపుతున్న చొరవను అభినందించిన సీఎం, వరద నష్టపరిహారానికి యుద్ధ ప్రాతిపదికన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. నష్టాన్ని శాస్త్రీయంగా అంచనా వేసి పారదర్శక నివేదికలు రూపొందించి కేంద్రానికి పంపాలని సూచించారు. పంటల నష్టం, గృహ నష్టం, రహదారుల దెబ్బతినడం, మౌలిక వసతుల పునరుద్ధరణకు సంబంధించి ఖచ్చితమైన వివరాలు సేకరించాలని జిల్లా కలెక్టర్ కు సీఎం స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి నివేదికలు తయారు చేయాలని, విధుల్లో అలసత్వం కనబరిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాగే పోచారం డ్యామ్ మరమ్మత్తు పనులను శాశ్వత ప్రాతిపదికన చేపట్టాలని సీఎం ఆదేశించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో ఆహారం, త్రాగునీరు, వైద్య సేవలు, పునరావాసం వంటి మౌలిక అవసరాలు తక్షణమే అందించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. సమస్యలు వచ్చినప్పుడు మాత్రమే కాకుండా ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండే విధంగా జిల్లా యంత్రాంగం పని చేయాలని సీఎం స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం నిబంధనల ప్రకారం వరద సహాయంపై ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేసి నివేదిక సమర్పించాలని సీఎం సూచించారు, అంతకుముందు జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్, జిల్లాలో కురిసిన భారీ వర్షాలు, వరదల వలన జరిగిన నష్టాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సీఎం ముందు వివరించారు.ఈ సమావేశంలో మంత్రులు సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, గౌరవ సలహాదారు షబ్బీర్ అలీ, జిల్లా ప్రత్యేక అధికారి రాజీవగాంధీ హన్మంతు, ఎస్పీ రాజేష్ చంద్ర, ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు, కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి రమణారెడ్డి, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.ఇటీవల కురిసిన భారీ వర్షాల వలన పంటలు, రహదారులు, గృహాలు, మౌలిక వసతులు తీవ్రంగా దెబ్బతిన్న నేపథ్యంలో రాష్ట్ర ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. సంబంధిత శాఖలు అప్రమత్తంగా ఉండి నష్ట నివారణ చర్యలు వేగవంతంగా చేపట్టారని అభినందించింది వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా తక్షణ సహాయక చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.శుక్రవారం సాయంత్రం సీఎం కామారెడ్డి కలెక్టరేట్ లో మంత్రులు, ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య మంత్రి మాట్లాడుతూ, ప్రజలకు చిన్న సమస్య వచ్చినా వెంటనే స్పందించాలన్నారు. విపత్తు సమయంలో పాలన యంత్రాంగం ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వరద సహాయక చర్యల్లో అధికారులు చూపుతున్న చొరవను అభినందించిన సీఎం, వరద నష్టపరిహారానికి యుద్ధ ప్రాతిపదికన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. నష్టాన్ని శాస్త్రీయంగా అంచనా వేసి పారదర్శక నివేదికలు రూపొందించి కేంద్రానికి పంపాలని సూచించారు. పంటల నష్టం, గృహ నష్టం, రహదారుల దెబ్బతినడం, మౌలిక వసతుల పునరుద్ధరణకు సంబంధించి ఖచ్చితమైన వివరాలు సేకరించాలని జిల్లా కలెక్టర్ కు సీఎం స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి నివేదికలు తయారు చేయాలని, విధుల్లో అలసత్వం కనబరిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాగే పోచారం డ్యామ్ మరమ్మత్తు పనులను శాశ్వత ప్రాతిపదికన చేపట్టాలని సీఎం ఆదేశించారు.

# ఇంకెన్నాళ్లు బిఆర్ఎస్‌కు దోచిపెడతారు:బండి సంజయ్

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కరీంనగర్‌లోని గ్రానైట్ అసోసియేషన్ నాయకులకు ఝలక్ ఇచ్చారు. 20 ఏళ్లుగా గ్రానైట్ వ్యాపారులంతా బీఆర్ఎస్‌కు దోచిపెడుతూనే ఉన్నారని, ఇంకెన్నాళ్లు దోచిపెడతారని ప్రశ్నించారు. ఒక్కో గ్రానైట్ కటింగ్ మి షన్ దుకాణం నుండి సభ్యత్వం పేరుతో గ్రానైట్ అసోసియేషన్ రూ.10 లక్షల నుండి రూ.50 లక్షలదాకా వసూలు చేసిందని, ఆ సొమ్మును ఏం చేశారని చెప్పాలన్నారు.గ్రానైట్ వ్యాపారు ల నుండి వెయ్యి కోట్లు తీసుకున్నట్లు నాపై కొందరు దుష్ప్రచారం చేస్తూ నిందలేసినా ఖం డించలేదని వారిపై మండిపడ్డారు. గురువారం గణేశ్ నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించేందుకు కేంద్ర మంత్రి బండి సంజయ్ తొలుత మానకొండూరు చెరువు వద్దకు వచ్చారు. అక్కడ గ్రా నైట్ అసోసియేషన్ నాయకులు తిరుపతి గౌడ్ తోపాటు మరికొందరు నాయకులు ఎదురుపడ్డారు.ప్రధాని మోదీ చైనా పర్యటనకు వెళ్లొచ్చాక వ్యాపార సంబంధాలు మెరుగుపడ్డాయని, గ్రానైట్ వ్యాపారం పుంజుకునే అవకాశం ఉందని గ్రానైట్ అసోసియేషన్ నేతలు చెప్పారు. ఆ వెంటనే సంజయ్ స్పందిస్తూ "మరి కనీసం ప్రెస్ మీట్ పెట్టి మోదీకి థ్యాంక్స్ అయినా చెప్పారా? ఎందుకు చెప్పలేదు? గత 20 ఏళ్లుగా మీరంతా బీఆర్ఎస్ కు దోచిపెడుతూనే ఉన్నారు. మీలో కొందరు వ్యాపారాల కోసం రాజకీయాలను వాడుకుంటున్నారని అన్నారు. కొందరు రాజకీయ నాయకులై వ్యాపారాలను పెంచుకుంటున్నారని పేర్కొన్నారు. వచ్చిన సొమ్ముతో రాజకీయాలు చేస్తారు.. మాలోంటోళ్లను ఓడగొట్టాలని చూస్తారు."అని చురకలంటించారు. గ్రానైట్ అసోసియేషన్ నుండి బండి సంజయ్ కోట్ల రూపాయల లంచం తీసుకున్నాడంటూ గతంలో జరిగిన దుష్ప్రచారాన్ని ఈ సందర్భంగా సంజయ్ వారి వద్ద ప్రస్తావించారు.ఏనాడై నా మీరు నాకు ఒక్క రూపాయి అయినా ఇచ్చారా? నేను గెలిచిన తరువాత కూడా మీలో ఒ క్కరైనా నా దగ్గరకు వచ్చి కనీసం బొకే అయినా ఇచ్చారా? ఒక్క స్వీటు ముక్క కూడా తిన్పిం చలేదు కదా.. కానీ బయట మాత్రం కొందరు నాకు 700 కోట్ల రూపాయలు ఇచ్చారని నిం దలేస్తుంటే మీ అసోసియేషన్ కనీసం ఖండించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పైగా వందల కోట్ల రూపాయలను బీఆర్ఎస్‌కు దోచి పెట్టి ఆ పార్టీని ఇంకా సాదుతున్నారని న్నారు. కానీ సమాజానికి సేవ చేయాలనే ఆలోచన మాత్రం మీకు రావడం లేదు."అని వ్యాఖ్యానించారు. రూ. 300 కోట్లకు మించి లేదు. బయటకు పోయి మాత్రం వెయ్యి కోట్లు ఇచ్చినట్లు ప్రచారం చేసుకుంటున్నారని అన్నారు. వసూలు చేసింది. దాదాపు 350 నుండి 500 షాపుల దాకా డ బ్బులు వసూలు చేసినట్లు సమాచారం ఉందన్నారు. మరి ఆ సొమ్మును ఏం చేశారు? సమా జానికి ఏమైనా సేవ చేశారా? గణేశ్ పండుగ సందర్భంగా గల్లీగల్లీలో గణేష్ మండపాలు పెడతారు%కనీసం తట్టెడు మట్టి పోశారా? కరెంట్ బిల్లులైనా కట్టారా? అధికారులు, పోలీసు లు సొంతంగా ఖర్చు పెట్టుకుని తిండి తింటూ రాత్రింబవళ్లు డ్యూటీ చేస్తున్నారు. అట్లాంటి వాళ్లకు భోజన..కనీసం మంచి నీళ్ల సదుపాయాలైనా కల్పించారా? అవేమీ చేయరు. మరి వ సూలు చేసిన కోట్ల రూపాయలను ఏం చేశారు? తీస్తా..ఆ లెక్కలన్నీ త్వరలోనే బయటకు తీ స్తా%ౌ%అని అన్నారు. దీంతో ఖంగుతిన్న దీంతో ఖంగుతిన్న గ్రానైట్ అసొసియేషన్ నాయకులు సమాజానికి సేవ చేస్తామని అందులో భాగంగానే గణేష్ నిమజ్జనం సందర్భంగా క్రేన్లను ఏ ర్పాటు చేశామని చెప్పారు. త్వరలోనే మోదీకి సైతం థ్యాంక్స్ చెబుతామని, గ్రానైట్ అసోసి యేషన్ పేరుతో సమాజానికి సేవా కార్యక్రమాలు చేస్తామని చెప్పారు. అనంతరం సంజయ్ మాట్లాడుతూ ఎవ్వరికీ పైసలు ఇవ్వాల్సిన అవసరం లేకుండా స్వేచ్ఛగా వ్యాపారం చేసుకునే పరిస్థితిని కల్పిస్తానని, సమాజానికి సేవ చేసే కార్యక్రమాలు చేయాలని సూచిస్తూ ముందుకు సాగారు.

# గణేష్ నిమజ్జనానికి 30వేల మంది పోలీసులతో భారీ బందోబస్తు..

నిమజ్జనానికి భారీ బందోబస్తు హైదరాబాద్ పోలీసులు భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు. ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటున్నారు. ఇప్పటికే హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సివి ఆనంద్ జోన్ల వారీగా పోలీస్ అధికారులతో సమీక్ష సమావేశాలు నిర్వహించారు. సమావేశాల్లో అధికారులకు వినాయకుడి నిమజ్జనం ప్రశాంతంగా ముగిసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఏర్పాలు చేసిన విగ్రహాలను త్వరగా నిమజ్జనం చేసేలా ఆయా మండపాల నిర్వాహకులతో సమావేశమై మార్గనిర్దేశం చేయాలని ఆదేశించారు. హైదరాబాద్ పోలీస్ విభాగాల నుండి దాదాపు 19,000 మంది, జిల్లాల నుండి 8,500 మంది పోలీసులు, 42 ప్లాటూన్లు, 10 సీఏపీఎఫ్ కంపెనీలు, ఆక్టోపస్ బృందాలను నిమజ్జనం బందోబస్తుకు వినియోగించనున్నారు. మొత్తం 30,000మంది పోలీసులను వినాయకుడి నిజ్జనానికి వినియోగిస్తున్నారు. వీటికి తోడు నిమజ్జన ఊరేగింపులను సీసీటీవీ కెమెరాలు, డ్రోన్లు, క్యూఆర్ కోడ్ ఆధారిత స్టిక్కర్లతో పర్యవేక్షించనున్నారు. నగరంలోని 10,900 గణేష్ మండపాలకు ఆన్‌లైన్‌లో అనుమతులు ఇచ్చారు, వీటిని నిర్వాహకులు త్వరగా నిమజ్జనం చేసేలా సమయం ఇచ్చారు, వాటికి జియో ట్యాగింగ్ చేయడంతో నిమజ్జనం త్వరగా పూర్తిచేయించేందుకు చర్యలు తీసుకుంటున్నారు.

అలాగే ఎన్టీఆర్ మార్గ్, పీపుల్స్ ప్లాజా వద్ద ఉమ్మడి నియంత్రణ కేంద్రాలను ఏర్పాటు చేశారు. బంజారాహిల్స్‌లోని టీజీ ఐసీసీసీ వద్ద 24 గంటలూ పనిచేసే విధంగా ఉమ్మడి నియంత్రణ కేంద్రం ఏర్పాటు చేశారు. హుస్సేన్ సాగర్, మీరాలం ట్యాంక్, రాజన్న భావి, ఎన్టీఆర్ స్టేడియం వంటి ప్రాంతాలలో 40 క్రేన్లు ఏర్పాటు చేశారు. ఖైరతాబాద్ గణేష్ ఉత్సవ సమితి సెప్టెంబర్6వ తేదీ మధ్యాహ్నం వరకే నిమజ్జనం చేసేలా పోలీసులు చర్యలు తీసుకున్నారు. బడా గణేష్ విగ్రహాన్ని ముందుగా నిమజ్జనం చేస్తే మిగతా వాటిని త్వరగా చేయవచ్చని పోలీసులు భావిస్తున్నారు. విగ్రహాలను నిమజ్జనం చేసేందుకు ట్యాంక్‌బండ్‌పై 40 క్రేన్ల ఏర్పాటు చేశారు. బాలాపూర్ నుంచి ప్రారంభం కానున్న ఊరేగింపులు హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సివి ఆనంద్ ఇది వరకే పరిశీలించారు. అధికారులకు పలు సూచనలు చేశారు, ఊరేగింపుకు ఎలాంటి ఆటంకం కలుగకుండా చర్యలు తీసుకోవాలని స్థానిక పోలీస్ అధికారులను ఆదేశించారు. %వినాయక నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు చర్యలు తీసుకున్నారు. బ్లూకోట్ సిబ్బందిని నగరంలోని పలు ప్రాంతాల్లో మోహరించనున్నారు. ఏదైన సంఘటన జరిగితే వెంటనే అక్కడికి వెళ్లే విధంగా చర్యలు తీసుకున్నారు. అలాగే పెట్రోలింగ్ వాహనాలకు కెమెరాలను అమర్చి నగరంలో పెట్రోలింగ్ నిర్వహించనున్నారు. దాని ద్వారా ఎప్పటి కప్పుడు కమాండ్ కంట్రోల నుంచి ఆదేశాలు జారీ చేయనున్నారు, కొందరు పోలీసులకు బాడీ వార్న్ కెమెరాలను ఏర్పాటు చేశారు. దీని ద్వారా కూడా వినాయకుండి నిమజ్జనాన్ని పరిశీలించనున్నారు. ఎక్కడైనా ట్రాఫిక్ జాం ఏర్పడినా వెంటనే పోలీసులు అక్కడికి చేరుకునేలా ఏర్పాట్లు చేశారు.

# భారత్‌కు అండగా రష్యా.. అమెరికాపై పుతిన్ తీవ్ర వ్యాఖ్యలు

**భారత్, చైనాలపై అమెరికా సుంకాల విధింపుపై**

**పుతిన్ ఆగ్రహం**

**ఆసియా శక్తులను ట్రంప్ అణగదొక్కాలని**

**చూస్తున్నారని విమర్శ**

**ఆర్థిక ఒత్తిడిని ఒక ఆయుధంగా**

**వాడుతున్నారని ఆరోపణ**



భారత్, చైనా వంటి దేశాలపై అమెరికా అనుసరిస్తున్న తీరును రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ తీవ్రంగా తప్పుబట్టారు. భారీ సుంకాలతో ఆ దేశాలను ఆర్థికంగా దెబ్బతీయాలని చూడటం సరికాదని ఆయన విమర్శించారు. అమెరికాతో సుంకాల వివాదం నడుస్తున్న వేళ, భారత్‌కు మద్దతుగా పుతిన్ చేసిన ఈ వ్యాఖ్యలు అంతర్జాతీయంగా ప్రాధాన్యం సంతరించుకున్నాయి.చైనా పర్యటనలో ఉన్న పుతిన్, ఎస్‌సీవో సదస్సు అనంతరం మీడియాతో మాట్లాడారు. ఆసియాలోని రెండు అతిపెద్ద శక్తులైన భారత్, చైనాలను అణగదొక్కేందుకు ట్రంప్ ప్రభుత్వం ఆర్థిక ఒత్తిడిని ఒక ఆయుధంగా ఉపయోగిస్తోందని ఆయన ఆరోపించారు. ఈ రెండు దేశాల మధ్య భాగస్వామ్యాన్ని బలహీనపరిచేందుకే అమెరికా ఇలాంటి చర్యలకు పాల్పడుతోందని అన్నారు."భారత్, చైనాలు దాదాపు 150 కోట్ల జనాభా చొప్పున, శక్తిమంతమైన ఆర్థిక వ్యవస్థలుగా ఎదుగుతున్నాయి. వాటికంటూ ప్రత్యేక రాజకీయ వ్యవస్థలు, చట్టాలు ఉన్నాయి. అలాంటి దేశాలను టారిఫ్‌లతో శిక్షించాలని చూస్తే, అక్కడి నాయకత్వంపై తీవ్ర ఒత్తిడి పడుతుంది. వారి చరిత్రలో వలసవాదం వంటి కష్టకాలం ఉంది. సుదీర్ఘకాలం వారి సార్వభౌమత్వంపై పన్నులు విధించారు. ఆ రోజులు పోయాయి. ఇప్పటికీ వారిని అణగదొక్కాలని మాట్లాడటం సరికాదు. భాగస్వాములతో మాట్లాడేటప్పుడు సరైన పదాలు వాడాలి" అని పుతిన్ స్పష్టం చేశారు.రష్యా నుంచి భారత్ చమురు కొనుగోలు చేస్తోందన్న కారణంతో ట్రంప్ ప్రభుత్వం భారీగా సుంకాలను విధించిన విషయం తెలిసిందే.

## రేప్ కేసులో 20ఏళ్ల జైలు శిక్ష

బాలికకు మాయమాటలు చెప్పి అత్యాచారానికి పాల్పడిన నిందితుడికి 20 ఏళ్ల జైలు శిక్ష, రూ.10వేల జరిమానా విధిస్తూ మేడ్చల్ పోక్సో కోర్టు గురువారం తీర్పు చెప్పింది. ఎపిలోని ఈస్ట్‌గోదావరి జిల్లాకు చెందిన అడ్డాల నాని(28) అల్వాల్‌కు బతుకు దెరువు కోసం వచ్చి కూలీ పనులు చేస్తున్నాడు. తన ఉంటున్న ఇంటికి సమీపంలో ఉంటున్న బాలికతో సన్నిహితంగా మెలిగాడు. ఈ క్రమంలోనే బాలికను నిర్మానుష్య ప్రాంతానికి తీసుకుని వెళ్లి పలుమార్లు అత్యాచారం చేశాడు. ఈ విషయం బాలిక కుటుంబ సభ్యులకు చెప్పడంతో అల్వాల్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకున్న అప్పటి ఇన్స్‌స్పెక్టర్ యాదగిరి దర్యాప్తు చేసి కోర్టులో సాక్షాలు సమర్పించారు. వాటిని పరిశీలించి కోర్టు నిందితుడు జైలు శిక్ష, జరిమానా విధించింది.

## అమిత్ షా హైదరాబాద్ పర్యటన రద్దు

కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా హైదరాబాద్ టూర్ షెడ్యూల్ ఫిక్స్ కాగా చివర్లో పర్యటన క్యాన్సిల్ అయ్యింది. ఉప రాష్ట్రపతి ఎన్నిక, ఎంపిలతో భేటీ కారణంగా అమిత్ షా హైదరాబాద్ టూర్ క్యాన్సిల్ చేసుకున్నట్లు సమాచారం. షెడ్యూల్ ప్రకారం 2025, సెప్టెంబర్ 6న ఖైరతాబాద్ బడా గణపతి శోభాయాత్రలో అమిత్ షా పాల్గొనాల్సి ఉంది. అమిత్ షా రాక నేపథ్యంలో ఇప్పటికే పోలీసులు, అధికారులు, బిజెపి శ్రేణులు పెద్ద ఎత్తున ఏర్పాట్లు కూడా చేశారు. కానీ, సెప్టెంబర్ 9న జరగనున్న రాష్ట్రపతి ఎన్ని క సన్నాహాలు, ఎంపిలతో భేటీ కారణంగా అమిత్ షా హైదరాబాద్ పర్యటనను రద్దు చేసుకున్నట్లు తెలుస్తోంది. అయితే, అమిత్ షా పర్యటన రద్దు వెనక కారణం ఇదేనా లేక మరేదైనా ఉందా అనేది వెల్లడి కావాల్సి ఉంది.

## ఆఫ్ఘనిస్థాన్‌లో 2200కు పెరిగిన భూకంప మృతుల సంఖ్య

ఆఫ్ఘనిస్థాన్‌లో గత వారం సంభవించిన భూకంపం కారణంగా విధ్వంసం అయిన భవనాల నుంచి వందలాది మృతదేహాలను వెలికితీశారు. దీంతో మృతుల సంఖ్య 2200కు పైగా చేరిందని తాలిబాన్ ప్రభుత్వ ప్రతినిధి గురువారం తెలిపారు. ఆదివారం రాత్రి పర్వత ప్రాంతాలు, తూర్పు మారుమూల ప్రాంతాలలోని అనేక ప్రాంతాలను 6.0 తీవ్రతతో కూడిన భూకంపం కుదిపేసింది. దీంతో అనేక గ్రామాలు నేలమట్టమయ్యాయి, శిథిలాల కింద జనాలు చిక్కుకున్నారు. కన్నూర్‌లో ఎక్కువ మరణాలు సంభవించాయి. అక్కడ జనాలు పర్వతాలతో లోతైన నదీ లోయలలో నివసిస్తుంటారు. భూకంప బాధితుల కోసం గుడారాలు వేశాము. ప్రాథమిక, అత్యవసర ఆరోగ్య సేవలు అందిస్తున్నాము' అని కూడా తెలిపారు. తాలిబాన్లు 2021లో అధికారం చేజిక్కించుకున్నాక ఆఫ్ఘనిస్థాన్‌లో ఆదివారం వచ్చిన భూకంపం అతిపెద్ద మూడో విధ్వంసకర భూకంపం.

## రాష్ట్రంలో పలు జిల్లాల్లో నాలుగు రోజుల పాటు వర్షాలు

%వాయువ్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ఒడిశా తీరం దాటి అక్కడే స్థిరంగా ఉందని దీంతో రాష్ట్రంలోని పలు జిల్లాల్లో నాలుగు రోజుల పాటు తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. అల్పపీడనం కారణంగా గాలులు సదులు తిరుగుతూ రాష్ట్రంపై ప్రభావం చూపుతున్నాయని తెలిపింది. అల్పపీడనం సుమద్ర మట్టానికి 7.6 కిలోమీటర్ల ఎత్తు వరకు విస్తరించి, నైరుతి దిశగా వంగి ఉందని అధికారులు తెలిపారు. రాబోయే 24 గంటల్లో ఉత్తర ఒడిశాను ఆనుకుని ఉత్తర ఛత్తీస్‌గఢ్ వైపు పయనించే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం అంచనా వేసింది.అయితే అల్పపీడనం బలహీన పడుతుందా, తిరిగి సముద్రంలోకి వస్తుందా అనే విషయంపై స్పష్టత లేదని వాతావరణ కేంద్రం పేర్కొంది. ఈ క్రమంలో శుక్రవారం రాష్ట్రంలోని ఆదిలాబాద్, కొమరంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. బలమైన ఉపరితల గాలులు గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో రాష్ట్రంలోని మిగిలిన జిల్లాల్లో అడక్కడక్క వీచే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం తెలిపింది. దీంతో పాటు మరో మూడు రోజులు పలు జిల్లాల్లో తేలికపాటి వర్షాలతో పాటు బలమైన ఉపరితల గాలులు వీస్తాయని వాతావరణ కేంద్రం ఆకుపచ్చ రంగు హెచ్చరికలు జారీ చేసింది.

## మా బంధం దౌత్యానికి మించినది: సింగపూర్‌పై మోదీ కీలక వ్యాఖ్యలు

స్థిరత్వం కోసం ఆసియాన్‌తో కలిసి పనిచేయడం కొనసాగిస్తాం" అని పేర్కొన్నారు.భవిష్యత్ భాగస్వామ్యం కోసం ఒక స్పష్టమైన రోడ్‌మ్యాప్‌ను సిద్ధం చేసినట్లు ప్రధాని వెల్లడించారు. ఇకపై సహకారం అధునాతన తయారీ, గ్రీన్ షిప్పింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), క్వాంటం టెక్నాలజీ, పట్టణ నీటి నిర్వహణ వంటి నూతన రంగాలకు విస్తరిస్తుందని తెలిపారు. ఇందులో భాగంగా సింగపూర్ సహకారంతో చెన్నైలో 'నేషనల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ స్కిల్లింగ్' ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. ఈ కేంద్రం ద్వారా అధునాతన తయారీ రంగంలో అవసరమైన నైపుణ్యం కలిగిన మానవ వనరులను తీర్చిదిద్దుతామని వివరించారు.డిజిటల్ కనెక్టివిటీలో భాగంగా ఇప్పటికే విజయవంతమైన యూపీఐ-పేనౌ అనుసంధానంలో కొత్తగా మరో 13 భారతీయ బ్యాంకులు చేరినట్లు మోదీ తెలిపారు. ద్వైపాక్షిక సమగ్ర ఆర్థిక సహకార ఒప్పందంతో (%జజుజూా%) పాటు, ఆసియాన్‌తో ఉన్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాన్ని కూడా నిర్ణీత సమయంలో సమీక్షించాలని ఇరు దేశాలు నిర్ణయించాయని ఆయన పేర్కొన్నారు. గుజరాత్‌లోని గిఫ్ట్ సిటీ ఇరు దేశాల స్టాక్ మార్కెట్లను కలుపుతూ ఒక వారధిగా నిలుస్తోందని ప్రధాని మోదీ అన్నారు. ఆగ్నేయాసియాలో సింగపూర్ భారత్‌కు అతిపెద్ద వాణిజ్య భాగస్వామి అని, రక్షణ సంబంధాలు కూడా రోజురోజుకు బలపడుతున్నాయని ఆయన గుర్తు చేశారు.

## గణేశ్ మహా నిమజ్జనం: హైదరాబాద్‌లో భారీగా ట్రాఫిక్ ఆంక్షలు

**సెప్టెంబరు 6,7 తేదీల్లో నిమజ్జనాలు**

**ట్యాంక్‌బండ్, నెక్లెస్ రోడ్ వైపు వెళ్లే ప్రధాన మార్గాలు మూసివేత**

**ప్రత్యామ్నాయ మార్గాల్లో వాహనాల రాకపోకలకు పోలీసుల ఏర్పాట్లు**

నవరాత్రుల పాటు అంగరంగ వైభవంగా పూజలందుకున్న గణనాథులు గంగమ్మ ఒడికి చేరే సమయం ఆసన్నమైంది. వినాయక చవితి ఉత్సవాల ముగింపు ఘట్టమైన గణేశ్ విగ్రహాల నిమజ్జనం సందర్భంగా హైదరాబాద్ మహానగరంలో పోలీసులు సెప్టెంబరు 6, 7 తేదీల్లో భారీ ట్రాఫిక్ ఆంక్షలను ప్రకటించారు. దాదాపు 28 గంటల పాటు నగరంలోని కీలక మార్గాలలో వాహనాల రాకపోకలను నియంత్రించనున్నారు. శోభాయాత్ర ప్రశాంతంగా, సాఫీగా సాగేందుకు, అదే సమయంలో సాధారణ ప్రజలకు అసౌకర్యం కలగకుండా ఉండేందుకు ఈ చర్యలు తీసుకుంటున్నట్లు నగర పోలీస్ యంత్రాంగం వెల్లడించింది. ఈ సమయంలో నగరవాసులు పోలీసులకు సహకరించి, ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాలని విజ్ఞప్తి చేశారు.ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈసారి కూడా నగరం నలుమూలల నుంచి విగ్రహాలు హుస్సేన్ సాగర్, ఎన్టీఆర్ మార్గ్ వైపు తరలిరానున్నాయి. ఇందులో అత్యంత ప్రధానమైన బాలాపూర్ గణేశుడి శోభాయాత్ర బాలాపూర్ నుంచి ప్రారంభమై చాంద్రాయణగుట్ట, చార్మినార్, అబిడ్స్, లిబర్టీ మీదుగా ట్యాంక్‌బండ్ వైపు సాగుతుంది. అదేవిధంగా, సికింద్రాబాద్ ప్రాంతం నుంచి వచ్చే విగ్రహాలు ప్యాట్నీ, పారడైజ్, రాణిగంజ్, కర్బలామైదాన్ మీదుగా ట్యాంక్‌బండ్‌కు చేరుకుంటాయి. టోలిచౌకీ, మెహిదీపట్నం, లక్డీకాపూల్ ప్రాంతాల నుంచి వచ్చే విగ్రహాలు ఖైరతాబాద్ మీదుగా నెక్లెస్ రోడ్ వైపు వెళ్తాయి. టప్పాచబుత్ర, ఆసిఫ్‌నగర్ నుంచి వచ్చే విగ్రహాలను ఎంజే మార్కెట్ వరకు మాత్రమే అనుమతిస్తారు. ఈ ప్రధాన మార్గాలన్నింటిలో సాధారణ వాహనాల రాకపోకలను పూర్తిగా నిలిపివేయనున్నారు.

నగరంలోని వివిధ జోన్లలో ట్రాఫిక్‌ను భారీగా మళ్లించనున్నారు. ముఖ్యంగా సౌత్ ఈస్ట్ జోన్‌లో కేశవగిరి, చాంద్రాయణగుట్ట, మూసారాంబాగ్, చంచల్‌గూడ ప్రాంతాల నుంచి వచ్చే ట్రాఫిక్‌ను ఇతర మార్గాల వైపు పంపిస్తారు. అలియాబాద్, మదీనా, నయాపూల్, ఎంజే మార్కెట్, శివాజీ బ్రిడ్జ్, పుత్లిబౌలి, హిమాయత్‌నగర్, వైఎంసిఏ వంటి రద్దీ ప్రాంతాలలో కఠినమైన ఆంక్షలు ఉంటాయి. అదేవిధంగా, లిబర్టీ, అబిడ్స్, ఖైరతాబాద్, ట్యాంక్‌బండ్, బుద్ధభవన్ జంక్షన్లను పూర్తిగా మూసివేస్తారు. నార్త్ జోన్‌లో ప్యాట్నీ, పారడైజ్, రాణిగంజ్ చౌరస్తాలలో ట్రాఫిక్‌ను దారి మళ్లిస్తారు. విమానాశ్రయానికి వెళ్లే ప్రయాణికులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా పీవీఎన్ఆర్ ఎక్స్‌ప్రెస్‌వే లేదా ఔటర్ రింగ్ రోడ్ (ఓఆర్ఆర్) మార్గాన్ని మాత్రమే ఉపయోగించాలని పోలీసులు సూచించారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌కు వెళ్లాలనుకునే వారు బేగంపేట, పారడైజ్ మార్గాన్ని ఎంచుకోవడం సురక్షితం. అంతర్ రాష్ట్ర, జిల్లా బస్సులను చాదర్‌ఘాట్ వైపు మళ్లిస్తారు. ఆర్టీసీ బస్సులు సైతం రద్దీ సమయాల్లో మెహిదీపట్నం, కూకట్‌పల్లి, సికింద్రాబాద్, ఉప్పల్, దిల్‌సుఖ్‌నగర్, నారాయణగూడ వరకు మాత్రమే వచ్చి వెళ్లనున్నాయి.

## ఘనంగా బలరామ జయంతి



సత్యమేవ జయతే/హత్నూర:సంగారెడ్డి జిల్లా హత్నూర మండల పరిధిలోని చీక్ మద్దూర్ గ్రామంలో భారతీయ కిసాన్ సంఘ్ ఆధ్వర్యంలో బలరామ జయంతి వేడుక సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా జయంతి వేడుకలను నిర్వహించి జెండా ఎగరవేయడం జరిగిందన్నారు. భారతీయ కిసాన్ సంఘ్ సభ్యులు మాట్లాడుతూ రుణమాఫీ పంటలకు మద్దతు ధరలు విద్యుత్ సమస్యలు అంశాలు వంశాలపై పోరాడుతూ నిరంతరం రైతుల పక్షాన నిలబడుతూ రైతుల శ్రేయస్సు కోసం భారతీయకి కిసాన్ సంఘ్ కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. భారీ వర్షాలకు నష్టపోయిన రైతులకు ప్రభుత్వం పంట నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. అకాల వర్షాలతో నష్టపోయిన కామారెడ్డి జిల్లాలో సీఎం పర్యటన సందర్భంగా భారతీయ కిసాన్ సంఘ్ జిల్లా అధ్యక్షుడి అక్రమ అరెస్టును నిరసిస్తూ నిరసన వ్యక్తం చేయడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ కిసాన్ సంఘ్ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరన్న గారి మాధవ రెడ్డి, గౌడిచర్ల శ్రీశైలం,వీరారెడ్డి, సురేష్, నర్సింలు, శ్రీనివాస్ రెడ్డి,బాగిరెడ్డి, పోశెటి, శ్రీశైలం, శదుల్, సురేష్, అశోక్, నారాయణ రెడ్డి, కిషన్, శ్రీనివాస్, కిష్టయ్య, సాయిరెడ్డి, మానేయ్య, పాండు, శేఖర్, బాబు, ప్రతాప్ రెడ్డి, మల్లేశం, నాగిరెడ్డి, చంద్రయ్య, శ్రీనివాస్, కిష్టయ్య, ప్రభాకర్, చంద్రయ్య, వీరేశం, అహ్మద్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ కళాకారులను గుర్తించి ఉపాధి అవకాశాలు కల్పించి, పెన్షన్ సౌకర్యం కల్పించాలి..ప్రజా నాట్యమండలి డిమాండ్.



సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా.. గురువారం తెలంగాణ ప్రజా నాట్యమండలి కళాకారుల జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం వికారాబాద్ సీఐటీయూ జిల్లా ఆఫీస్ లో జరిగింది. ఈ సమావేశానికి తెలంగాణ ప్రజా నాట్యమండలి కళాకారుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మాస్ వినోద్ కుమార్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా కార్యదర్శి గడ్డం గణేష్ లు పాల్గొని మాట్లాడుతూ కళా కళాకోసం కాదు, కళా ప్రజల కోసం అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో కళారూపాలు ఆటలు పాటలు అడుగంటి పోతున్నవి. ఈ పాలకులు తమ తమ అవసరాల కోసం ఉపయోగించుకుంటున్నారు. తర్వాత పట్టించుకోవడము లేదు అన్నారు. గ్రామాల్లో ఉన్న డప్పు, వాయిద్య కళా కారులు,దాసు ఆట,పాట ఉగ్గ కళా కారులు ఉన్నారు వీరిని గుర్తించి, ప్రభుత్వం కళాకారులకు ఉద్యోగాలు కల్పించాలి. గుర్తింపు కార్డులు ఇవ్వాలి. వయసు పైబడిన కళా కారులకు వారికి పింఛన్,ఇండ్లు, భూమి ఇవ్వాలని ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నాము అన్నారు. ఈనెల 12న వికారాబాద్ జిల్లా కేంద్రంలో పెద్దఎత్తున కళ కారుల జిల్లా జనరల్ బాడీ సమావేశంలో ఉంది. గ్రామాల్లో ఉన్న అన్ని రకాల కళా కారులు రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గణేష్, శ్రీనివాస్ యాదయ్య సత్తయ్య శ్యామయ్య రాజు అన%శీ%దం వెంకట్, రాములు తదితరులు పాల్గొన్నారు..

## ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే టీ రామ్మోహన్ రెడ్డి....











సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా..

మహమ్మదాబాద్ మండలంలోని చిన్నాయపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ పూజా కార్యక్రమానికి పరిగి ఎమ్మెల్యే %ఒ% డి.సి.సి అధ్యక్షులు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి గారు,%×ఖీ% కృష్ణ గారు మరియు అధికారులు, స్థానిక నాయకులతో కలిసి హాజరయ్యారు. ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తి కావడంతో లబ్ధిదారులు ప్రభుత్వం తరపున రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందింది.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే టీ రామ్మోహన్ రెడ్డి లబ్ధిదారులతో కలిసి నూతన గృహప్రవేశంలో పాల్గొని ఆనందాన్ని పంచుకున్నారు.తమ సొంత ఇంటి కలను నెరవేర్చిన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పట్ల కృతజ్ఞతలు వ్యక్తం చేస్తూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి,పరిగి ఎమ్మెల్యే టీ రామ్మోహన్ రెడ్డి గారికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని లబ్ధిదారులు తెలిపారు.

# ఏరులైపాడుతున్న మురుగునీరు పట్టించుకోని మున్సిపల్ సిబ్బంది





సత్యమేవ జయతే వికారాబాద్ టౌన్ వికారాబాద్ పట్టణ ప్రధాన రహదారి అయినటువంటి ఎమ్మార్పీ రోడ్డు నుంచి అలంపల్లి వెళ్లే మార్గంలో నరేష్ న్యూరో హాస్పిటల్ ముందు మురుగునీరు ప్రవహిస్తూ ఉంది గత వారం నుంచి ఈ విధంగా ప్రవహిస్తున్న మున్సిపల్ సిబ్బంది చూసి చూడనట్టు మరియు వ్యవహరిస్తున్న తీరును ప్రజలు విసుక్కుంటున్నారు ప్రధాన రహదారి పైన ఎన్నోసార్లు కలెక్టర్ గారు మరియు రాజకీయ నాయకులు తిరుగుతూ ఉన్నప్పటికీ కళ్ళకు కనిపించినట్టు ఉదయకాలమున మున్సిపల్ సిబ్బంది రోడ్ల పైన ఒడుస్తూ ఉన్నారు మరి వారికి ఆ యొక్క ప్రధాన రహదారి శానిటేషన్ ఇన్స్పెక్టర్కు మరి కనిపించట్లేదా కళ్ళు మూసుకుపోయినాయా తెలియదు ప్రజలు నడుచుకుంటూ వెళ్లే బండ్ల పైన పోయినప్పుడు ఆ స్పీడ్ కు వారి పైన పడటం జరుగుతుంది అన్న ఒకే ప్రధాన రహదారి దానిపైన ఈ విధంగా ప్రవహిస్తూ ఉంటే కాలినడకన పోయేవారు ఏ విధంగా వెళ్లాలని అసహనం వ్యక్తం చేస్తున్నారు దీనిపైన మున్సిపల్ కమిషనర్ గారు వెంటనే స్పందించి ఆ యొక్క మురుగును రోడ్డుపై ప్రవహించకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు

## ముద్దాపురం కాలనీ గణనాథుడి కృపతో అన్నదాన మహోత్సవం





కుత్బుల్లాపూర్,సెప్టెంబర్ 4,సత్యమేవ జయతే:- గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధి ముద్దాపురం కాలనీ లో సంక్షేమ సంఘం వారి ఆధ్వర్యంలో గురువారం అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.అసోసియేషన్ వారు నిర్వహించిన ఈ అన్నదాన కార్యక్రమంలో సుమారు 500 మంది పాల్గొని గణనాథుడిని దర్శించుకుని అన్నప్రసాదాలను స్వీకరించారు.

ఈ సందర్భంగా ముద్దాపురం కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు బైరు జంగయ్య గౌడ్ ఆధ్వర్యంలో సంఘ సభ్యులు,కాలనీ పెద్దలు, నాయకులు ముఖ్య అతిథులుగా పాల్గొని భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో సేవాభావం మరింత పెరగాలని, గణనాథుడి ఆశీస్సులతో ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో ఉండాలని వారు ఆకాంక్షించారు. కాలనీ వారి సహాయ సహకారాలతో వినాయక నవరాత్రి ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో స్వామి వారి కృపాకటాక్షలతో ఆనందంగా జరుపుకుంటున్నామని కొనియాడారు.అందులో భాగంగా అన్నప్రసాదవితరణ ఘనంగా నిర్వహించామన్నారు. స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారన్నారు. నిర్వాహకులు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారన్నారు. అన్నదానం మానవసేవలో అత్యున్నతమైనదని భావించి ఈ సంప్రదాయాన్ని కొనసాగిస్తున్నామన్నారు. గణనాథుడి ఆశీస్సులతో సమాజంలో ఐక్యత, సహకారం పెంపొందేలా, ఈ కార్యక్రమం నిలిచిందని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ సంఘం సభ్యులు,నాయకులు, కాలనీ పెద్దలు,భక్తులు,మహిళలు, ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## అవినీతిపరుడు కాదు ఆరడుగుల బుల్లెట్టు హరీష్ రావు: మెతుకు ఆనంద్

సత్యమేవ జయతే వికారాబాద్ టౌన్

కేసీఆర్ గారు వ్యక్తిగత సంబంధాల కన్న పార్టీ ప్రయోజనాలకే ప్రాముఖ్యత ఇస్తారు, వారి నిర్ణయాలను అందరము స్వాగతిస్తాం, శిరసావహిస్తాం.హరీష్ రావు గారి పైన మరియు సంతోష్ కుమార్ గారి పైన కవితక్క వ్యాఖ్యలు బాధాకరం. ఆ వ్యాఖ్యల వెనుక ఏదో బలమైన శక్తి ఉంది. %ఖఙ=% గారి కుటుంబాన్ని చీల్చాలని కుట్ర చేస్తూ కవితక్కను ప్రేరేపిస్తున్నారు. ఎవరి ఉచ్చులోనో పడి వారికి బలం చేకూర్చడానికి, వారి కుట్రలకు, మాటలకు కవితక్క లొంగిపోవడం బాధాకరం.తెలంగాణ ఉద్యమం లో, 10 సంవత్సరాల %ఖఙ=% గారి పాలనలో మరియు ప్రతిపక్షంలో



%ఖఙ=% గారి వెన్నంటే ఉన్న నిస్వార్థ నాయకుడు హరీశ్‌రావు జోగినిపల్లి సంతోష్ కుమార్‌లి గారు ఎప్పుడు కెసిఆర్ గారికి అత్యంత నమ్మకస్తుడు.తెలంగాణ ఉద్యమ సమయంలో పదవులను సైతం లెక్కచేయకుండా పోరాడిన సాహసవంతమైన ఉద్యమకారుడు హరీష్ రావు గారు. రాష్ట్రానికి ముఖ్యంగా సిద్దిపేటకు కేసీఆర్ ఇచ్చిన గొప్ప వరం హరీష్ రావు

%దీనా% పార్టీ పటిష్ఠత కోసం, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం, రాష్ట్ర ప్రజల ప్రయోజనాలు మరియు క్షేమం కోసం పోరాడుతున్న గొప్ప నాయకుడు హరీష్ రావు

## వినాయకుని దర్శించుకున్న కురుమ సంఘం అధ్యక్షులు ప్రభాకర్



సత్య మేవ జయతే బినారాయణ ఖేడ్

నారాయణఖేడ్ మున్సిపాలిటీలోని చంద్రఖాన్ పల్లి కురుమ సంఘం వినాయకుని దర్శించుకున్న కురుమ సంఘం నియోజకవర్గం అధ్యక్షులు ప్రభాకర్ కురుమ, గౌరవ అధ్యక్షులు అంజన్న, బీజేపీ మండల అధ్యక్షులు దశరథ్, బీసీ యువత నియోజకవర్గం అధ్యక్షులు దత్తు, సిర్గాపూర్ మండల కురుమ సంఘం అధ్యక్షులు సంతోష్, కృష్ణ వినాయక కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు దర్శించుకొని అన్నదాన కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రభాకర్ కురుమ మాట్లాడుతూ నియోజకవర్గ కురుమ కులస్తులు సుఖసంతోషాలతో ఉండాలని కోరారు.ఈకార్యక్రమంలో సాయిలు, హన్మంత్, సాయిలు,కృష్ణ,శ్రీనివాస్, గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## గణనాధుని వద్ద అన్నదాన కార్యక్రమం




సత్యమేవ జయతే/హత్నూర:గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని సంగారెడ్డి జిల్లా హత్నూర మండల పరిధిలోని కాసాల 12 వార్డులో శుక్రవారం అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అన్నదాన కార్యక్రమంలో కాలనీవాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు

మాట్లాడుతూ సమాజంలో సేవాభావం మరింత పెరగాలని, గణనాథుడి ఆశీస్సులతో ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో ఉండాలని వారు గణనాథుని వేడుకున్నారు. వినాయక నవరాత్రి ఉత్సవాలు భక్తి శ్రద్దలతో స్వామి వారి కృపాకటాక్షలతో ఆనందంగా జరుపుకున్నామని కొనియాడారు.అందులో భాగంగా అన్నప్రసాదవితరణ ఘనంగా నిర్వహించామన్నారు. అనంతరం గణనాధుని నిమజ్జనం అంగరంగ వైభవంగా బ్యాండు భజంత్రీలతో ఆటపాటతో ఊరేగింపుతో నిమజ్జనం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి సమక్షంలో బీజేపీ నుండి బీఆర్ఎస్ పార్టీలో భారీ చేరికలు..



సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా..వికారాబాద్ జిల్లా నవాబ్‌పేట మండలంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరిన బీజేపీ జిల్లా నాయకులు మాజీ సొసైటీ చైర్మన్ సుబాన్ రెడ్డి మరియు 100 మంది బీజేపీ నాయకులు, కార్యకర్తలు.పెద్ద ఎత్తున చేరారు.

## భక్తిశ్రద్ధలతో వినాయక నిమజ్జనం



సత్యమేవ జయతే సంగారెడ్డి కొండాపూర్ మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో గత 25 సంవత్సరాల నుండి వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నారు. 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. 25 సంవత్సరాల నుంచి క్రమం తప్పకుండా ప్రతి ఏటా పూజ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ వస్తున్న వెంకన్న పంతులు గారికి అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వెంకన్న పంతులు మాట్లాడుతూ ఇన్ని సంవత్సరాల నుంచి క్రమం తప్పకుండా పూజా కార్యక్రమంలో నిర్వహించినందుకు నేను అదృష్టంగా భావిస్తున్నాను అంబేద్కర్ యువజన సంఘం సభ్యులకు అభినందనలు తెలియజేస్తూ రానున్న రోజుల్లో కూడా క్రమం తప్పకుండా పూజలు నిర్వహిస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు. వినాయక విగ్రహ నిమర్జనం కొండాపూర్ పురవీధుల్లో భక్తిశ్రద్ధలతో ఆటపాటలతో ప్రసాదాన్ని పంపిణీ చేస్తూ నిమజ్జనానికి బయలుదేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు జంగం శివశంకర్, జంగం రవి కుమార్, దొబ్బల సాయికుమార్, డి గోవర్ధన్, డి నాగార్జున, గోపులారం యాదగిరి. మస్కు మాణిక్ రెడ్డి, నట్టల సుధాకర్ గౌడ్, ప్రభుదాస్,ప్రవీణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ పాంబండ రామలింగేశ్వర స్వామి ఆలయాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తా -పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి..



సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా... కుల్కచర్ల మండలం బండవెల్కిచర్ల గ్రామంలోని శ్రీ పాంబండ రామలింగేశ్వర స్వామి వారిని పరిగి ఎమ్మెల్యే %ű% డి.సి.సి అధ్యక్షులు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి గారు దర్శించుకున్నారు.ఈ సందర్భంగా దేవాలయాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయడం,ఆలయంలో అవసరమైన సౌకర్యాలను ఏర్పాటు చేయడం,భవిష్యత్తులో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై ఎమ్మెల్యే గారితో ,సంబంధిత అధికారులు,ప్రజాప్రతినిధులు మరియు స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు.దేవాలయం అభివృద్ధి ద్వారా ప్రాంతీయ ప్రజలకు ఆధ్యాత్మిక శోభ పెంపొందించడంతో పాటు,పర్యాటక అవకాశాలు కూడా విస్తరించనున్నాయని ఎమ్మెల్యే అన్నారు.రెండు బండల నడుమ రూప్ వే మరియు విశ్రాంత భవనాలు 100 కోట్లతో అభివృద్ధి జరుగుతుందని తెలిపారు.లి.

# యూరియా ను పట్టుకున్న పోలీస్ లు...



సత్య మే వ జయతే వికారాబాద్ జిల్లా.. వికారాబాద్ జిల్లా: వికారాబాద్ జిల్లా పరిగి మండలం మాదారం సమీపంలోని ఓ ప్లైఉడ్ కంపెనీ వద్ద పోలీసులు అర్ధరాత్రి యూరియా లోడ్ తో ఉన్న లారీని పట్టుకున్నారు. లారీ నుండి ట్రాక్టర్ ల ద్వారా యూరియా కాలీ చేస్తుండగా పోలీసులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. యూరియాకు సంభందిచి సరైన వివరాలు లేకపోవడంతో లారీని అదుపులోకి తీసుకొని చన్గోముల్ పోలీసు స్టేషన్ కు తరలించారు.కంపెనీలో ప్లైఉడ్ పాలిమరైజేషన్ కోసం యూరియా వాడుతారని తెలుస్తోంది. ఒక వైపు రైతులు యూరియా దొరకక రోడ్లపై ఎక్కి ఆందోళనలు, ఆర్తనాదాలు చేస్తుంటే లోడుల కొద్ది యూరియా కంపేనీలకు తరలించుకుపోవడం పై సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి.మొయినాబాద్, చేవెళ్ల, పరిగి ప్రాంతాల్లోని ఫర్టిలైజర్ షాపుల నుండి సబ్సిడీ యూరియా చవకగా కొనుగోలు చేసి ప్యాకింగ్ బ్యాగులు మార్చి యధేచ్ఛగా తరలిస్తున్నట్టు సమాచారం. పట్టుబడ్డ యూరియా ఎక్కడిది అనే వివరాలు వ్యవసాయ శాఖ అధికారులు, పరిగి సిఐ శ్రీనివాస్ రెడ్డి సేకరించే పనిలో పడ్డారు..

# స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడోత్సవాలు ముగింపు...

సత్యమేవ జయతే – గుమ్మడిదల

స్కూల్ గేమ్ ఫెడరేషన్ మండల స్థాయి క్రీడోత్సవాలు గురువారం నాటికి ముగిశాయి విజేతలకు మండల విద్యాధికారి డి రాంబాబు, శ్రీ వివేకానంద స్మార్ట్ కిడ్స్ ప్రిన్సిపల్ చిమ్ముల లతా జైపాల్ రెడ్డి, ఉపాధ్యాయుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు గర్ల్స్ అండర్ 17 విభాగం వాలీబాల్ ప్రథమ బహుమతి బొంతపల్లి జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల ద్వితీయ బహుమతి జడ్.పి.హెచ్.ఎస్ గుమ్మడిదల, కబడి ప్రగతి హై స్కూల్ దోమడుగు, ద్వితీయ జడ్పిహెచ్ఎస్ బొంతపల్లి, ఖో – ఖో జడ్పిహెచ్ఎస్ గుమ్మడిదల, ద్వితీయం సీఎంఆర్ బొంతపల్లి, గర్ల్స్ అండర్ 14 విభాగం వాలీబాల్ జడ్పీహెచ్ఎస్ కానుకుంట, ద్వితీయం జడ్.పి.హెచ్.ఎస్ గుమ్మడిదల, కబడ్డీ, ప్రగతి హై స్కూల్, దోమడుగు, ద్వితీయం వివేకానంద గ్లోబల్ హై స్కూల్ గుమ్మడిదల, ఖో–ఖో జడ్పిహెచ్ఎస్ గుమ్మడిదల, ద్వితీయం జడ్.పి.హెచ్.ఎస్ అనంతారం, అండర్ 17 బాయ్స్ విభాగం విజేతలు వాలీబాల్ ప్రథమ బహుమతి అభ్యుదయ హై స్కూల్ గుమ్మడిదల, ద్వితీయం జడ్.పి.హెచ్.ఎస్ బొంతపల్లి, ఖో, ఖో జడ్పిహెచ్ఎస్ గుమ్మడిదల, ద్వితీయం జడ్పిహెచ్ఎస్ అనంతారం, కబడ్డీ గ్లోబల్ హై స్కూల్ గుమ్మడిదల, సీఎంఆర్ హై స్కూల్ బొంతపల్లి, అండర్ 14 బాయ్స్ విభాగం వాలీబాల్ ప్రథమ బహుమతి జడ్పీహెచ్ఎస్ బొంతపల్లి, ద్వితీయ అభ్యుదయ హై స్కూల్, గుమ్మడిదల, కబడ్డీ సీఎంఆర్ బొంతపల్లి, ద్వితీయ జడ్.పి.హెచ్.ఎస్ బొంతపల్లి, ఖో ఖో, ప్రథమం జడ్.పి.హెచ్.ఎస్ గుమ్మడిదల, ద్వితీయం జడ్పిహెచ్ఎస్ అనంతారం, ఈ సందర్భంగా మండల విద్యాధికారి డి రాంబాబు మాట్లాడుతూ.. కాంతం, ఏసు పాదం, విజేత లు ఫిజికల్ డైరెక్టర్ల ప్రైవేట్ పాఠశాలల పీఈటీల సహాయ సహకారాలతో ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో క్రీడోత్సవాలను విజయవంతంగా ముగించుకున్నట్లు తెలిపారు. కార్యక్రమం వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు గోపాల్ కుమార్, ఎ ప్రసాద్, ఈశ్వర్, హరీష్ కుమార్, శివకుమార్, శ్రీనివాసరావు, జ్యోతి, విశ్వనాథం, విజయ్ కుమార్, రమేష్ జనార్దన్ రెడ్డి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





# ప్రభుత్వ భూమి ప్లాట్లను రిజిస్టర్ చేసి అమ్ముతున్న అధికారులపై వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్

సత్యమేవ జయతే వికారాబాద్ టౌన్

లివికారాబాద్ మున్సిపల్ పరిధిలోని బిల్లా దాకాలు ప్రభుత్వ భూమిలో ఉన్న ప్లాట్లను 74,75,75 రియల్ ఎస్టేట్ బ్రోకర్లు %ూ+ా% పేరుతో అమ్ముకుంటున్న వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకొని %ఎజూఎ% జిల్లా కార్యదర్శి ఆర్ మహిపాల్ ప్రభుత్వానికి డిమాండ్

లి వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని బిల్లా దాకాలు హమాలీ కాలనీలో పర్యటించడం జరిగింది ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ఆర్ మహిపాల్ మాట్లాడుతూ 1991లో పేదలకు హమాలీ కార్మికులకు గత ప్రభుత్వము పట్టాలు ఇచ్చినరూ. అనేక మంది ఇండ్లు కట్టుకున్నారు. కొంతమంది ఇండ్లు కట్టుకోలేదు. అదే అదునుగా చూసి పేకు కాగితాలు పుట్టించి కాలి ప్లాట్లకు ఇంటి నంబరు తీసుకొని %ూ+ా% లు చేసుకొని ఇతరులకు రిజిస్ట్రేషన్లు చేస్తూన్నారు. బాధితురాలు %ం%.మాణమ్మ%ష%/ యేసు రత్నం లు తెలిపారు. ఎప్పటికీ కలెక్టర్ కు పిర్యాదు చేశారూ. నేటికి ఎలాంటి యాక్షన్ లేదు. వెంటనే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నాము. వికారాబాద్ జిల్లా కేంద్రంలో ఉన్న బిల్లా దాఖల్ ప్రభుత్వ భూమిలో హమాలీ కార్మికులకు ఇతరులకు ప్రభుత్వం 1991లో ఇండ్ల పట్టా సర్టిఫికెట్లు 150మందికి ఇచ్చారు. కొంతమంది నేటికి ఇండ్లు కట్టుకోలేదు బిస్మిట్టు లేపి పొజిషన్ లో ఉన్నారు. నేడు వికారాబాద్ కు చెందిన రియల్ ఎస్టేట్ బ్రోకర్లు కొంతమంది పేదలను మోసం చేస్తూ మున్సిపల్, అధికారులతో ఎమ్మార్వో, సబ్ రిజిస్టర్ అధికారులతో కుమ్మక్కై ఇండ్లు కట్టకుండా



కొత్తగా ఇంటి నంబర్లు తీసుకొని ప్రభుత్వం ఇచ్చిన పటాస్ సర్టిఫికెట్లు ఫోర్జరీ చేస్తూ మరియు %ూ+ా% చేసుకొని ఇతరులకు రిజిస్ట్రేషన్లు చేస్తూన్నారు. పక్కన ఉన్న ప్లాట్ల ఉన్న పేదలకు ఇబ్బందుల గురిచేస్తూ కబ్జాలు చేస్తూ, బెదిరింపులకు పాల్పడుతున్నారు. బిళ్ళ దాఖలు ప్రభుత్వ భూమిలో పట్టలు తీసుకున్న వ్యక్తులు కాకుండా ఇతరులు రిలేషన్ పేరుతో పేదలను మోసం చేస్తూ అమ్ముకుంటున్న వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవలనీ, ఈ బ్రోకర్లకు సహకరిస్తున్న మున్సిపల్, ఎమ్మార్వో, సబ్ రిజిస్టర్ ఆఫీస్ సిబ్బందిపై ఎంక్వైరీ పెట్టించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని 74వ ప్లాట్ నెంబర్ బాధితురాలు జిల్లా అదనపు కలెక్టర్కు ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ అవినీతి అక్రమాలు బెదిరింపులు అక్రమ రిజిస్ట్రేషన్లు ఆపనిచో కలెక్టర్ కార్యాలయం ముందు నిరాహార దీక్షలు చేస్తామని, బాధితులకు న్యాయం చేయాలని, బాధితురాలు మణెమ్మ, యేసు రత్నం, మల్లేశం మహిపాల్ అరుణ్ కుమారు అంజయ్య కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# పెండింగ్ వేతనాలు చెల్లించాలని మిషన్ భగీరథ కార్మికులు ఆందోళన

**పెండింగ్ వేతనాలు చెల్లించాలని మిషన్ భగీరథ కార్మికులు ఆందోళన**

**జీతాలు లేక కుంటుంబ భారంతో సతమతమవుతున్న కార్మికులు**

సత్య మేవ జయతే. మనూర్

సంగారెడ్డి జిల్లా లో నారాయణ ఖేడ్ నియోజకవర్గం లో మిషన్ భగీరథ కార్మికుల పెండింగ్లో ఉన్న మిషన్ భగీరథ కార్మికుల వేతనాలు చెల్లించాలని గురువారం బోరంచలో కార్మికులు ఆందోళన చేపట్టారు. నాలుగు నెలల నుంచి పెండింగ్లో వేతనాలు ఉన్నాయని అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. ఇంట్లో సరుకులు కొనాలంటే అప్పులు చేయాల్సిన పరిస్థితి ఉందన్నారు.




కనీసం బయట అప్పులు కూడా ఇచ్చే పరిస్థితి లేదని పేర్కొన్నారు. తక్షణమే అధికారులు స్పందించి తమకు వేతనాలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.లేని పక్షం లో విధులలో చేరాబోము , మా డిమాండ్ నేరవేరే వరకు ఎవరు కూడా పనుల్లోకి వెళ్ళమని చెప్పారు ప్రభుత్వం కామ అధికారంలో కొస్తే 18000 వేలు పెంచుతామన్న హామీని నిలబెట్టుకోవాలని ప్రభుత్వాన్ని నమ్మితే మమ్మల్ని నిట్ట నిల్వ నీళ్లలో ముంచుతారని అనుకోలేమని ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా ప్రభుత్వం మా గురించి ఆలోచించాలని పెరిగిన ధరలకు అనుకూలంగా జీతాలు పెంచాలని పెండింగ్ వేతనాలు చెల్లించాలని లేదంటే మా పోరాటం కొనసాగిస్తామని వారు అన్నారు

సత్యమేవ జయతే

శుక్రవారం 05 సెప్టెంబర్ 2025

## వికారాబాద్ లో పర్యటన చేసిన మున్సిపల్ సి డి ఎం ఏ అధికారులు...



సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా.. వికారాబాద్ పురపాలక సంఘం వికారాబాద్ పరిధిలోని అనిమల్ బర్త్ సెంటర్, నగరవాటిక , నైట్ షెల్టర్ లను సి డి ఎం ఏ అధికారులు డాక్టర్ సుజాత ఎస్ ఎం సి మెప్మా అధికారి సందర్శించారు.వారితో పాటు మునిసిపల్ కమిషనర్ జాకీర్ అహ్మద్ గారు , పిడి మెప్మా రవి కుమార్ ,టౌన్ మిషన్ కోఆర్డినేటర్ వెంకటేష్ గారు ,సానిటరీ ఇన్స్పెక్టర్ యేసుదాస్ గారు , పర్యావరణ ఇంజినీర్ శ్రీనివాస్ మరియు మునిసిపల్ అధికారులు పాల్గొనడం జరిగింది.

## యూత్ ఫర్ హ్యుమానిటీ ఆధ్వర్యంలో జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం.








సత్య మేవ జయతే. మనూర్సంగారెడ్డి జిల్లా మనూర్ మండలం రాయిపల్లి ప్రాథమిక పాఠశాలలో యూత్ ఫర్ హ్యుమానిటీ ఆధ్వర్యంలో జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించారు.సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూజ కార్యక్రమాలు చేసి ఉపాధ్యాయులను సన్మానించారు. అనంతరం యూత్ ఫర్ హ్యుమానిటీ సభ్యులు మాట్లాడుతూ "ఉపాధ్యాయ దినోత్సవ ప్రాముఖ్యతను తెలిపారు. అదే విధంగా గత సంవత్సర కాలంగా రాయిపల్లి పాఠశాలలో వచ్చిన మార్పుల గురించి మరియు విద్యార్థుల అభ్యాసనంలో అభివృద్ధి గురించి వివరించారు. ఇలాంటి ఉపాధ్యాయులను ఉత్సాహపరచడానికి ఇలాంటి కార్యక్రమాలు చేశామని" తెలిపారు.ఉపాధ్యాయులు మాట్లాడుతూ "ఇలాంటి కార్యక్రమాలు గ్రామస్థాయిలో యువత చేయడం అభినందనీయం. యువత ఇలాగే అన్ని కార్యక్రమాల్లో ముందు ఉండి సహకారం అందించాలి. మా వంతు కృషి ఇక ముందు కూడా ఇలాగే చేస్తామని" తెలిపారు.కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు నీలమ్మ,స్రవంతి, పండరి, రాజు, యూత్ ఫర్ హ్యుమానిటీ అధ్యక్షులు జాకీర్, యూత్ సభ్యులు
మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## జడ్పీటీసీ ఎంపీటీసీ పోలింగ్ జాబితా విడుదల..

సత్య మే వ జయతే వికారాబాద్ జిల్లా..2025 సంవత్సరంలో జరగబోయే ఎంపీటీసీ మరియు జడ్పీటీసీ ఎన్నికలలో పోలింగ్ కేంద్రాల జాబితా తయారీ మరియు ప్రచురణకు సంబంధించి తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం నుండి సర్క్యులర్ జారీ చేయబడినది.

అదనంగా, జిల్లా పరిధిలో పోలింగ్ కేంద్రాల జాబితా ప్రక్రియ క్రింది షెడ్యూల్ ప్రకారం కొనసాగుతుంది:

డ్రాఫ్ట్ పోలింగ్ కేంద్రాల జాబితా ప్రచురణ %- 06.09.2025

రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమావేశం

జిల్లా స్థాయి %-% 08.09.2025 (మధ్యాహ్నం 3:00 గంటలకు, జిల్లా కలెక్టర్ కార్యాలయం, వికారాబాద్)

మండల స్థాయి %- 08.09.2025

సూచనలు మరియు అభ్యంతరాల స్వీకరణ %-% 06.09.2025 నుండి 08.09.2025 వరకు

అభ్యంతరాల పరిశీలన మరియు పరిష్కారం %- 09.09.2025

తుది పోలింగ్ కేంద్రాల జాబితా ప్రచురణ %- 10.09.2025

%జిల్లా ఎన్నికల అధికారి గారు తెలియజేసిన ప్రకారం, రాజకీయ పార్టీ ప్రతినిధులు, ప్రజలు మరియు సంబంధిత అధికారులు ఈ ప్రక్రియలో చురుకుగా పాల్గొని సూచనలు అందించవలసిందిగా కోరడమైనది..

# కేజీబీవీ కబడ్డీ విజేతలకు అభినందించన. తహసిల్దార్ మల్లయ్య, ఎంఈఓ ధనుంజయ.

సత్యమేవ జయతే: అల్లాదుర్గం: మండలం ముస్లాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో నిర్వహించిన మండల స్థాయి క్రీడా పోటీల్లో కబడ్డీలో విజయం సాధించిన అల్లాదుర్గం కస్తూర్బా బాలికల విద్యాలయమునకు చెందిన విద్యార్థినీలకు అల్లాదుర్గం తాసిల్దార్ మల్లయ్య, ఎంఈఓ ధనుంజయ లు అభినందించారు. ముస్లాపూర్ , గడి పెద్దాపూర్, సిల్వర్, పాఠశాల ల కబడ్డీ టీం లపై అద్భుతమైన ఆటతీరుతో పలువురిని ఆకట్టుకుంటూ కబడ్డీలో విజేతలుగా సాధించారు. మండల స్థాయిలో ప్రతి ఏటా క్రీడలు ఎక్కడ నిర్వహించిన కేజీబీ విద్యార్థులకు క్రీడల్లో తమ నైపుణ్యం ప్రదర్శించి అధిక బహుమతులను గెలుపొందుతున్నారు. కేజీబీవీ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా బాగా రాణిస్తూ మండల స్థాయి అధికారుల, ప్రజల మన్న నలు పొందుతున్నారని వారు కొనియాడారు. మండల స్థాయి కబడ్డీ పోటీలలో అన్ని టీములపై విజయం సాధించి ప్రతిమ బహుమతిని గెలుచుకున్నందుకు తాసిల్దార్ మల్లయ్య, ఎంఈఓ ధనుంజయ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శేషారెడ్డి లు అభినందిస్తూ ప్రథమ బహుమతిని విద్యార్థులకు అందజేశారు. క్రీడలపై విద్యార్థులకు ఎక్కువ శ్రద్ధ చూయిస్తూ విద్యార్థులను ప్రోత్సహిస్తున్న కేజీబీవీ ఎస్ఓ స్రవంతి, పి ఈ టి స్వరూప రాణిని వారు అభినందించారు. మండల స్థాయిలోనే ప్రథమ బహుమతితో కాకుండా జిల్లా స్థాయిలో కూడా మంచి ఆట తీరును ప్రదర్శించి ప్రథమ బహుమతిని గెలుపొందేలా విద్యార్థులు మరింత ఉత్సవం చూపాలని వారు విద్యార్థులకు సూచించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# ఎంపీడీవో ఎంపీఓ పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేయాలి

## కంగ్టి ఎంపీడీవో -ఎంపీఓ లను సస్పెండ్ చేయాలి సబ్ కలెక్టర్ వద్ద ధర్నా

సత్య మేవ జయతే. నారాయణ ఖేడ్
కార్మికుల సమస్యలపై నిరసన చేస్తుంటే దురుసుగా ప్రవర్తించిన ఎంపీడీవో, ఎంపీఓ లను సస్పెండ్ చేయాలని అలాగే అట్రాసిటీ కేసు నమోదు చేయాలని సిఐటియు ఆధ్వరంలో అంబేద్కర్ భవన్ నుండి సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా చేసి అనంతరం సబ్ కలెక్టర్ హారతి మేడం గారికి వినపత్ర ఇవ్వడం జరిగింది

ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి జి సాయిలు మాట్లాడుతూ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని పెండింగ్ జీతాలు చెల్లించాలని సిఐటియు ఆధ్వర్యంలో కంగ్టి ఎంపిడిఓ కార్యాలయం ముందు నిరసన చేసి వినతి పత్రం ఇవ్వడానికి వెళు _ంటే ఎంపీడీవో సత్తయ్య ఎంపీఓ సుభాష్ లు బయటకు వచ్చి దళిత కార్మికులపై మీకు ఏం పని లేదా పనిచేయమంటే ఇక్కడ వచ్చి ఎవలు ధర్నా చేయమన్నారు మీకు ఎవలు రమ్మన్నారు బుద్ధి లేదా అంటూ మహిళా కార్మికుల పట్ల రండ ముండలు అంటూ ఇష్టానుసారంగా మాట్లాడడం మెట్ల మీద నుండి గెంటి వేయడం జరిగింది ఇలా దళిత కార్మికుల పట్ల దురుసుగా వ్యవహరించిన ఎంపీడీవో, ఎంపీఓ లపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ఎస్సై, సిఐ గార్లలతో మాట్లాడి కేసు పెట్టడం జరిగింది వెంటనే కేసు నమోదు చేయాలని అప్పుడే ఇలాంటి ఘటనలు జరగకుండా ఉంటుందని అన్నారు. ఈ ఘటన మీద ఈరోజు జిల్లా ఎంపీడీవో కార్యాలయాల వద్ద కార్యక్రమాలు పిలుపు ఇవ్వడం జరిగింది కేస్ చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా పని బందు పెట్టి ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు

సిఐటియు జిల్లా నాయకులు నర్సింలు విద్యాసాగర్ డివిజన్ కార్యదర్శి ఎన్ రమేష్ డివిజన్ నాయకులు సతీష్ వివిధ మండల యూనియన్ బాధ్యులు అంజయ్య నర్సింలు ఎల్లయ్య తుకారం సయ్యద్ నాగమ్మ సిద్ధిరాం కేసప్ప శివరాం మారుతి శంకర్ అనుషమ్మ సంగీత రత్నమ్మ తదితరులు పాల్గొన్నారు







# గంగమ్మ ఒడికి గణపయ్య వైభవంగా వినాయక నిమజ్జన యాత్ర...





సత్య మేవ జయతే. నారాయణ ఖేడ్
నారాయణఖేడ్: మండల పరిధిలోని జుజాల్పూర్ గ్రామం ఆలయంలో గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయకుని నిమజ్జన ఊరేగింపు యాత్ర గురువారం వైభవంగా నిర్వహించారు. అనంతరం మహా హారతి, హనుమాన్ చాలీసా,గీతా పారాయణ కార్యక్రమాలకు కొనసాగించారు. వినాయక నిమజ్జన ఊరేగింపు కార్యక్రమంలో నిర్వహించిన లడ్డూ వేలం పాటలు వేశారు.అనంతరం వారిని గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి లడ్డూలు అందించారు. మహిళా విభాగం కోలాటం, దాండియా కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. జుజల్పూర్ యువజన సంఘం గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో భక్తులకు మహా అన్న ప్రసాద కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ జైపాల్ రెడ్డి, మాధవరెడ్డి, గోపాల్ రెడ్డి, సంగారెడ్డి, విష్ణు రెడ్డి, సుభాష్ రెడ్డి, అంజయ్య , గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

సత్యమేవ జయతే

శుక్రవారం 05 సెప్టెంబర్ 2025

## వికారాబాద్ మున్సిపల్ పరిధిలో వినాయకులను దర్శించుకున్న స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్...





సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా..గణేష్ నవరాత్రుల సందర్భంగా వికారాబాద్ పురపాలక సంఘం పరిధిలోని కాలనీలలో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను ఈరోజు సందర్శించి గణనాథునికి పూజలు చేసిన తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి, వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్

ఘనంగా స్వాగతం పలికిన మండపాల నిర్వాహకులు, భక్తులు, కాలనీల వాసులు.

ఈసందర్భంగా స్పీకర్ ప్రసాద్ కుమార్ గారిని ఆశీర్వదించి తీర్థ, ప్రసాదాలు అందజేసిన అర్చకులు స్థానిక పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అర్ధ సుధాకర్ రెడ్డి. మాజీ మున్సిపల్ చైర్మన్ సత్య నారాయణ ప్రజాప్రతినిధులు, నాయకులు సభాపతి గారి వెంట ఉన్నారు..

## గణనాథుడికి ఘనంగా నిమజ్జనం



సత్యమేవ జయతే సంగారెడ్డి కొండాపూర్ మండల కేంద్రంలో పరశురామ్ సేన ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణనాథుడికి ఊసర నిర్వహించారు, అన్నదాన కార్యక్రమం నిర్వహించి , గణనాథుని దర్శనం చేసుకోవడం జరిగింది. అనంతరం కొండాపూర్ పురవీధుల్లో భక్తిశ్రద్ధలతో ఆటపాటలతో ప్రసాదం పంచుకుంటూ నిమజ్జనానికి బయలుదేరారు. గణనాథుని కృప,దయ ప్రజలందరిపై చల్లగా చూడాలని వెంకన్న పంతులుగారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పుష్పలత మధుసూదన్, వెంకట్ ,సురేష్ ,మహేష్ శివ, తదితరులు పాల్గొన్నారు.

## యువనాయకుడు వినోద్ 1,02501రూపాయల పెరిగిన లడ్డు..



సత్య మే వ జయతే వికారాబాద్ జిల్లా.. అన్నపూర్ణ సహిత కాశి విశ్వేశ్వర ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన ఆలయం వినోద్ ధర్మకర్త అర్ధ. సుధాకర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో వినాయక లడ్డు వేలం పాటలో యువ నాయకుడు వినోద్ రూ 1,02501 కు లడ్డును సొతం చేసుకున్నారు ఈ వేలం పాటలో స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## రెండు రోజుల పాటు హైదరాబాద్‌లో మద్యం దుకాణాలు బంద్



సత్యమేవ జయతే – హైదరాబాద్ హైదరాబాద్ : గణేశ్ నిమజ్జన ప్రక్రియ నేపథ్యంలో పోలీసు శాఖ కీలక నిర్ణయం తీసుకున్నది. హైదరాబాద్, రాచకొండ పోలీసు కమిషనరేట్ల పరిధిలో మద్యం దుకాణాలు మూసివేయాలని ఆదేశాలు జారీ చేసింది. ఈ నెల 6వ తేదీన ఉదయం 6 గంటల నుంచి 7వ తేదీ ఆదివారం సాయంత్రం 6 గంటల వరకు మద్యం దుకాణాలు మూసి ఉండనున్నాయి. ఈ మేరకు హైదరాబాద్, రాచకొండ పోలీసు కమిషనర్లు ఉత్తర్వులు జారీ చేశారు. అయితే రాచకొండ పరిధిలోని భువనగిరి జోన్‌లో మాత్రం మద్యం దుకాణాలకు ఈ నిబంధన వర్తించదు అని సీపీ సుధీర్ బాబు పేర్కొన్నారు. మిగతా జోన్‌లలో నిబంధనలు అతిక్రమించి మద్యం దుకాణాలను తెరిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# జిల్లా విద్యా శాఖ నిర్వహించిన కళా ఉత్సవం లో జిల్లా స్థాయి సాంస్కృతిక కార్యక్రమంలో ఖేడ్ విద్యార్థుల సత్తా







సత్య మేవ జయతే. నారాయణ ఖేడ్నారాయణఖేడ్‌లోని ఇ తక్షశిల పాఠశాలకు చెందిన విద్యార్థులు సంగారెడ్డిలోని మల్కాపూర్‌లో జిల్లా విద్యా శాఖ నిర్వహించిన కళా ఉత్సవం అనే జిల్లా స్థాయి సాంస్కృతిక కార్యక్రమంలో సత్తా నిరూపించారు.

వాయిద్య సంగీతం మరియు'గ్రూప్ సాంగ్'లో మొదటి బహుమతి , సోలో సాంగ్‌లో రెండవ బహుమతి మరియు నృత్య కార్యక్రమానికి కన్సలేషన్ బహుమతిని కూడా అందుకున్నారు.

సంగీతం:

రోజ్లీనా, చైతన్య, సుప్రియ, సంయుక్త, చక్రధర్, నిఖిల్, ధనుష్ మరియు అనిల్ రెడ్డి

నృత్యం:ప్రణుతి, సాత్విక, ఆరోహి, సంహిత, సాయి స్ఫూర్తి, శ్రాధ్వి

# గణేష్ లడ్డూను కైవాసం చేసుకున్న జోగిపేట కుటుంబ సభ్యులు





కుత్బుల్లాపూర్, ఆగస్టు 4,సత్యమేవ జయతే ప్రతినిధి :- కూకట్ పల్లి సర్కిల్ శంషిగూడ ఇంద్ర నగర్ కాలనీలో గురువారం శ్రీ వర సిద్ధి వినాయక వివేకానంద యూత్ ఇంద్ర నగర్ కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన తొమ్మిది రోజుల గణేష్ నవరాత్రి వేడుకల్లో విశేష పూజలు అందుకున్న శ్రీ వరసిద్ధి వినాయక లడ్డు వేలం పాటలో మూడు లక్షల యాభై వేల రూపాయలకు( 3,50,000) జోగిపేట సత్యనారాయణ, జోగిపేట రాము, జోగిపేట జ్ఞానేశ్వర్ కుటుంబ సభ్యులు వేలం పాటలో లడ్డూను కైవసం చేసుకున్నారు. అనంతరం గణేష్ నిమజ్జనం శోభయాత్ర అంగరంగ వైభవంగా కొనసాగింది. గణేష్ నిమజ్జనం వేడుకల్లో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని మంగళ హారతులతో అట పాటలతో చిన్నారుల నృత్యాలతో ఇంద్ర నగర్ కాలనీ లో బ్యాండ్ మేళాల తో ఊరేగింపు కొనసాగించారు. ఈ కార్యక్రమంలో ఇంద్ర నగర్ కాలనీ అసోసియేషన్ సభ్యులు,వివేకానంద యూత్ సభ్యులు,మహిళలు చిన్నారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నేతాజీ నగర్ లో ఏకదంతా వినాయక మండపంలో గణనాథు ఘనంగా పూజలు అన్న ప్రసాదం పాల్గొన్న కార్పొరేటర్ గంగాధర్





**- కంటెస్టెంట్ కార్పొరేటర్ మారబోయిన రవి యాదవ్,**

**- బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్**

**- గచ్చిబౌలి డివిజన్ నేతాజీ నగర్**

సత్యమేవ జయతే – గచ్చిబౌలి గచ్చిబౌలి : కాలనీలో ఏకదంతా వినాయక ఉత్సవ్ కమిటీ ఆధ్వర్యంలో గణనాధునికి ఘనంగా పూజలు మరియు నేతాజీ నగర్ మేస్త్రి అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నేతాజీ నగర్ కాలనీ అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ కార్యవర్గం మరియు గణేష్ ఏకదంతా యుత్ అసోసియేషన్ ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి, కంటెస్టెంట్ కార్పొరేటర్ మారబోయిన రవి యాదవ్, మిత్ర బృందం. ఈరోజునేతాజీ నగర్ కాలనీలో మేస్త్రీల అసోసియేషన్ అన్నదాన కార్యక్రమం పెద్ద పూజ చేయడం జరిగింది. నేతాజీ నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ కార్యవర్గం ఆధ్వర్యంలో వినాయక పెద్ద పూజ అన్నదాన కార్యక్రమంలో గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ముఖ్య నాయకులు పాల్గొని కొబ్బరికాయలు కొడుతూ పూలతో పూజిస్తూ గణేష్ మహారాజ్ కి జై అంటూ గణేష్ విగ్రహానికి పెద్ద పూజ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మేస్త్రీల సంఘం దాతల సహాయంతో అన్నదాన కార్యక్రమం కూడా ఘనంగా జరిగింది కాలనీవాసులు ముఖ్య అతిథులు అతిథులు ఎందరో అభిమానులు అందరూ పూజలు చేసి అన్న ప్రసాదం స్వీకరించి జై గణేశా జై గణేశా జై గణేశా దేవా మాత దేవి పార్వతి పితామహాదేవ జై గణేశా జై గణేశా అంటూ కార్యక్రమాన్ని విజయవంతంగా చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి గారి కంటెస్టెడ్ కార్పొరేటర్ మారబోయిన రవికుమార్ యాదవ్ తో పాటు కాలనీ అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్, ఉపాధ్యక్షులు రాయుడు, రవి నాయక్, మోహన్ చారి, సత్యమ్మ, జయ రెడ్డి, చిట్టెమ్మలాల్ రెడ్డి, రాధా రాణి రెడ్డి, యువజన నాయకులు డీజే భవన్, రాజు, భేరి శ్రీనివాస్ యాదవ్, సలీం, లవణాచారి, భేరి చంద్రశేఖర్ యాదవ్, అశోక్, శ్యామ్ రావు, సాయిచంద్, కార్యవర్గం, ఆహ్వానితులు, అతిథులు మహిళా మణులు యువత నేతాజీ నగర్ కాలనీ వాసులు అందరూ పాల్గొని ఘనంగా పూజలు చేస్తూ మేస్త్రీ అసోసియేషన్ సభ్యుల ఆధ్వర్యంలో అంకంరావు మేస్త్రి, శ్రీనివాస్ మేస్త్రి, బ్రహ్మయ్య మేస్త్రి, వెంకటేశ్వర్లు మేస్త్రి, నర్సింలు మేస్త్రి, నర్సింగరావు మేస్త్రి, రవి మేస్త్రి, మాధవరావు మేస్త్రి, మరియు వారి కుటుంబ సభ్యులు అన్నదాన కార్యక్రమం ముగించడం జరిగింది.

## ఘనంగా రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి రాకేష్ షెట్కార్ గారి జన్మదిన వేడుకలు





సత్య మేవ జయతే బి నారాయణ ఖేడ్నారాయణఖేడ్ నియోజికవర్గం లోని నవ యువ తరానికి మార్గదర్శకుడు రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి రాకేష్ శెట్కార్ జన్మదిన వేడుకల సందర్భంగా
నారాయణాఖేడ్ మున్సిపల్ ప్రభుత్వ ఆసుపత్రి లో రోగులకు పండ్లను, బ్రేడ్ పంపిణి చేసి రాజీవ్ గాంధీ కూడలి వద్ద కేక్ కాట్ చేసి సందరలు నిర్వహించడం జరిగింది
ఈ కార్యక్రమం నారాయణాఖేడ్ మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాహిర్ అలీ, పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు సాయిలు పటేల్, ఎస్టీ అధ్యక్షులు సెల్ అధ్యక్షులు నెహ్రూ నాయక్,నారాయణాఖేడ్ నియోజికవర్గం యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు శివకాంత్ పటేల్, నారాయణాఖేడ్ మండల్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సోఫి రహిమాన్, కౌన్సిలర్ రామకృష్ణ, మజీద్, నర్సింలు, పాండు,మనోజ్ పటేల్, మాజీ సర్పంచ్ గంగయ్యస్వామి, మాజీ సర్పంచ్ శంకర్, %జూఖఎం% డైక్టర్ బస్వారాజ్,కన్నయ్య, సాయి చరణ్, సాయి దిగ్వాల్,గౌస్ చిస్తి, నారాయణ, భూపాల్, రాజు, వైజనాథ్, దత్తు, నాగ్రెసం పటేల్, జగన్, అఫ్రోజ్,తదితరులు కలరు

## మాజీ మంత్రివర్యులు జహీరాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ డా||ఏ.చంద్రశేఖర్ గారు



సత్యమేవ జయతే – జహీరాబాద్ జహీరాబాద్ : పట్టణంలోని సర్వజనిక్ ఉత్సవ కమిటీ మరియు లింగాయత్, పద్మశాలి, ముదిరాజ్,కమిటీ ల ఆధ్వర్యంలో నిర్వహించిన సామూహిక గణేష్ నిమజ్జన కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది..
కమిటీల సంఘాల ఆహ్వాన మేరకు ఆయా సంఘాల నేతలను కలుసుకొని శ్రీ.గణేష్ ఆశీస్సులు అందుకొని నియోజకవర్గ ప్రజలందరికీ గణేష్ మహారాజ్ దీవెనలు ఉండాలని కోరుకున్నారు..
మరియు సర్వజనిక్ కేంద్రంగా ఏర్పాటు చేసినా నిమజ్జన కార్యక్రమం శాంతియుతంగా జరుపుకోవాలని వారిని కోరడం జరిగింది..
ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ రామలింగారెడ్డి గారు,మండల అధ్యక్షులు మాక్సూద్ అహ్మద్ గారు, పట్టణ అధ్యక్షులు కండెం.నర్సింలు గారు,కేతకి సంగమేశ్వర ఆలయ కమిటీ చైర్మన్ చంద్రశేఖర్ పాటిల్ గారు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆర్షద్ అలీ గారు,ఏ.యం.సి.డైరెక్టర్ శేఖర్ ముదిరాజ్ గారు,మాజీ ఎంపీటీసీలు శంకర్ పాటిల్ గారు,జామీల్ గారు,కాంగ్రెస్ నాయకులు హుగ్గెల్లి రాములు గారు, ఖాజా గారు,మొయిజ్ గారు,జయరాజ్ గారు, చిన్న గారు,జామీల్ గారు,బర్కత్ గారు,విష్ణు వర్ధన్ రెడ్డి గారు,తదితరులు పాల్గొన్నారు..

## తాగునీటితో వాహనాల క్లీనింగ్.. రూ. 10 వేల జరిమానా విధించిన జలమండలి



సత్యమేవ జయతే – హైదరాబాద్ హైదరాబాద్ : తాగునీటితో వాహనాలను శుభ్రం చేసిన ఓ వ్యక్తి పట్ల జలమండలి సీరియస్‌గా స్పందించింది. అతనికి రూ. 10 వేల జరిమానాను విధించింది జలమండలి.
బుధవారం రోజు బంజారాహిల్స్ రోడ్ నంబర్ 12లో ఓ వ్యక్తి తన ఇంటి ముందు కారు, ద్విచక్ర వాహనాన్ని నీటితో శుభ్రం చేశాడు. అదే సమయంలో అదే మార్గంలో జలమండలి ఎండీ అశోక్ రెడ్డి వెళ్లారు. ఈ ఘటనను గమనించిన ఎండీ అశోక్ రెడ్డి విచారణకు ఆదేశించారు. జలమండలి సరఫరా చేసే తాగునీటితో ఆ వ్యక్తి కారును, బైక్‌ను శుభ్రం చేసినట్లు విచారణలో తేలింది. దీంతో సదరు వ్యక్తికి జలమండలి రూ. 10 వేల జరిమానా విధించింది.

# ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా తెలంగాణలో పంట, ఆస్తి, ప్రాణ నష్టం జరిగిన నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం తక్షణమే సాయం చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధి బృందం కేంద్ర హెూంమంత్రి శ్రీ అమిత్ షాను కోరింది.

సత్యమేవ జయతే – హైదరాబాద్ హైదరాబాద్ : ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క నేతృత్వంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి ఏ.పీ. జితేందర్ రెడ్డి, ప్రభుత్వ ఉన్నతాధికారులు కలిసి గురువారం నాడు ఢిల్లీలో అమిత్ షా అధికారిక నివాసంలో కలసి పూర్తి వివరాలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు.
“2025 ఆగస్టు 25%-%28 మధ్య తెలంగాణ రాష్ట్రంలో భారీ వర్షాలు కురిశాయి. ముఖ్యంగా కామారెడ్డి, మెదక్, నిర్మల్, నిజామాబాద్ జిల్లాల్లో వరదలు సంభవించి భారీ విధ్వంసం సృష్టించాయి. ఈ జిల్లాల్లో మౌలిక సదుపాయాలకు తీవ్రమైన నష్టం వాటిల్లింది. రాష్ట్రంలో ఇప్పటివరకు నమోదైన వర్షపాతం సాధారణం కంటే 25 శాతం అధికంగా ఉంది. ఎనిమిది జిల్లాల్లో 65 నుంచి 95 శాతం అదనపు వర్షపాతం నమోదైంది. వర్షాలు కొనసాగుతూనే ఉండటంతో ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్తులు, పంటలు, పశువులు, మానవ ప్రాణాలు నష్టపోయాయి” అని మంత్రులు వివరించారు.
ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం మొత్తం వనరులను సమీకరించి సహాయ చర్యలు చేపడుతుందని, ఏడు ఎన్డీఆర్ఎఫ్, 15 ఎస్టీఆర్ఎఫ్ బృందాలు, సుమారు 100 మంది సైనిక సిబ్బంది సహాయకార్యకలాపాలలో పాల్గొంటున్నారని తెలిపారు. క్షేత్రస్థాయిలో పర్యవేక్షణతో ప్రాణనష్టాన్ని సాధ్యమైనంతవరకు తగ్గించగలిగామని మంత్రులు పేర్కొన్నారు.
అయితే, గత 72 గంటల్లో కురిసిన వర్షాల తీవ్రతతో రోడ్లు, రైల్వే ట్రాక్‌లు, కల్వర్టులు, విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లు వంటి మౌలిక సదుపాయాలు తీవ్రంగా దెబ్బతిన్నాయని, రాష్ట్రవ్యాప్తంగా సాధారణ జీవన విధానానికి అంతరాయం ఏర్పడిందని స్పష్టంచేశారు. ఈ పరిస్థితిని జాతీయ విపత్తుగా పరిగణించాలని కేంద్ర హెూంమంత్రిని కోరారు.
అదేవిధంగా, వరద ప్రభావిత ప్రాంతాలను స్వయంగా సందర్శించి నష్టాలను అంచనా వేయాలని, కేంద్ర ప్రభుత్వ బృందాన్ని తెలంగాణకు పంపాలని విజ్ఞప్తి చేశారు.
ప్రాథమిక అంచనాల ప్రకారం ఇప్పటివరకు రాష్ట్రంలో 22 మరణాలు సంభవించాయని, పాడి పశువుల మరణాలు, గృహ నష్టాలు, పంట నష్టాల గణన కొనసాగుతోందని మంత్రుల బృందం వివరించింది.
– మౌలిక సదుపాయాల నష్టాలు (ప్రాథమిక అంచనాల ప్రకారం):



1. రోడ్లు (ఆర్%ఆ%బీ) %- ₹%785.59 కోట్లు
2. ఇంధన శాఖ (విద్యుత్) %- ₹%40.73 కోట్లు.
3. పంట నష్టం %- ₹%236 కోట్లు
4. నీటిపారుదల %- ₹%655.70 కోట్లు
5. పంచాయతీరాజ్ %ఆ% గ్రామీణాభివృద్ధి %- ₹%377.43 కోట్లు
6. వైద్య %ఆ% ఆరోగ్య శాఖ %- ₹%14.84 కోట్లు
7. పశుసంవర్ధక శాఖ %- ₹%10 కోట్లు
8. మున్సిపల్ పరిపాలన %- ₹%1025 కోట్లు
9. అత్యవసర మరమ్మతులకు తక్షణ నిధుల అవసరం %- ₹%1500 కోట్లు
10. ఇతర శాఖలు / ప్రభుత్వ ఆస్తులు %- ₹%300 కోట్లు
11. గృహనిర్మాణ శాఖ %- ₹%25 కోట్లు
12. మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమం %- ₹%23.43 కోట్లు.

మొత్తం (ప్రాథమిక అంచనాలు): ₹5018.72 కోట్లు
(గమనిక: ఇవి ప్రాథమిక అంచనాలు మాత్రమే. వరదలు పూర్తిగా తగ్గిన తరువాత, పూర్తి గణన పూర్తయితే నష్టం మరింత పెరిగే అవకాశం ఉంది.)
మంత్రులు గుర్తు చేశారు: గత ఏడాది ఖమ్మం, పరిసర జిల్లాల్లో భారీ వర్షాల కారణంగా రూ.11,713 కోట్ల సహాయం కోరినా, ఇప్పటివరకు నిధులు విడుదల కాలేదని. కేవలం సాధారణ నిధులే విడుదలయ్యాయని, దాంతో పునర్నిర్మాణంలో ఇబ్బందులు ఏర్పడ్డాయని వివరించారు. అందువల్ల గతంలో కోరిన రూ.11,713 కోట్లతో పాటు తాజా అంచనా రూ.5,018 కోట్లు ం మొత్తం రూ.16,732 కోట్లను కేంద్రం తక్షణమే విడుదల చేయాలని బృందం విజ్ఞప్తి చేసింది.
ఈ విజ్ఞప్తికి కేంద్ర హెూంమంత్రి శ్రీ అమిత్ షా సానుకూలంగా స్పందించారు. త్వరలో కేంద్ర ప్రభుత్వ అధికారుల బృందాన్ని తెలంగాణకు పంపి నష్టాలను అంచనా వేయిస్తామని హామీ ఇచ్చారని వారు తెలిపారు.ఈ సమావేశంలో విపత్తు నిర్వహణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి (రెవెన్యూ) అర్వింద్ కుమార్, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్ రావు, కేంద్ర ప్రాజెక్టుల సమన్వయ కార్యదర్శి డా. గౌరవ్ ఉప్పల్ పాల్గొన్నారు.

# తెలంగాణలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ప్రోగ్రామ్ , దాని అనుబంధ పెట్టుబడులకు ప్రత్యేక ఆర్థిక సహాయం..

**- ఆర్థిక సహాయం అందజేయాలని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు..**

**- కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను కోరారు.**

**అలాగే ఎఫ్ఆర్బీఎం నిధుల విషయంలో మినహాయింపు కోరారు.**

**- యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ప్రోగ్రామ్ గురించి కేంద్రమంత్రికి వివరించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు.**

**- దీనికి సంబంధించిన ముఖ్యమైన అంశాలు ఇలా ఉన్నాయి :**



సత్యమేవ జయతే – హైదరాబాద్ హైదరాబాద్ : 1.తెలంగాణ రాష్ట్రంలో విద్యా నాణ్యత, పిల్లల పోషకాహారం అనే రెండు సవాళ్లను పరిష్కరించడానికి ప్రవేశపెట్టిందే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ అని ఈ ప్రోగ్రాంను పరిశీలించి.. మద్దతు ఇవ్వాలని కేంద్రమంత్రిని కోరారు.
2. తెలంగాణ జనాభాలో ఎక్కువ మంది సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడిన సమూహాలకు చెందినవారున్నారు. %ాజుజుూాజుజ% డేటా ప్రకారం.. 56.33 శాతం మంది వెనుకబడిన తరగతుల నుంచి, 17.43 శాతం మంది షెడ్యూల్డ్ కులాల నుంచి, 10.45 శాతం మంది షెడ్యూల్డ్ తెగల నుంచి ఉన్నారు. భారతదేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలలో తెలంగాణ ఒకటయినప్పటికీ విద్యా, పోషకాహార రంగాలలో ఫలితాలు తక్కువగా ఉన్నాయని ఈ అసమానతలు తరతరాలుగా పేదరికాన్ని రూపుమాపనివ్వడంలేదని ఉప ముఖ్యమంత్రి చెప్పారు.
3. చాలా ఏళ్లుగా ప్రభుత్వాలు %ాజ, ాు, దీజ%, మైనారిటీ విద్యార్థుల కోసం పెద్ద సంఖ్యలో రెసిడెన్షియల్ పాఠశాలలను మంజూరు చేశాయి. కానీ ఈ సంస్థలు చాలా వరకు అద్దె ప్రాంగణాల్లో లేదా చిన్న భవనాల్లో నడుస్తున్నాయి. సమగ్ర మౌలిక సదుపాయాలు, విద్యా వనరులు లేకుండా పనిచేస్తున్నాయని.. భట్టి కేంద్రమంత్రికి తెలియజేశారు.
4. ఈ అంతరాలను పరిష్కరించడానికే.. తెలంగాణ ప్రభుత్వం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ విధానాన్ని రూపొందించింది. దీంట్లో భాగంగా.. 105 అత్యాధునిక, సాంకేతికత–ఆధారిత రెసిడెన్షియల్ క్యాంపస్‌లు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ఒక్కో స్కూల్‌లో 5నుంచి12 తరగతుల వరకు దాదాపు 2,560 మంది విద్యార్థులకు సేవలు అందించనున్నారు. ఈ పాఠశాలలు 2.7 లక్షల మంది విద్యార్థులకు ప్రత్యక్షంగా ప్రయోజనం చేకూరుస్తాయి. అదే సమయంలో దాదాపు 5,250 పొరుగు ప్రభుత్వ పాఠశాలలకు మద్దతు ఇచ్చే కేంద్రాలుగా పనిచేస్తాయి. తద్వారా దాదాపు 4 లక్షల మంది విద్యార్థులకు పరోక్ష ప్రయోజనాలను అందిస్తాయని.. భట్టి విక్రమార్క వివరించారు.
5.యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ మోడల్ కేవలం కొత్త భవనాల గురించి కాదు.. ఇది బహుళ విభాగ అభ్యాసం, ఎఐ – ఆధారిత తరగతి గదులు, ఎస్టీఇయం, ప్రయోగశాలలు, బలమైన పోషకాహార సేవలు, క్రీడలు, కళలు, సురక్షితమైన సౌకర్యాలను అందివ్వనుంది. ప్రతి క్యాంపస్ సిబ్బంది నివాసాలు, ఆరోగ్య యూనిట్లు, కౌన్సెలింగ్ సేవలు, సౌర విద్యుత్తు, వాటర్ రీసైక్లింగ్, వ్యర్థాల నిర్వహణ వంటి వ్యవస్థలు ఈ స్కూళ్లలో ఉంటాయి. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ తెలంగాణలోని పేద పిల్లల కోసం ప్రపంచ స్థాయి అభ్యాస వాతావరణాన్ని సృష్టించడానికి ప్రయత్నిస్తుంది. భారతదేశ సమగ్ర, సమాన విద్యకు అనుగుణంగా ఉంటుందని.. కేంద్రమంత్రి నిర్మాలా సీతారామన్‌కు భట్టి విక్రమార్క వివరించారు.
6. ఈ సమగ్ర విద్యా విధానం కోసం అంచనా వేసిన ఆర్థిక వ్యయం రూ.30,000 కోట్లు. ఇందులో 105 క్యాంపస్‌ల నిర్మాణానికి రూ.21,000 కోట్లు, విద్యా రంగంలో అనుబంధ పెట్టుబడులకు రూ.9,000 కోట్లు అంచనా వేశాం. ఈ అనుబంధ పెట్టుబడులలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, డిగ్రీ కళాశాలలు, సాంకేతిక, వృత్తి విద్యా సంస్థలను బలోపేతం చేయడం, తెలంగాణ విద్యా వ్యవస్థను ప్రపంచ స్థాయికి తీసుకెళ్లడానికి డిజిటల్ మౌలిక సదుపాయాలు వంటి అంశాలు ఉన్నాయని మల్లు భట్టి విక్రమార్క చెప్పారు.7. ఈ వనరులను సమీకరించడానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్మాణం, అనుబంధ పెట్టుబడుల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రయోజన కార్పొరేషన్ ద్వారా రుణాలు సేకరించాలని ప్రతిపాదిస్తోంది. ఈ రుణాలను రాష్ట్ర ఎఫ్ఆర్బీఎం పరిమితుల నుంచి మినహాయించాలని.. భట్టి విక్రమార్క విజ్ఞప్తి చేశారు.
ఎందుకంటే ఇది సాధారణ ఖర్చు వినియోగం కంటే.. మానవనరుల అభివృద్ధిలో దీర్ఘకాలిక మూలధన పెట్టుబడి అని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు.
8. ఈ మినహాయింపు వెనుకబడిన వర్గాలకు నాణ్యత విద్య, పోషకాహారం అందించడానికి సహాయపడుతోందని భావిస్తున్నాం. ఈ పెట్టుబడి పెట్టడం వలన ప్రారంభ వ్యయం కంటే.. అనేక రెట్లు ఎక్కువ సామాజిక, ఆర్థిక రాబడి లభిస్తుందన్నారు. పిల్లలు, యువతను అభ్యాసం, నైపుణ్యాలు, ఆరోగ్యంలో బలమైన పునాదులతో సన్నద్ధం చేయడం ద్వారా.. సామాజికంగా సమగ్రమైన పౌరుల తరాన్ని సృష్టిస్తుంది. ఇది భారతదేశ జనాభా డివిడెండ్‌కు నేరుగా దోహదపడుతుందన్నారు.
9. ఈ కార్యక్రమం పిల్లలు, యువతలో ఇప్పటివరకు చేసిన అతిపెద్ద పెట్టుబడిగా తెలంగాణ ప్రభుత్వం భావిస్తోంది. కేంద్రం మద్దతుతో ఈ పాఠశాలలు జాతీయ నమూనాగా మారుతాయని గట్టిగా విశ్వసిస్తున్నాము. ఎఫ్ఆర్బీఎం పరిమితుల నుంచి మినహాయింపును ఇస్తే.. నిధుల సమీకరణకు మార్గం సగమం అవుతుంది. అలాగే కేంద్ర ప్రభుత్వ సహకారాన్ని కూడా అందించాలని కోరారు.
10.ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల సంక్షేమం.. తెలంగాణ దీర్ఘకాలిక అభివృద్ధి కోసం ఈ అంశాలను పరిశీలించి.. సానుకూల నిర్ణయం తీసుకోవాలని.. కేంద్రమంత్రి నిర్మాలా సీతారామన్‌ను కోరారు.
అంతేకాకుండా రాష్ట్రానికి సంబంధించిన ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా గత ప్రభుత్వం అధిక వడ్డీతో తీసుకున్న రుణాల పరిమితిని సడలించాలని
లోన్ రిస్ట్రక్చరింగ్ చేయాలని,రాష్ట్రంలో విస్తరంగా పామాయిల్ సాగు ఎక్కువగా ఉన్నందునని పామ్ ఆయిల్ పై విధించే సుంకం తగ్గించడం వలన రైతులు నష్టపోతున్నారని సుంకాన్ని పెంచాలని మంత్రులు విజ్ఞప్తి చేశారు.
ఈ సమావేశంలో రాష్ట్ర ఆర్థికశాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, వ్యవసాయశాఖ కార్యదర్శి రఘునందన్ రావు, కేంద్ర ప్రభుత్వ ప్రాజెక్టులు, ప్రాయోజిత పథకాల సమన్వయ కార్యదర్శి గౌరవ్ ఉప్పల్ పాల్గొన్నారు.

## ఉపశమన సంరక్షణ

సత్యమేవ జయతే – మహబూబాబాద్మహబూబాబాద్ : జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న పాలియేటివే విభాగంలో ( ఉపశమన సంరక్షణ ) పనిచేయుటకు ప్రభుత్వ నియమ నిబంధనలకు లోబడే విధంగా ఉన్న వాహనము వినియోగించుటకు అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులను కోరనైనదని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి బి.రవి రాథోడ్ నేడు ఒక ప్రకటనలో తెలిపారు. ఇట్టి వాహనం జిల్లాలోని అన్ని మండలంలలో గ్రామాలలో తిరగవలసి ఉంటుందని దీనికై నెలకు రూపాయలు 50,000 చెల్లించబడునని నెలకు 2500 కిలోమీటర్లు తిరగవలసి ఉంటుందని అన్నారు.అందుకుగాను మారుతి ఈకో వాహనం ఏసితో యుక్తంగా పోలిన వాహనం, వాహనంలో స్ట్రెక్చర్ ఆక్సిజన్ సిలిండర్, బేసిక్ ఫిజియో ఈ ట్రీట్మెంట్ ఉండాలని, ముగ్గురు లేదా నలుగురు కూర్చునే విధంగా సీటింగ్ ఉండవలెనని (డ్రైవర్ కాకుండా), వాహనం ఎమర్జెన్సీ సమయాల్లో డ్యూటీ ముగిసిన పిదప కూడా అవైలబుల్ గా ఉండాలని, వాహనంకు జిపిఎస్ ట్రాకింగ్ అమర్చబడి ఉండాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.ఆసక్తి ఉన్నవారు తేదీ 15-09-2025, 5 గంటలలోపు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో దరఖాస్తులను సమర్పించవలసిందిగా తెలిపారు.

### జడ్చర్లలో చేపల మార్కెట్ భవనానికి శంకుస్థాపన

**- చేపల వ్యాపారులకు శుభవార్త %-% జడ్చర్లలో చేపల మార్కెట్ భవనం నిర్మాణం ప్రారంభం**

**- ప్రజల అవసరాలకు అనుగుణంగా చేపల మార్కెట్ ఏర్పాటు %-% ఎమ్మెల్యే**

**- జడ్చర్లలో ఆధునిక చేపల మార్కెట్ నిర్మాణానికి భూమిపూజ**

**- చేపల వ్యాపారులకు అన్ని విధాల మద్దతు %-% ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి**



సత్యమేవ జయతే - జడ్చర్లజడ్చర్ల : జడ్చర్ల కేంద్రంలో చేపల వ్యాపారుల కోసం ప్రత్యేకంగా నిర్మిస్తున్న చేపల మార్కెట్ భవనం నిర్మాణానికి నేడు శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి గారు హాజరై భూమిపూజ నిర్వహించారు.

- ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ %-

%జడ్చర్లలో చేపల మార్కెట్ లేకపోవడంతో వ్యాపారులు, వినియోగదారులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గుర్తు చేశారు. చేపల వ్యాపారులకు సదుపాయాలు కల్పించి, ప్రజలకు శుభ్రమైన, ఆధునిక సదుపాయాలతో చేపలు అందుబాటులో ఉండేలా ఈ మార్కెట్ భవనం నిర్మాణం చేపట్టామని తెలిపారు.

అలాగే, స్థానిక చేపల వ్యాపారులు, మత్స్యకారులకు అన్ని విధాలుగా మద్దతుగా నిలిచి అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగిస్తానని ఎమ్మెల్యే గారు హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, చేపల వ్యాపారులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### ఘనంగా మాజీ ఎమ్మెల్సీ విగ్రహ ఆవిష్కరణ

**- స్వర్గీయ శ్రీ ఎస్.జగదీశ్వర్ రెడ్డి గారి 5వ వర్ధంతి వేడుకల్లో**

**- పాల్గొన్న టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏపి మిథున్ రెడ్డి గారు...**




సత్యమేవ జయతే - మహబూబ్ నగర్

మహబూబ్ నగర్ : మాజీ ఎమ్మెల్సీ స్వర్గీయ శ్రీ ఎస్.జగదీశ్వర్ రెడ్డి గారి 5వ వర్ధంతి సందర్భంగా మరియు విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని ఘనంగా నివాళులు అర్పించిన ఏపి మిథున్ రెడ్డి గారు...మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని పద్మావతి కాలనీ గ్రీన్ బెల్ట్ లో స్వర్గీయ శ్రీ ఎస్.జగదీశ్వర్ రెడ్డి గారు ( మాజీ ఎమ్మెల్సీ ) గారి 5వ వర్ధంతి సందర్భంగా విగ్రహ ఆవిష్కరణ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది...దివంగత నేత జగదీశ్వర్ రెడ్డి గారి విగ్రహాన్ని రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రివర్యులు శ్రీ వాకిటి శ్రీహరి గారు,రాష్ట్ర ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ సాంస్కృతిక శాఖ మంత్రివర్యులు శ్రీ జూపల్లి కృష్ణారావు గారు,స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డితో కలిసి ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో జగదీశ్వర్ రెడ్డి గారి కుటుంబ సభ్యులు,ఎఐసిసి ప్రత్యేక ఆహానితులు వంశీ చంద్ రెడ్డి ,రాష్ట్ర నాయకులు శ్రీ హన్మంతు రావు,నాగర్ కర్నూల్ ఎంపి శ్రీ మల్లు రవి,తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక బోర్డు ఉపాధ్యక్షుడు చిన్న రెడ్డి, ఎమ్మెల్యేలు వంశీ కృష్ణ, జి.మధుసూదన్ రెడ్డి ,యశస్విని రెడ్డి, మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, టి పిసిసి ప్రధాన కార్యదర్శి సంజీవ్ ముదిరాజ్, టి పిసిసి అధికార ప్రతినిధి జహీర్ అక్తర్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, జిల్లా ఒలింపిక్ సంఘం అధ్యక్షులు ఎన్ పి వెంకటేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వినోద్ కుమార్, డిసిసి ఉపాధ్యక్షుడు చంద్రకుమార్ గౌడ్, మహిళా అధ్యక్షురాలు వసంత, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ , సిజే బెనహర్, జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ సాయి బాబా, నాయకులు గోపాల్ యాదవ్.

## వేసవి సెలవుల్లో టీచర్లకు శిక్షణ




నాణ్యమైన బోధనకు వీలుగా రాష్ట్రవ్యాప్తంగా 1,13,942 ఉపాధ్యాయులు, 5,605 రిసోర్స్ పర్సన్లకు వేసవి సెలవుల్లో శిక్షణ తరగతులను ప్రభుత్వం నిర్వహించింది. ఉపాధ్యాయుల నియామకం%ొ% హేతుబద్ధమైన బదిలీల విధానంతో ఈ ఏడాది 41 నూతన పాఠశాలలను ప్రారంభించింది. ఈ పాఠశాలల్లో 1565 మంది విద్యార్థులు చేరారు. ఉపాధ్యాయుల నియామకానికి సంబంధించిన డిఎస్సి రాయాలంటే తొలుత ఉపాధ్యాయ అర్హత పరీక్షలో (టెట్) అర్హత సాధించాల్సి ఉంటుంది. ఉమ్మడి రాష్ట్రంలో 2011 నుంచి 2014 వరకు నాలుగుసార్లు టెట్ నిర్వహించగా, గత బిఆర్ఎస్ ప్రభుత్వ పదేళ్ల కాలంలో కేవలం నాలుగు సార్లు మాత్రమే టెట్ నిర్వహించింది.2018 నుంచి 2021వరకు వరుసగా నాలుగేళ్లు టెట్‌ను గత ప్రభుత్వం నిర్వహించలేదు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బాధ్యతలు స్వీకరించిన తర్వాత డిఎస్సి నోటిఫికేషన్ విడుదలైంది. ఆ సమయంలో టెట్ విషయంలో గత ప్రభుత్వ నిర్లక్ష్యం ముఖ్యమంత్రి దృష్టికి వెళ్లడంతో వెంటనే టెట్ నిర్వహించాలని ఆదేశించారు. 2024 మే, జూన్ నెలల్లో టెట్ నిర్వహించగా రెండు పేపర్లకు కలిపి 2,36,487 మంది రాశారు. 2024 డిసెంబరు, 2025 జూన్ నెలలోనూ టెట్ ను రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించింది. ఇది ఉపాధ్యాయ బోధన విద్య పూర్తి చేసిన వారికి ఎంతో ఊరట కలిగించింది.

# కామారెడ్డి ముంపు ప్రాంతాలో పర్యటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి





కామారెడ్డి ముంపు ప్రాంతాల్లో పర్యటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ గారు

సత్యమేవ జయతే - కామారెడ్డి

కామారెడ్డి : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు మహమ్మద్ అలీ షబ్బీర్ గారు జిల్లా ఇంచార్జ్ మంత్రి సీతక్క, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఎంపీ సురేష్ కుమార్ షట్కార్, స్థానిక ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి, డిసిసి అధ్యక్షులు కైలాస శ్రీనివాసరావు.

గురువారం రోజు కామారెడ్డి పట్టణంలోని జి ఆర్ కాలనీలో పర్యటించి ముంపు బాధితుల సమస్యలు తెలుసుకుని వారికి సహాయ సహకారాలు అందిస్తామనీ తెలిపారు జరిగిన నష్టాన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో రివ్యూ నిర్వహించి అధికారుల ద్వారా తెలుసుకొని వారిని ఆదుకొని వర్షానికి కొట్టుకుపోయిన రోడ్లు మరియు బ్రిడ్జుల నిర్మాణానికి తక్షణమే నిర్మించడానికి కార్యాచరణ చేపట్టాలని అధికారులకు ఆదేశిస్తామన్నారు మృతి చెందిన వారికి ఐదు లక్షలు, ఇల్లు కోల్పోయిన వారికి ఇంటి నిర్మాణానికి సహాయం చేస్తూ అందరిని ఆదుకుంటామన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం

## కార్మిక, ఉపాధి కల్పన శాఖ మంత్రి కార్యాలయం






సత్యమేవ జయతే - దుబాయ్

దుబాయ్ : తెలంగాణ రాష్ట్ర కార్మిక, ఉపాధి కల్పన శాఖ మంత్రి గడ్డం వివేక్ గారు ఈ రోజు దుబాయ్‌లో మీడియా ప్రతినిధులు మరియు ప్రవాసీయులను ఉద్దేశించి మాట్లాడారు.

మంత్రి గారు మాట్లాడుతూ, గల్ఫ్ దేశాలు తెలంగాణ ప్రజలకు ఉపాధి కల్పించే కల్పతరువు లాంటివని పేర్కొన్నారు. రాష్ట్రం వెలుపల పనిచేస్తున్న వారిలో అత్యధికులు గల్ఫ్ దేశాలలోనే ఉపాధి పొందుతున్నారని వివరించారు.

ప్రభుత్వం ప్రవాసీయుల సంక్షేమానికి కృతనిశ్చయంతో కృషి చేస్తోందని మంత్రి గారు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన క్రింది అంశాలను వెల్లడించారు:

- గల్ఫ్ దేశాలలో మరణించిన ప్రవాసీయుల కుటుంబాలకు ప్రభుత్వం ₹5 లక్షల ఆర్థిక సహాయం అందిస్తోంది.
- ప్రవాస కార్మికుల సంక్షేమం కోసం కొత్త పథకాలు త్వరలో ప్రకటించనున్నామని తెలిపారు.
- యువతలో నైపుణ్యాలు పెంచడం, ఉపాధి అవకాశాలను విస్తరించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యం.
- త్వరలోనే అధికార ప్రతినిధులతో కలిసి గల్ఫ్ దేశాల పర్యటన చేపడతానని మంత్రి గారు తెలిపారు.

అంతకుముందు, దుబాయ్‌లో కాంగ్రెస్ పార్టీ ఎన్నారై సెల్ కన్వీనర్ శ్రీ ఎస్.వి. రెడ్డి నేతృత్వంలో పలువురు అభిమానం కలిగినవారు మంత్రిని కలసి, గల్ఫ్ దేశాలలోని తెలంగాణ ప్రవాసీయులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు.

ఈ సందర్భంలో మంత్రి గారు మాట్లాడుతూ, అసంఘటిత రంగం మరియు గిగ్ వర్కర్ల సంక్షేమం కోసం తెలంగాణలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం విప్లవాత్మక చర్యలు చేపట్టిందని తెలిపారు. అలాగే నిర్మాణ రంగ కార్మికులందరికీ ఆరోగ్య పరీక్షలు మరియు ఇతర సంక్షేమ పథకాలపై ప్రచారం గల్ఫ్ దేశాలలో కూడా విస్తరించాలని సూచించారు.

# హైదరాబాద్ ఫీవర్

గ్రేటర్ హైదరాబాద్‌లో విషజ్వరాలు విజృంభిస్తున్నాయి. బస్తీలు, కాలనీలు సీజనల్ వ్యాధులతో వణుకుతున్నాయి. నగరంలో ఇటీవల కురిసిన భారీవర్షాలు, ముసురులు, చిన్నపాటి జల్లుల వల్ల గత కొన్ని రోజులుగా సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నాయి. జలుబు, దగ్గు, జ్వరం, తలనొప్పి. వంటినొప్పు లు వంటివాటితో ఆసుపత్రులకు జనాలు క్యూ కడుతున్నారు. రోగుల సంఖ్య ఆసుపత్రుల్లో రోజురోజుకు బాగా పెరిగుతుందని ఆసుపత్రుల సమాచారం. ఒకరికి ఈ ల క్షణాలు వస్తే, కుటుంబంలో మిగతావారికి కూడా త్వరగానే సోకుతూ వారిని కూడా దవాఖానాల బాటపట్టిస్తున్నాయి. వాతావరణంలో వచ్చిన మార్పులే ఈ సీజనల్ వ్యాధులకు ముఖ్య కారణమని వైద్యులు వెల్లడిస్తున్నారు. చిన్న పిల్లలు మొదలుకొని పెద్దవారి వరకు అన్ని వయస్సుల వారికి జలుబు, దగ్గు, జ్వరం, గొంతునొప్పి, ఒం టినొప్పులతో బాధతో చికిత్స చేయించుకుంటున్నారు. ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులు, బస్తీ దవాఖానలు, ప్రా థమిక ఆరోగ్య కేంద్రాలు, జిల్లా ఆసుపత్రులు, ఉస్మాని యా, గాంధీ, నల్లకుంట ఫీవర్ ఆసుపత్రుల్లో రోగుల రద్దీ రోజురోజుకూ పెరుగుతోంది. ఫఫీవర్ హాస్పిటల్‌లో 40 50శాతం, ఉస్మానియా ఆసుపత్రిలో2030 శాతం, గాంధీ దవాఖానాలో1520శాతం, బస్తీదవాఖానాలల్లో 4050 శాతం, పిహెచ్‌సి, యుపిహెచ్‌సి, సీపిహెచ్‌సి 3040శాతం రోగుల ఓపి పెరిగిందని డాక్టర్లు తెలిపారు.గ్రేటర్‌లో చల్లని వాతావరణం వల్ల ఫ్లూ కేసులు ఎక్కువగా కనిపిస్తున్నాయని జీహెచ్ఎంసి చీఫ్ మెడికల్ అండ్ హెల్త్ అధికారి డాక్టర్ పద్మజ పేర్కొన్నారు. నిలోఫర్ ఆసుపత్రిలో కూడా చిన్న పిల్లల్లో ఇలాంటి కేసులు ఎక్కువగా నమోదవుతున్నాయి. వర్షాకాలం, చలికాలంలో ఇలాంటి వ్యాధులు సహజమని.. ఈ సంవత్సరం రోగుల సంఖ్య గతంతో పోలిస్తే తక్కువగానే ఉందని డాక్టర్లు వెల్లడిస్తున్నారు. జ్వరం లక్షణాలు కనిపిస్తే వెంటనే డాక్టర్‌ని సంప్రదించి, రెండు మూడు రోజులు విశ్రాంతి తీసుకుంటే త్వరగా కోలుకోవచ్చని నల్లకుంట ఫీవర్ ఆసుపత్రి వైద్యులు తెలిపారు. ప్రస్తుతం సోకుతోన్న జ్వరాలు, సీజనల్ వ్యాధులతో ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, సరైన చికిత్సతో త్వరగా ఆరోగ్యంగా తిరిగి యదావిధిగా ఉండొచ్చని డాక్టర్లు తెలిపారు. బస్తీ దవాఖానలు, పీహెచ్‌సీలు, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, జిల్లా దవాఖానలతో పాటు




ఉస్మానియా, గాంధీ, నల్లకుంట ఫీవర్ హాస్పిటల్స్‌లో రోగులతో రద్దీగా కనిపిస్తున్నాయి. ఈ ఆరోగ్య కేంద్రాల్లో సాధారణం కంటే 50 శాతం వరకు ఓపీ పెరిగినట్లు వైద్యాధికారులు వెల్లడించారు. చిన్నపిల్లలకు సంబంధించి నిలోఫర్ దవాఖానాలో సైతం సీజనల్ వ్యాధుల లక్షణాలతో కేసులు ఎక్కువగా నమోదవుతున్నట్లు ఆస్పత్రి వర్గాలు పేర్కొంటున్నాయి.

డెంగీతో పాటు చికున్ గున్యా కూడా ప్రభలుతూ ప్రజలకు కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నట్టు రోగులు వెల్లడిస్తున్నారు. జ్వర లక్షణాలు కనబడితే డెంగీగా అనుమానించాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. డెంగీ జ్వరం ముఖ్యమైన, ప్రాణాంతకమైన వ్యాధి. గ్రేటర్‌లో డెంగీ వ్యాప్తి వర్షాకాలం ముగిసే సమయానికి మొదలవుతుంది. ప్రస్తుత పరిస్థితుల్లో డేంగీ ప్రభావం ముందుగానే కనబడుతోంది. డెంగీ జ్వరం దోమల వల్ల కలిగే వైరల్ వ్యాధి. డేంగీ అధికంగా శరీర అవయవాల పనితీరుపై ప్రభావం చూపుతుంది. డెంగీ బారిన పడినవారికి తేలికపాటి వ్యాధి లక్షణాలు ఉంటాయి. కొంతమందిలో ఎలాంటి లక్షణాలు ఉండవు. డెంగీ బారిన పడిన వారిలో 75 శాతం మందిలో ఎలాంటి లక్షణాలు కనిపించవని సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ (సీడీసీ) వెల్లడిస్తోంది. 20 శాతం మందిలో తేలికపాటి లక్షణాలు ఉంటాయి. మిగతా ఐదు శాతం మందిలో తీవ్రమైన లక్షణాలు ఉండవచ్చు. వీరిలో వ్యాధి ప్రాణాంతకంగా మారే అవకాశం ఉందనేది వైద్యుల అభిప్రాయంగా ఉంది.

%ప్రభుత్వ ఆస్పత్రుల కంటే ప్రైవేట్ హాస్పిటల్స్ కు రోగులు చికిత్సల నిమిత్తం పరుగులు తీస్తుండటంతో ప్రైవేట్ ఆస్పత్రులు డెంగీ రోగులతో కిటకిటలాడుతున్నాయి . గతంలో వారానికి కేవలం పదుల సంఖ్యలో నమోదయ్యే కేసులు తాజాగా ప్రతి హాస్పిటల్ లో నిత్యం పదుల సంఖ్యలో నమోదౌతున్నట్టు సమాచారం. గ్రేటర్‌లో చాలా ప్రైవేట్ , కార్పొరేట్ హాస్పిటల్స్ లో పడకల కొరత ఏర్పడుతోందంటే పరిస్థితి విదితమవుతోంది. వీటిల్లో వైద్యం ఆర్థికంగా భారమైనప్పటికీ రోగులు ప్రైవేట్ హాస్పిటల్స్ వైపే చికిత్స నిమిత్తం వెళ్తున్నారు . జీహెచ్ఎంసీ పరిధిలో చికున్ గున్యా కేసులు ఒక్కసారిగా పెరిగిపోయినట్టు వైద్యులు తెలిపారు. ఇది 'టోగావిరిడే' కుటుంబానికి చెందిన 'ఆల్ఫా వైరస్'తో అరుదైన విష జ్వరము సోకుతుంది. ఈ వైరస్ ఏడిస్ ఈజిప్టీ అనే రకము దోమ కాటుతో జ్వరం వ్యాపిస్తుందని, దీనిపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు . ఈ వ్యాధి వచ్చిన రోగులు కీళ్ల నొప్పులతో తీవ్ర ఇబ్బందులు పడుతుంటారు. ఈ జ్వరం వచ్చిన వారు నిటారుగా నిలిచి నడవలేక వంగి గూనిగా నడుస్తారు . చికున్ గున్యా వ్యాధి ప్రాణాంతకము కానప్పటికీ శరీరం భరించలేని నొప్పులతో భాదిస్తుందని డాక్టర్లు వెల్లడిస్తున్నారు.

# నిమ్మ పూత దశలో పాటించవలసిన మెళకువలు.!





భారతదేశంలో పండ్ల తోటల సాగులో మామిడి, అరటి తరువాత నిమ్మజాతి పంటలు మూడవ స్థానంలో ఉన్నాయి. తెలుగు రాష్ట్రాల్లో నిమ్మ తోటలు ఎక్కువ విస్తీర్ణంలో సాగవుతున్నాయి. ఈ తోటల్లో మొక్కలకు నీటిని ఎప్పుడు పడితే అప్పుడు అందించడం వల్ల సరైన సమయంలో చెట్లు పూతకు రావడం లేదు అంతేకాకుండా పూతదశలో సరైన జాగ్రత్తలు తీసుకోకపోతే పండ్లు సరైన రంగు లేకుండా పక్వానికి రాకుండా అవుతుంది.

కాబట్టి రైతులు అధిక దిగుబడిని సాధించడానికి పూత దశలో కొన్ని ముఖ్యమైన యాజమాన్య పద్ధతులను చేపట్టాలి.

సహజంగా నిమ్మజాతి మొక్కలు సంవత్సరం పొడువున పూతను అందిస్తాయి. కానీ అల చేయటం వలన రైతులకు సరైన దిగుబడులు అందవు. కావున ఒక సీజన్ లో మాత్రమే అధిక దిగుబడులను పొందుట కొరకు మొక్కలో ఒత్తిడి పెంచి పూతను తీసుకురావాల్సిన అవసరం వుంది. తెలుగు రాష్ట్రాల్లో నిమ్మజాతి మొక్కలు మూడు కాలాల్లో పూతకు వస్తాయి. జనవరి – ఫిబ్రవరి (అంబె బహార్ ) జూన్ (మ్రిగ్ బహార్) మరియు అక్టోబర్ (హస్త బహార్) లో పూతకు వస్తాయి. పూత బాగా రావడానికి బహార్ ట్రీట్ మెంట్ రైతులకు ఉపయోగపడుతుంది. కావున జనవరి– ఫిబ్రవరి లో ఎక్కువ పూత కోసం నవంబర్– డిసెంబర్ మాసంలో మొక్కలను నీటి ఎద్దడికి గురి చేయాలి. ఇందుకుగాను నీటి తడులను తగ్గించి డిసెంబర్ మాసంలో పూర్తిగా నీటిని ఆపివేయటం వలన ఆకులు రాలిపోయి పెరుగుదల నియంత్రిస్తుంది. దీని వల్ల చెట్టు నిద్రావస్థలోకి వెళ్లి ఆ తర్వాత అనుకూల పరిస్థితులు వచ్చినపుడు ఎన్నుకున్న సీజన్ బట్టి పిందెలు వస్తుంటాయి. ఆ తరువాత డిసెంబర్ చివరిలో పాదులు చేసి, మట్టి 10 సెం.మీ లోతులో గుల్ల చేసి, 30 కిలోల పశువుల ఎరువు, 500 గ్రా 20:20:0:13, 500 గ్రా యూరియా, 400 గ్రా మ్యూరేట్ ఆఫ్ పొటాష్ ను అందించి నీరు కట్టిన యెడల పూత బాగా వస్తుంది. వేసవిలో అధిక దిగుబడులను పొందడానికి జూన్ లో 50 పి.పి.యం జిబ్బరెల్లిక్ ఆమ్లాన్ని సెప్టెంబర్ లో 1000 పి.పి.యం సైకోసెల్ ద్రావణాన్ని ఆ తర్వాత అక్టోబర్ మాసంలో పొటాషియం నైట్రేట్ ద్రావణాన్ని (10 గ్రా/లీ) పిచికారి చేయాలి. ఇగురు వచ్చిన 10 –15 రోజులకు సూక్ష్మపోషకాల మిశ్రమాన్ని జింక్ సల్ఫేట్ 5 గ్రా. మాంగనీస్2 గ్రా, మెగ్నీషియం సల్ఫేట్ 2 గ్రా, ఫెర్రస్ సల్ఫేట్ 2 గ్రా, కాపర్ సల్ఫేట్ 3 గ్రా. బోరాక్స్ 1 గ్రా, యూరియా 10 గ్రా, చొప్పున లీటర్ నీటికి కలిపి 15 రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారి చేయాలి. ఇలా చేయడం వలన పల్లాకు వ్యాధిని నివారించవచ్చును.

పిందె బఠాణి సైజులో ఉన్నప్పుడు 1 మి.లీ ప్లానోఫిక్స్ 4.5 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలి. కాయ పెరిగే దశలో 2 కిలోల వేపపిండి, 300 గ్రా. యూరియా, 350 గ్రా మ్యురేట్ ఆఫ్ పొటాష్ ఎరువులను చెట్టు ఒక్కింటికి వేసి నీటిని అందించాలి. నిమ్మ కాయ గోలీకాయ పరిమాణంలో ఉన్నప్పుడు మంకు ఆశించకుండా నీటిలో కరిగే గంధకం 3 గ్రా. లీ . లేదా ప్రాపర్ గైట్ 2 మి.లీ . లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. ఈ విధంగా పూత దశలో తగిన జాగ్రతలు తీసుకోవడం వల్ల రైతులు మంచి దిగుబడిని పొందవచ్చు.

# పెరుగుతున్న గోధుమల ధరలని నియంత్రించడని ప్రభుత్వం కొత్త ప్రయత్నాలు..



మన దేశంలో గోధుమ పంట ఎక్కువ శాతం రైతులు సాగు చేస్తున్నారు. ఈ సంవత్సరం ఎక్కువ వర్షాల కారణంగా పంట దిగుబడి, నాణ్యత తగ్గడంతో ప్రస్తుతం మన దేశంలో గోధుమల ధర పెరుగుతుంది. గత మూడు నెలల క్రితం ధర తక్కువగా ఉండటంతో, ఎక్కువ శాతం రైతులు తాము పండించిన పంటని అమ్మకుండా నిల్వ ఉంచారు. ప్రభుత్వం కూడా రైతులకి సహాయం చేయడానికి నిల్వ పరిమితి 3000 టన్నులకి పెంచారు.

ప్రస్తుతం గోధుమ ధర పెరగడంతో రైతులు తమ పంటని అమ్ముకోవడానికి ఆసక్తి చూపిస్తున్నారు. ఈ ధరల పెరగడాన్ని నియంత్రించడానికి ప్రభుత్వం గోధుమల నిల్వ పరిమితిని తగ్గిస్తుంది. ప్రభుత్వం గోధుమల వ్యాపారులు, రైతుల కోసం గోధుమల నిల్వ పరిమితిని 2000 టన్నుల నుంచి 3000 టన్నుల వరకు ఈ సంవత్సరం జూన్ నెలలో పెంచారు.

కానీ ప్రస్తుతం పెరుగుతున్న ధరలు చూసి ప్రభుత్వం మళ్ళీ ఈ నిల్వ పరిమితిని 2000 టన్నులకి తగ్గించింది. దీని వల్ల వ్యాపారాలు, రైతులు, సామాన్యులు నష్టపోకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. ప్రస్తుతం గోధుమలు ఒక క్వింటాల్ ధర 2550 రూపాయలు ఉంది. మన దేశంలో గోధుమ పంట లభ్యత తగ్గడంతో రష్యా దేశం నుంచి దిగుమతి చేస్తున్నారు. గోధుమల నిల్వ సంస్థలు, గోధుమ స్టాక్ వ్యాపారాలు వారి దగ్గర ఉన్న నిల్వ శాతాన్ని ప్రతి రోజు ఈ పోర్టల్ లో నమోదు చేయాలి అని ప్రభుత్వం నిర్మాణం తీసుకుంది. ప్రతి శుక్రవారం ఈ పోర్టల్ సమాచారాన్ని నిత్యావసర వస్తువుల చట్టం తనిఖీ చేసి వ్యాపారుల పై చర్యలు తీసుకుంటారు. వ్యాపారాలు వారి పరిమితి కంటే ఎక్కువ స్టాక్ నిల్వ చేస్తే ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటారు. కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం స్టాక్ పరిమితిని పర్యవేక్షిస్తూనే ఉంటుంది. ధరలను నియంత్రించేందుకు, మార్కెట్‌లో అందుబాటులో ఉండేలా ఎక్కువ పరిశీలిస్తామని ప్రభుత్వం తెలిపింది.

# పనస పండు మరియు విత్తనాలతో విలువ ఆధారిత ఉత్పత్తులు



పనస పండు పరిపక్వం చెందినప్పుడు ప్రజలు దీనిని తింటారు. అయినప్పటికీ పండు యొక్క తీపి గుజ్జును దాని అత్యంత పాడ్కెపోయే స్వభావం వలన ఎక్కువ కాలం నిల్వ ఉంచలేరు. అందువల్ల, ప్రతి సంవత్సరం పండు పండిపోయిన తర్వాత అత్యధిక నష్టం వాటిల్లుతుంది.

ప్రస్తుతం, వివిధ ప్రభుత్వ పరిశోధనా కేంద్రాలు పనస నుండి విలువ ఆధారిత ఉత్పత్తుల ఉత్పత్తి ప్రోటోకాల్‌ను ప్రామాణీకరించడానికి ప్రయత్నిస్తున్నాయి. ఇవన్నీ ప్రమాణం ప్రకారం ఉంటాయి. అందువల్ల వ్యవస్థాపకులు పనస నుండి విలువ ఆధారిత ఉత్పత్తులను ఉత్పత్తి చేయడానికి చిన్న-స్థాయి ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్‌ను ప్రారంభించవచ్చు.

**పనసతో విలువ ఆధారిత ఉత్పత్తులు :**దపనస తొనలు, విత్తనాలను ఉపయోగించి వివిధ విలువ ఆధారిత ఉత్పత్తులు తయారు చేయవచ్చును. అందులో ముఖ్యంగా పనస పచ్చడి, పనస అప్పడాలు, పనస చిప్స్, జామ్, స్క్వాష్, గుజ్జు, హల్వా, భజ్జీ,తొనల పొడి, చాక్లెట్స్, పనస తాండ్ర మొదలుగు వస్తువులు తయారు చేసే విధానం గురుంచి తెలుసుకుందాం.

**1. పనస పచ్చడి :**

**కావాల్సిన పదార్థాలు :**

పనస పండు (సగం పక్వానికి వచ్చింది)– 1 కిలో
వెల్లుల్లి – 100 గ్రా.
అల్లం – 100 గ్రా.
పచ్చిమిర్చి – 100 గ్రా.
శనగపిండి / శెనగపిండి – 50 గ్రా.
ఎండుమిర్చి – 2 టేబుల్ స్పూన్లు
ధనియాల పొడి – 1 టీ స్పూను
కరివేపాకు – 2–3 రెబ్బలు
నూనె – 1/2 లీటరు
వెనిగర్ – 200 మి.లీ
ఆవాలు పొడి – 2 టీస్పూన్లు
జీలకర్ర – 1 టేబుల్ స్పూన్
మెంతులు – 1 టేబుల్ స్పూన్
ఉప్పు – రుచికి తగినంత
పంచదార – రుచికి తగినంత.

పూర్తిగా పరిపక్వత చెందని పనస పండును ఎంచుకొని. ఆకుపచ్చని (బాహ్య రిండ్) తొలగించాలి, తర్వాత పనస పండును విత్తనాలతో పాటు పెద్ద ముక్కలుగా కట్ చేసుకోవాలి. పనస ముక్కలను మరుగుతున్న నీటిలో మెత్తబడే వరకు ఉడికించాలి. పనస ముక్కలను వడకట్టి, వాటి పైన ఉప్పు చల్లి,ఒక ప్లేట్ లో ఆరబెట్టి పక్కన పెట్టి చల్లార్చుకోవాలి. బాణలిలో 2–3 టీస్పూన్ల నూనె వేడి చేసి అందులో ఆవాలు, సోంపు, మెంతులు, వేయించాలి. వేయించిన మసాలా దినుసులను చల్లార్చి మెత్తగా పొడి చేసుకోవాలి. వెడల్పాటి బాణిలో నూనె వేడిచేసి పసుపు, కారం, ఇంగువ వేసి వేయించాలి. స్టవ్ ఆఫ్ చేసి పైన గ్రైండ్ చేసిన మిశ్రమాన్ని వేయాలి. నూనె చల్లారిన తర్వాత, ఎండిన పనస ముక్కలు వేసి, తరువాత వెనిగర్ వేసి బాగా మిక్స్ చేసి శుభ్రమైన డ్రై స్టెరిల్కైజ్డ్ బాటిల్‌లో భద్రపరుచుకోవాలి.

# కొర్ర సాగు మేల్కైన యాజమాన్య పద్దతులు.!

చిరుధాన్యపు పంటలలో కొర్ర ప్రధానమైనది మరియు నేటి జీవన శైలిలో పౌష్టికాహారంలో ముఖ్య పాత్రను పోషిస్తుంది. ప్రస్తుతం మారుతున్న వాతావరణ పరిస్థితుల్లో వర్షాధార మెట్టసాగుకు అనుకూలమైన పంట. కొర్ర సాగు వల్ల రైతుకు ఆహార, పోషక మరియు ఆదాయ భద్రతతో పాటు పర్యావరణ సంరక్షణ మరియు వినియోగదారునికి ఆరోగ్య భద్రత కూడా సమకూరుతుంది. రెండు తెలుగు రాష్ట్రాలు కొర్రసాగు చేయడంలో ముందంజలో ఉన్నప్పటకీ సరాసరి సగటు దిగుబడి తక్కువగా ఉంది. కావున స్థానికంగా ఉపయోగిస్తున్న సాధారణ రకాలకు బదులుగా నూతన వంగడా లను మరియు మెట్టసాగులో మంచి మెళకువలు పాటిస్తే కొర్రలో అధిక దిగుబడులను మరియు నిఖర ఆదాయం పొందవచ్చు.

**నేలలు :** తేలిక నుండి మధ్యరకం నేలలు బాగా అనుకూలమైనవి. మురుగు నీటి పారుదల సౌకర్యం గల నల్లరేగడి నేలలు కూడా అనుకూలం.

**నేలల తయారీ :** నేలను 2-3 సార్లు మెత్తగా దుక్కి చేసి చదును చేసుకొని విత్తటానికి నేలను సిద్ధం చేసుకోవాలి.

**విత్తే సమయం :** సాధారణంగా కొర్రను వర్షధారపు పంటగా జూన్, జూల్కై మాసంలో విత్తుకోవచ్చు. కాని ఖరీఫ్ వర్షాలు ఆలస్యంగా కురిసినప్పుడు కొర్ర ఒక ప్రత్యామ్నాయ పంటగా ఆగష్టు రెండవ పక్షంలో కూడా విత్తుకొని మంచి దిగుబడులు పొందవచ్చు. వేసవి పంటగా అయితే జనవరి మాసంలో విత్తుకోవచ్చు.

**విత్తన మోతాదు :** సరాసరి ఒక ఎకరాకు వరుసల్లో నాటడానికి 2 కిలోల విత్తనము మరియు వెదజల్లుటకు 4–7 కిలోల విత్తనము సరిపోతుంది. విత్తనం చల్లిన తరువాత బల్లతోగాని, చెట్టుకొమ్మతోగాని, నేలను చదును చేయాలి. లేనిచో విత్తనానికి తగినంత తేమ లభించక మొలకశాతం తగ్గుతుంది.

**విత్తన శుద్ధి :** కిలో విత్తనానికి 3 గ్రా. థైరామ్ లేదా మాంకోజెబ్ లేదా 2 గ్రా. ట్రైసైక్లోజోల్‌తో విత్తనశుద్ధి చేసుకొన్నట్లయితే విత్తనాల ద్వారా సంక్రమించే శిలీంద్రాలు రాకుండా కాపాడుకోవచ్చు మరియు లేత దశలో మొక్కలను తెగులు బారినుండి కాపాడుకోవచ్చు.

**విత్తే పద్ధతి :** వరుసలకు మధ్య 22.5 సెం.మీ., మొక్కల మధ్య 7.5 సెం.మీ. దూరం ఉండేటట్లు సుమారు 2.0 సెం.మీ. లోతులో విత్తనం గొర్రుతో విత్తుకోవాలి. లోతులో పడిన విత్తనం మొలకెత్తకుండా కుళ్ళి చనిపోతుంది. అవసరం మేరకు విత్తిన రెండు వారాల లోపు ఒత్తు మొక్కలను తీసి, లేనిచోట నాటుకోవాలి. ఎకరాకు 2 లక్షల 37 వేల మొక్కలు ఉండేటట్లు చూసుకోవాలి.

పనస పండు మరియు విత్తనాలతో విలువ ఆధారిత ఉత్పత్తులు

**ఎరువులు :** ఎకరాకు 4 టన్నుల పశువుల ఎరువు వేసి ఆఖరి దుక్కిలో కలియదున్నాలి. ఎకరానికి 50 కిలోల సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ ఆఖరి దుక్కిలో వేయాలి. అలాగే 16 కిలోల యూరియాను విత్తనాలను విత్తే సమయంలో, 36 కిలోల యూరియాను 25–30 రోజుల తరువాత వేసినచో పంటకు కావలసిన నత్రజని, భాస్వరము అందుతాయి.

**అంతర పంటలు :**



కొర్ర :కంది/సోయాచిక్కుడు– 5:1, కొర్ర : వేరుశనగ–2:1 నిష్పత్తి.

**కలుపు నివారణ, అంతర కృషి :** విత్తిన రెండు వారాల లోపుగా ఒత్తు మొక్కలను తీసివేయాలి. విత్తిన 30 రోజుల వరకు పంట పొలంలో కలుపు మొక్కలు లేకుండా చూడాలి లేదా ఐసోప్రోటూరోన్ 400 గ్రాములను 200 లీటరు నీటికి కలిపి విత్తిన వెంటనే లేదా 2 రోజుల లోపల తడిపై పిచికారి చేయాలి.

**నీటి యాజమాన్యం :** కొర్ర వర్షాధారపు పంట అయినప్పటికీ, బెట్ట సమయంలో / వేసవి సాగులో 2–3 తేలికపాటి తడులు ఇవ్వాలి, పంట పిలకలు వేసే దశలో (విత్తిన 30–35 రోజుల తరువాత) గింజ గట్టిపడే దశలో (విత్తిన 55–60 రోజులలో) నీటి తడి ఇచ్చినప్పుడు అధిక దిగుబడులు సాధించవచ్చు.

**సస్యరక్షణ :** కాండం తొలుచు పురుగు : ఈ పురుగు కాండాన్ని తొలచటం వలన మొక్కలు సరిగా ఎదగక చనిపోతాయి. దీని నివారణకు కార్బోఫ్యూరాన్ 3 జి గుళికలు ఎకరానికి 8 కిలోలు చొప్పున నీటి తడి ముందు వేసినచో మంచి ఫలితం ఉంటుంది. లేదా థయోడికార్బ్ 1 గ్రా. లేదా క్లోరాంట్రినిలిప్రోల్ 18.5% ఎస్.సి. 0.3 మి.లీ. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

**ఆర్మీ వార్మ్ :** దీని లద్దె పురుగులు మొక్కలు పెరిగే దశలో ఆకులను, వెన్నులను కొరికి తినివేస్తాయి. దీని నివారణకు ఇమామెక్టిన్ బెంజోయేట్ 5% ఎస్.జి. 0.4 గ్రా. లేదా స్పైనోసాడ్ 45% ఎస్.సి. 0.3 మి.లీ. లేదా క్లోరాంట్రినిలిప్రోల్ 18.5% ఎస్.సి. 0.3 మి.లీ. లేదా సైనిటోరమ్ 11.7% ఎస్.సి. 0.5 మి.లీ. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

**తుప్పు తెగులు :** ఈ తెగులు ఒక రకమైన శిలీంధ్రం వలన కలుగుతుంది. ఆకుల రెండు వైపులా గోధుమ రంగు కలిగిన చిన్న, చిన్న ఉబ్బెత్తు మచ్చలు ఏర్పడతాయి. ఈ మచ్చలు ఆకుతొడిమ మరియు కాండం మీద కూడా ఏర్పడతాయి. ఈ మచ్చలు ఎక్కువైన ఎడల ఆకులు ఎండిపోతాయి. దీని నివారణకు లీటరు నీటికి 2.5 గ్రా. మాంకోజెట్ కలిపి పైరు పై తెగులు కనిపించిన వెంటనే పిచికారి చేయాలి.

**అగ్గి తెగులు :** ఎదిగిన మొక్కల ఆకులపై నూలు కండె ఆకారంలో మచ్చలు ఏర్పడతాయి, ఇవి ఆకులు అంతటా వ్యాపించి ఆకులు ఎండి రాలిపోతాయి. కంకి కాడపై మచ్చలు ఏర్పడినప్పుడు కాడ విరిగి, కంకిలో తాలు గింజలు ఏర్పడతాయి. దీని నివారణకు కాప్టాన్ లేక థైరామ్ (3 గ్రా./ కిలో విత్తనాలకు) కలిపి విత్తనశుద్ధి చేయాలి లీటరు. నీటికి కార్బెండిజమ్ 1 గ్రా. లేదా ట్రైసైక్లోజోల్ 0.6 గ్రా./లీటరు లేదా మాంకోజెబ్ 2.5 గ్రా. ఒక లీటరు నీటికి కలిపి వారం రోజుల వ్యవధిలో 2 సార్లు పిచికారి చేయాలి.

**వెర్రికంకి తెగులు :** తేమతో కూడిన వాతావరణంలో ఆకుల అడుగువైపున బూజులాంటి శిలీంధ్రం పెరుగుదల కనిపిస్తుంది. అట్టి ఆకులు ఎండి పీలికలుగా కనిపిస్తాయి. మొవ్వులోని ఆకులు సరిగా విచ్చుకోవు. మొక్క నుండి బయటకు వచ్చిన కంకులు గింజల ప్రదేశంలో ఆకుపచ్చని ఆకుల మాదిరిగా మారి కనిపిస్తాయి. దీని నివారణకు 3 గ్రా. థైరామ్ లేదా 3 గ్రా. కాప్టాన్ లేదా 3 గ్రా. మెటలాక్సిల్ కిలో విత్తనానికి కలిపి విత్తనశుద్ధి చేయాలి. మెటలాక్సిల్ 1 గ్రా. లేదా మాంకోజెబ్ 2.5 గ్రా. లీటరు నీటికి కలిపి పంటపై పిచికారి చేయాలి.

**పంట కోత, నూర్పిడి మరియు నిల్వ చేయటం :** పంట కోతకు వచ్చినప్పుడు కంకులలోని గింజ క్రింది భాగమును గమనించినట్లయితే ఒక చిన్న చుక్క కనిపిస్తుంది. మొక్కలలోని అధిక భాగం ఆకులు పసుపు వర్ణంలోకి మారి ఎండిపోయినట్లు కనిపిస్తుంది. కంకులను కోసి వేసిన ఒక వారం తర్వాత ఎండు మొక్కలను లేదా కట్టెను కోసి కుప్ప వేసుకొని పశుగ్రాసంగా వాడుకోవచ్చు. పంట కోసిన తర్వాత కొర్ర కంకులను 4–5 రోజులు ఆరబెట్టి గింజలను కంకుల నుంచి నూర్పిడి చేసే యంత్రం ద్వారా లేదా కర్రలతో కొట్టి గాని లేదా పశువులు/ ట్రాక్టరు నడపడం ద్వారా గాని గింజలను వేరే చేస్తారు. తర్వాత తూర్పార పట్టి గింజలను, పొట్టు, దుమ్ము, మట్టి వంటివి లేకుండా శుభ్రపరచాలి. ఈవిధంగా వచ్చిన ధాన్యం దీర్ఘకాలికంగా (6 నెలలు పైగా) నిల్వ చేసుకోవాలంటే గింజలోని తేమను 13–14 శాతం వచ్చే వరకు ఎండబెట్టిన తర్వాత గోనె సంచులలో నిల్వ చేసుకోవాలి.

# వర్షాభావ పరిస్థితుల్లో వివిధ పంటల్లో చేపట్టవలసిన మేల్కైన యాజమాన్య పద్దతులు.!



తెలంగాణలో ఆగస్టులో దాదాపుగా అన్ని జిల్లాల్లో సాధారణ వర్షపాతంలో 50 శాతం పైగా లోటు వర్షపాతం నమోదయ్యింది. కావున ప్రస్తుతం వర్షాభావ పరిస్థితులు ఏర్పడ్డాయి. ప్రస్తుతం రాష్ట్రంలో బెట్ట, పొడి వాతావరణ పరిస్థితులు ఏర్పడడం వల్ల వివిధ పంటల్లో చీడ పీడలు మరియు తెగుళ్ళు ఆశించే అవకాశం ఉంది అదే విధంగా పూత, కాత దశలో ఉన్న పత్తి, మొక్కజొన్న మరియు శాఖీయ పెరుగుదశలో ఉన్న ఇతర వ్యవసాయ పంటల దిగుబడులపై కూడా ప్రభావం చూపే అవకాశం ఉన్నందున రైతులు కొన్ని మెళకువలు పాటించాలి.

**రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు :** మంచి దిగుబడులు రావడానికి పూత మరియు కాత దశలు కీలకం కావున పూత దశలో ఉన్న ప్రత్తి మరియు మొక్కజొన్నపంటలకి నీటి వసతి ఉన్న రైతులు నీటిని పొదుపుగా వాడుకుంటూ బిందు సేద్య పద్ధతిలోగాని, తుంపర సేద్య పద్ధతిలోగాని నీటి తడులు ఇవ్వాలి.. సాధారణ పద్ధతిలో కాలువల ద్వారా నీటి తడులు ఇచ్చే రైతులు చాలు విడిచి చాళ్ళలో నీటి తడులు ఇచ్చినట్లయితే కొంతవరకు నీటిని పొదుపు చేయడంతో పాటు అధిక విస్తీర్ణంలో పంటకి నీటి తడులు ఇవ్వడానికి అవకాశం కలుగుతుంది.. మొక్కజొన్న పంట నీటి ఎద్దడిని తట్టుకోదు కావున నీటి వసతి లేని రైతులు పంట దెబ్బతినకుండా పంటపై పైపాటుగా లీటరు నీటికి 10.0 శాతం డైఅమ్మోనియం ఫాస్ఫేట్‌ని 15 రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారి చేయాలి.. బెట్ట పరిస్థితుల్లో ముఖ్యంగా పత్తి పంటలో రసంపీల్చు పురుగుల్కైన తెల్లదోమ, తామర పురుగులు, పేనుబంక ఉధృతి అధికమయ్యే అవకాశం ఉంటుంది. కావున రైతులు ఉధృతిని బట్టి లీటరు నీటికి 0.2 శాతం ఎసిటామిప్రిడ్ లేదా 2.0 శాతం పిప్రోనిల్ లేదా 0.3 శాతం ఫ్లోనికామైడ్ వంటి మందులని మార్చి, మార్చి 10 రోజుల వ్యవధిలో పిచికారి చేయాలి.. బెట్ట పరిస్థితుల్లో కాత దశలో ఉన్న పత్తి పంటలో గులాబీ రంగు పురుగు ఆశించడం వల్ల గుడ్డి పూలు ఏర్పడడం, కాయను ఆశిస్తే పత్తి నాణ్యత తగ్గే అవకాశం ఉంది కావున రైతులు పురుగు నష్ట పరిమితి దాటిన వెంటనే 5% వేప గింజల కాషాయం లేదా లీటరు నీటికి 5.0 శాతం వేపనూనెను (1500 పిపియం) పిచికారి చేయాలి. తరువాత పైపాటుగా లీటరు నీటికి 2.0 శాతం క్వినాల్ ఫాస్ లేదా 2.0 శాతం ప్రొఫెనోపాస్ లేదా 1.5 శాతం థయోడికార్బ్ లేదా 0.4 శాతం ఇమామెక్టిన్ బెంజోయెట్ మందుని పిచికారి చేయాలి.. బెట్ట వాతావరణ పరిస్థితుల్లో వరి పంటలో పచ్చదోమ మరియు ఆకుముడుత ఆశించే అవకాశం ఉంది కావున పచ్చదోమ నివారణకి లీటరు నీటికి 0.4 శాతం డైఫ్యూరాన్ లేదా 1.6 శాతం బ్యూప్రోజిన్ మందును మరియు ఆకుముడుత నివారణకి లీటరు నీటికి 2.0 శాతం కార్టాప్ హైడ్రాక్లోరైడ్ మందుని పిచికారి చేయాలి..

# గరుడ పురాణంలో దానధర్మాల విశేషాలు..



హిందూ మతంతో పాటు ఏ మతంలో అయినా దాన ధర్మాలు చేయడం చేయడం అనేది ఒక పుణ్య కార్యంగా పరిగణించబడుతుంది. ఎవరైతే తమ సామర్థ్యం మేరకు నిరుపేదలకు, నిస్సహాయులకు దానధర్మాలు చేస్తారో.. వారికి మరణానంతరం కూడా ఎంతో పుణ్య ఫలం లభిస్తుందని గరుడ పురాణంలో వివరించబడింది. ఈ సందర్భంగా గరుడ పురాణం ప్రకారం, దానధర్మాల ప్రాముఖ్యత ఏమిటి, గరుడ పురాణం ప్రకారం ఎవరికి దానం చేయాలి.. దాన ధర్మాలు చేయడం వల్ల ఎలాంటి ప్రయోజనాలు కలగనున్నాయనే ఆసక్తికరమైన విశేషాలను ఇప్పుడు తెలుసుకుందాం...

దానధర్మాలు చేయడం వల్ల పుణ్యఫలాలు పెరుగుతాయని, ఈ జన్మలోనే కాకుండా వచ్చే జన్మలోనూ మంచి ఫలాలు వస్తాయని నమ్ముతారు. గరుడ పురాణంలోని ఆచార కాండలో, నీతిసార అధ్యాయంలో, సంతోషకరమైన, సంపన్నమైన జీవితం కోసం ఏమి చేయాలనే వివరాలు ప్రస్తావించబడ్డాయి. అందులో ముఖ్యమైన విషయం దానధర్మాలు. వీటిని ఎవరైతే తమ జీవితంలో అలవర్చుకుంటారో వారికి ధనానికి అస్సలు లోటుండదని గరుడ పురాణంలో వివరించబడింది.

దానధర్మాల ప్రాముఖ్యత..

గరుడ పురాణం ప్రకారం, పేదవారు ఎప్పటికీ దాన ధర్మాలు చేయకూడదు. పేదవారిగా ఉన్నప్పుడు దానం చేయడం వల్ల మరింత పేదలుగా మారొచ్చు. కాబట్టి పేరు ప్రతిష్టల కోసం దానధర్మాలు చేయడం మానుకోండి. అయితే ఎవరు దానం చేయాలంటే.. ఒక వ్యక్తి తాను సంపాదించిన సొమ్ము లేదా ఆస్తిలో పదో వంతు అంటే పది శాతం వరకు దానం చేయాలని శాస్త్రాల్లో వివరించబడింది. ఎవరికైతే అవసరం ఉంటుందో వారికే దానం చేయాలి. అప్పుడే మీరు చేసిన దానానికి తగిన ఫలితాలు లభిస్తాయి.

డబ్బులు ఎక్కువగా ఉండే వారు..

ఎవరి దగ్గర అయితే ఎక్కువ డబ్బులు ఉంటాయో వారు కచ్చితంగా పేదలకు సహాయం చేయాలి. దీని వల్ల మీకు ప్రయోజనం చేకూరుతుంది. అలాగే తల్లిదండ్రులు తమ బిడ్డలకు ఎల్లప్పుడూ మంచి మర్యాదల గురించి నేర్పించి, వారిని సంస్కారవంతులుగా తయారు చేయాలి. ఇలా చేయని వారి తల్లిదండ్రులకు సమాజంలో అవమానాలు ఎదురవుతాయి.

స్వప్రయోజనాల కోసం దోపిడీలు చేయకండి..

మీ స్వలాభం కోసం ఎవరికీ చెడు చేయకూడదు. ఎవరి దగ్గర దోపిడీ చేయడం వంటివి చేయకండి. ఒకవేళ ఇలా చేస్తే మీరు కఠినమైన శిక్షను ఎదుర్కోవాల్సి వస్తుంది. అలాగే ఇతరులను మీ స్వప్రయోజనాల కోసం వాడుకున్నప్పుడు కూడా మీరు తాత్కాలికంగా సంతోషపడినప్పటికీ, దాని వల్ల మీకు తర్వాత కఠినమైన శిక్షలు అమలవుతాయి.

అన్యాయం, మోసం చేసే వ్యక్తులకు ఎప్పటికీ దాన ధర్మాలు చేయకండి. అలాంటి వ్యక్తులకు ఎంత వీలైతే అంత దూరంగా ఉండాలి. అయితే ఎల్లప్పుడూ మంచి లేదా నీతి నిజాయితీగా ఉండే వ్యక్తులతో కలిసి ఉండాలి. వీరి వల్ల సమాజంలో మీకు గౌరవం, ప్రతిష్ట లభిస్తుంది.

# హనుమాన్ చాలీసా పఠించడం వల్ల ఎన్ని ప్రయోజనాలో తెలుసా...



హిందూ మత విశ్వాసాల ప్రకారం, హనుమంతుడిని కలియుగ ప్రత్యక్ష దైవంగా పరిగణిస్తారు. ఆంజనేయుడి దర్శనంతో తమ జీవితంలోని కష్టాలన్నీ తొలగిపోతాయని నమ్ముతారు. 2023 హిందూ పురాణాల ప్రకారం, ఆంజనేయ స్వామికి ఎంతో విశిష్టత ఉంది. చిరంజీవి అయిన మారుతీ నేటికీ భూమి తిరుగుతున్నాడని చాలా మంది నమ్మకం. ఆంజనేయుడిని ఆరాధించడం వల్ల ఇంట్లో సంతోషం, ఆనందం, సంపద, సానుకూల శక్తి పెరుగుతాయని నమ్ముతారు. ఇదిలా ఉండగా.. శ్రీరాముడికి భక్తుడైన ఆంజనేయ స్వామిని ప్రసన్నం చేసుకుంటే శ్రీరాముని ప్రత్యేక అనుగ్రహం లభిస్తుంది. అంతేకాదు హనుమాన్ చాలీసా పఠించడం వల్ల మన జీవితంలో ఎదురయ్యే ప్రతి సమస్యకు పరిష్కారం లభిస్తుంది. ఈ నేపథ్యంలో హనుమాన్ జయంతి రోజున హనుమంతుడిని పూజించి.. హనుమాన్ చాలీసా పఠించడం వల్ల ఎలాంటి ప్రయోజనాలు కలుగుతాయనే ఆసక్తికరమైన విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం... హనుమంతుడు శ్రీరామునికి గొప్ప భక్తుడు. హనుమ భక్తికి మెచ్చి శ్రీరాముడు ప్రసన్నుడయ్యేవాడని పురాణాల్లో వివరించబడింది. ఎక్కడై శ్రీరామ కీర్తనలు, రామ కథలు, రాముని పాటలు వస్తాయో.. అక్కడ ఆంజనేయస్వామి ఏదో ఒక రూపంలో వస్తారని, భక్తుల సమస్యలన్నింటినీ పరిష్కరిస్తారని చాలా మంది నమ్ముతారు. అలాగే మంగళవారం నాడు రావి ఆకులపై బెల్లం నూనెతో కలిపిన మిశ్రమాన్ని తీసుకుని, ఆ ఆకులపై రాముని పేరు రాసి ఆంజనేయుడికి నైవేద్యంగా పెడితే కష్టాల నుంచి విముక్తి లభిస్తుంది.

వాస్తు ప్రకారం, ఇంట్లో హనుమాన్ ఫోటో పెట్టాలనుకుంటే.. ఈ విషయాలు గుర్తుంచుకోండి...!

దుష్ట శక్తుల ప్రభావం తొలగిపోయేందుకు..

జయ హనుమాన జ్ఞానగుణసాగర
జయ కపీశ తిహుం లోక ఉజాగర..
రామదూత అతులితబలధామ
అంజనీ పుత్ర పవనసుతనామా..

ఈ శ్లోకాన్ని హనుమాన్ జయంతి రోజున ఒక్కసారి పఠిస్తే చాలు దుష్ట శక్తుల నుంచి విముక్తి లభిస్తుందని.. అంతేకాదు కొండంత ధైర్యం వస్తుందని పండితులు చెబుతారు. ఈ శ్లోకాలన్నీ పరమ పవిత్రమైన హనుమాన్ చాలీసాలో ఉన్నాయి.

**మంగళ, శనివారాల్లో..**

ఆంజనేయ స్వామికి సింధూరం అంటే ఎంతో ఇష్టం. తనకు ఎంతో ప్రీతికరమైన మంగళవారం, శనివారాల్లో పచ్చిమిర్చి సమర్పించడం వల్ల శుభప్రదంగా పరిగణించబడుతుంది. అంతేకాకుండా, హనుమంతునికి శనగలను సమర్పించడం ద్వారా అన్ని రకాల ప్రతికూల శక్తుల నుంచి విముక్తి లభిస్తుంది. హనుమాన్ చాలీసాను ప్రతిరోజూ పఠించడం వల్ల వ్యక్తి జీవితంలోని కష్టాలన్నీ తొలగిపోతాయని, వారి జీవితంలో ఎలాంటి సమస్యా ఉండదని చాలా మంది నమ్ముతారు.

హనుమాన్ చాలీసా పఠించే వ్యక్తికి బలం, తెలివి, మేధస్సు పెరుగుతుంది.. అదే విధంగా అన్ని రకాల దుఃఖాలన్నీ దూరమవుతాయి. హనుమంతుడిని సానుకూలతకు చిహ్నంగా పరిగణిస్తారు. వాయుపుత్రుడైన హనుమంతుడిని భక్తి శ్రద్ధలతో పూజించడం వల్ల అన్ని రకాల వ్యాధుల నుంచి విముక్తి లభిస్తుందని, ఎల్లప్పుడూ ఆరోగ్యంగా ఉంటారని, ఆంజనేయుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయని చాలా మంది నమ్ముతారు.

# రాశిఫలాలు




**మేషం**
ఒక ముఖ్యమైన పని పూర్తికావడంతో మిక్కిలి ఆనందిస్తారు. కీర్తి, ప్రతిష్ఠలు పొందుతారు. ప్రయత్నకార్యాల్లో దిగ్విజయాన్ని పొందుతారు. ఆకస్మిక ధనలాభం ఉంటుంది. కుటుంబం అంతా సంతోషంగా కాలక్షేపం చేస్తారు. శాశ్వత పనులకు శ్రీకారం చుడతారు.

**వృషభం**
గౌరవ మర్యాదలకు లోపం ఉండదు. అనవసర వ్యయ ప్రయప్రయాసలు ఉంటాయి. వృధా ప్రయాణాలు ఎక్కువ చేస్తారు. మానసిక ఆందోళనతోనే కాలం గడుపవలసి వస్తుంది. బంధు మిత్రులతో వైరం ఏర్పడకుండా జాగ్రత్త వహించాలి. శారీరకంగా బలహీనులవుతారు. విందులు, వినోదాల్లో పాల్గొంటారు.

**మిథునం**
కళాకారులు, మీడియా రంగాల వారికి మంచి అవకాశాలు లభిస్తాయి. దేహాలంకరణకు ఎక్కువ ప్రాధాన్యమిస్తారు. కుటుంబ సౌఖ్యం సంపూర్ణంగా ఉంటుంది. బంధు, మిత్రులను కలుస్తారు. పేరు, ప్రతిష్ఠలు సంపాదిస్తారు. నూతన వస్తు, వస్త్ర, ఆభరణాలను పొందుతారు.

**కర్కాటకం**
అద్భుతమైన అవకాశాలను పొందుతారు. శుభకార్య ప్రయత్నాలు సులభంగా నెరవేరుతాయి. ముఖ్యమైన శుభవార్తలు వింటారు. ఆత్మీయుల సహాయ, సహకారాలు సంపూర్ణంగా లభిస్తాయి. అనుకోకుండా డబ్బు చేతికందుతుంది. నూతన వస్తు, ఆభరణాలు సేకరిస్తారు.

**సింహం**
స్థిరాస్తులకు సంబంధించిన సమస్యలు పరిష్కరింపబడతాయి. నూతన గృహకార్యాలపై శ్రద్ధవహిస్తారు. ఆకస్మిక ధనలాభంతో ఆనందిస్తారు. బంధు, మిత్రులతో కలిసి విందు, వినోదాల్లో పాల్గొంటారు. దైవదర్శనం చేసుకుంటారు. భక్తిశ్రద్ధలు అధికమవుతాయి.

**కన్య**
కుటుంబ పరిస్థితులు సంతృప్తికరంగా ఉంటాయి. ఆకస్మిక ధనలాభంతో రుణబాధలు తొలగిపోతాయి. సమాజంలో మంచిపేరు సంపాదిస్తారు. ఇతరులు మిమ్మల్ని ఆదర్శంగా తీసుకోవడానికి కృషిచేస్తారు. స్త్రీలు, బంధు, మిత్రులను కలుస్తారు.

**తుల**
నూతన కార్యాలు ఆలస్యంగా ప్రారంభిస్తారు. అల్పభోజనం వల్ల అనారోగ్యాన్ని పొందుతారు. ఏదో ఒక విషయం మిమ్మల్ని మనస్తాపానికి గురిచేస్తుంది. వీలైనంతవరకు అసత్యానికి దూరంగా ఉండటం మంచిది. అనవసర భయాందోళనలకు లోనవుతారు.

**వృశ్చికం**
మిక్కిలి ధైర్య, సాహసాలు కలిగి ఉంటారు. సూక్ష్మబుద్ధితో విజయాన్ని సాధిస్తారు. మీ పరాక్రమాన్ని ఇతరులు గుర్తిస్తారు. శతృబాధలు తొలగిపోతాయి. శుభకార్య ప్రయత్నాలు సులభంగా నెరవేర్చుకుంటారు. ముఖ్యమైన వ్యక్తులను కలుస్తారు. ఆకస్మిక లాభాలు ఉంటాయి.

**ధనుస్సు**
విదేశయాన ప్రయత్నాలకు అనుకూలంగా ఉంటుంది. ప్రయాణాలు ఎక్కువగా చేస్తారు. మెలకువగా ఉండటం అవసరం. స్థానచలనం ఏర్పడే అవకాశాలు ఉంటాయి. రుణలాభం పొందుతారు. ప్రయత్నకార్యాలకు ఆటంకాలు ఉంటాయి.

**మకరం**
కుటుంబకలహాలు దూరమవుతాయి. ప్రయత్నకార్యాలకు ఆటంకాలు ఎదురవుతాయి. వృధా ప్రయాణాల వల్ల అలసట చెందుతారు. చెడు పనులకు దూరంగా ఉండటం మంచిది. అందరితో స్నేహంగా ఉండటానికి ప్రయత్నించాలి. ఆర్థిక ఇబ్బందులు స్వల్పంగా ఉంటాయి.

**కుంభం**
ఆర్థిక ఇబ్బందులు ఉండవు. నూతన వస్తు, ఆభరణాలు ఖరీదు చేస్తారు. స్నేహితులను కలుస్తారు. ఇతరులకు మంచి సలహాలు, సూచనలిస్తారు. సంఘంలో గౌరవం పెరుగుతుంది. ధైర్యసాహసాలతో కొన్ని పనులు పూర్తిచేస్తారు. శుభవార్తలు వింటారు.

**మీనం**
ప్రయత్నకార్యాలన్నీ సంపూర్ణంగా ఫలిస్తాయి. ఆకస్మిక ధనలాభం ఏర్పడుతుంది. విందులు, వినోదాల్లో పాల్గొంటారు. పిల్లలకు సంతోషాన్ని కలుగజేస్తారు. కళాత్మక వస్తువులను సేకరిస్తారు. బంధు, మిత్రులను కలుస్తారు. కొత్త కార్యాలకు చక్కని రూపకల్పన చేస్తారు.

# రాముడు నడయాడిన 'రామతీర్థం'

**భక్తుల కొంగు బంగారంగా.. మెట్ట ప్రాంత ఆరాధ్య దైవంగా.. పతిభక్తికి ప్రతిరూపంగా.. కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లిగా.. అంటరానితనం నిర్మూలనకర్తగా.. వలస వాసుల వరాల తల్లిగా విరాజిల్లుతున్న నర్రవాడ వెంగమాంబ పేరంటాలు బ్రహ్మోత్సవాలు ఈ నెల 23 నుంచి 27 వరకు జరగనున్నాయి. ఏటా జ్యేష్ఠ మాసంలో వచ్చే పౌర్ణమి దాటిన మొదటి ఆదివారం నుంచి గురువారం వరకు ఐదు రోజుల పాటు ఘనంగా జరుగుతాయి. ఉత్సవాలకు రాష్ట్రంలోని వివిధ జిల్లాలతో పాటు ఇతర రాష్ట్రాలకు వలస వెళ్లిన వారు హాజరవుతారు. లక్షలాది మంది భక్తులు హాజరయ్యే అవకాశం ఉన్న నేపథ్యంలో దేవదాయ శాఖ అధికారులు అందుకు తగిన ఏర్పాట్లు చేస్తున్నారు.**



వెంగమాంబ చరిత్ర దుత్తలూరు మండలం నర్రవాడ పంచాయతీ మజరా గ్రామమైన వడ్డిపాళెం వాస్తవ్యులైన పచ్చవ వెంగమనాయుడు, సాయమ్మ దంపతులకు కుల దైవమైన రేణుకాదేవి అనుగ్రహంతో వెంగమాంబ జన్మించింది. వెంగమాంబకు చిన్నతనం నుంచే ఆధ్యాత్మిక చింతన ఉండేది. వెంగమాంబకు నర్రవాడకు చెందిన వేమూరి గురవయ్యతో తల్లిదండ్రులు వివాహం జరిపించారు. వివాహానంతరం భర్తకు అనుకూలంగా ఉంటూ ఆదర్శ దంపతులుగా ఉండేవారు. కులవివక్షకు వ్యతిరేకంగా పోరాడేవారు. అభాగ్యులను ఆదుకుంటూ ఆదర్శ గ ృహిణిగా నిలిచారు. అగ్రవర్ణాలు దళితులను మంచినీటి బావుల వద్దకు రాకూడదనే సమయంలో ఈమె నీటిని చేది దళితులకు అందించేవారు. వారి కోసం బావిని కూడా తవ్వారు.

ఇప్పటికీ ఆ బావిని వేమూరి వారి బావిగా పిలుస్తున్నారు. ఒక రోజు ఆమె భర్త గురవయ్యనాయుడు పశువులను మేపేందుకు గ్రామ సమీపంలోని అడవికి వెళ్లారు. దీన్నే దొడ్డకొండ అంటారు. అదే సమయాన వెంగమాంబ స్నేహితులతో కలిసి గడ్డికోసం అడవికి వెళ్లారు. ఇంతలో అకస్మాత్తుగా దొంగలు వచ్చి వెంగమాంబ, స్నేహితులను అటకాయించారు. దీంతో బిగ్గరగా కేకలు వేశారు. అడవిలో ఉన్న గురవయ్య ఒక్క ఉదుటున అక్కడికి చేరుకుని దొంగలతో తలపడ్డారు. దొంగలందర్నీ హతమార్చగా ఒక దొంగ చాటుగా ఈటెతో గురవయ్య గుండెకు విసిరాడు. దీంతో గురవయ్యకు తీవ్రగాయమై రక్తస్రావమై స్పృహ కోల్పోయారు. మూడు రోజుల పాటు భార్య వెంగమాంబ, గ్రామస్తులు ఎన్ని సపర్యలు చేసినా స్పృహలోకి రాలేదు. దీంతో వెంగమాంబ తన భర్త మరణించకముందే ముత్తయిదువుగా అగ్నిగుండ ప్రవేశం చేయాలని నిర్ణయించుకొని తల్లిదండ్రులు, గ్రామస్తులను ఒప్పించారు. నర్రవాడ గ్రామంలోని మధ్యభాగాన అందరూ చూస్తుండగానే అగ్నిగుండ ప్రవేశం చేశారు. ఆమె అగ్నిగుండ ప్రవేశం చేసిన తెల్లవారి అక్కడ వెంగమాంబ మంగళసూత్రాలు, పైటకొంగు కాలకుండా గ్రామస్తులకు కనిపించాయి. అనంతరం వెంగమాంబ తన స్నేహితురాలైన తుమ్మల పెదవెంగమ్మ, వెంగమాంబ బావగారైన ముసలయ్యనాయుడికి కల్లో కనిపించి తనకో దేవాలయాన్ని నిర్మించాలని కోరారు. అనంతరం వెంగమాంబకు దేవాలయాన్ని నిర్మించారు. అప్పటి నుంచి ఏటా అమ్మవారి బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి.

**అమ్మ పెట్టుబడితో వ్యాపారంలో అధిక ఆదాయాలు**

వెంగమాంబ పేరంటాలు దేవస్థానం తరఫున అమ్మవారి నగదును భక్తులకు అందజేస్తారు. భక్తులు రూ.100 చెల్లిస్తే అమ్మవారి నగదును చిల్లర రూపంలో రూ.80 అందజేస్తారు. ఈ నగదును వ్యాపార పెట్టుబడిలో కలపగా అధిక ఆదాయాలు వస్తాయనేది భక్తుల నమ్మకం. ఈ విధంగా అధిక ఆదాయాలు పొందిన భక్తులు అమ్మవారి దేవస్థాన ఆభివ ృద్ధికి తమ వంతు కానుకలను అందిస్తున్నారు. అమ్మవారి పేరుతో పలు జిల్లాలు, రాష్ట్రాల్లో వ్యాపార సంస్థలు, హొటళ్లు నడుస్తున్నాయి.

**దేవస్థానానికి చేరుకునేదిలా..**

దుత్తలూరు మండలం నర్రవాడలో దేవస్థానం ఉంది. ఇక్కడికి చేరుకోవాలంటే నెల్లూరు నుంచి దుత్తలూరు మీదుగా పామూరు వెళ్లే మార్గంలో నర్రవాడలో దిగాలి. ఒంగోలు నుంచి కందుకూరు మీదుగా దుత్తలూరు వెళ్లే మార్గాన, కడప నుంచి బద్వేలు, ఉదయగిరి, దుత్తలూరు మీదుగా పామూరు వెళ్లే మార్గాన, పోరుమామిళ్ల నుంచి సీతారామపురం, ఉదయగిరి, దుత్తలూరు మీదుగా పామూరు మార్గాన నర్రవాడకు చేరుకోవాలి.

**బ్రహ్మోత్సవాల కార్యక్రమాలు**

ఐదు రోజుల పాటు జరిగే అమ్మవారి బ్రహ్మోత్సవాలు ఈ నెల 23న నిలుపు కార్యక్రమంతో ప్రారంభంకానున్నాయి. అదే రోజున సంతానం లేని మహిళలు అమ్మవారి ముందు వరపడతారు. 24న వెంగమాంబ, గురవయ్య రథోత్సవం, సంతానం లేనివారు వరపడతారు.

25న రథోత్సవం, 26న ఉదయం వెంగమాంబ, గురవయ్య కల్యాణోత్సవం, పసుపు, కుంకుమ ఉత్స వం, రాత్రికి ప్రదానోత్సవం, వివిధ సాంస్క ృతిక కార్యక్రమాలు జరుగుతాయి. ఉత్సవాల్లో చివరి రోజైన 27న పొంగళ్లు, ఎడ్ల బండలాగుడు పందేలు, తదితర కార్యక్రమాలు జరగనున్నాయి. ఈ సారి బ్రహ్మోత్సవాలు జరిగే అన్ని రోజుల్లో అన్నదా న, ప్రత్యేక సాంస్క ృతిక కార్యక్రమాలను నిర్వహించనున్నారు.

# అప్పుడు టమాటలు పండిస్తే కూలీ డబ్బులు కూడా రాలేదు.. ఇప్పుడు కోటీశ్వరులు అవుతున్న టమాట రైతులు

**కూరగాయలు సాగు చేసే రైతులకు ఎప్పుడు చూసినా ధరలు లేక అరకొర ఆదాయం వచ్చేది. గతంలో రూపాయికి కిలో టమాటలు విక్రయించిన సందర్భాలు అనేకం ఉన్నాయి. కొన్నిసార్లు కూలి డబ్బులు కూడా రాకపోతే.. రోడ్లపై పారబోసిన సంఘటనలు ఎన్నో జరిగాయి. అలాంటిది ఈసారి టమాటలకు మంచి ధర రావడంతో ఓ రైతు కోటీశ్వరుడు కాబోతున్నాడు. వికారాబాద్ జిల్లా పరిగి మండలం సయ్యద్‌పల్లి గ్రామానికి చెందిన ఏ నర్సింహారెడ్డి స్వంత పొలం 4 ఎకరాలు, దోమ మండలం పాలేపల్లిలో 6 ఎకరాలు కౌలుకు తీసుకొని ఏటా కూరగాయలు సాగు చేస్తారు. ఈసారి కూడా 10 ఎకరాలలో టమాట పంట సాగు చేశాడు.**

మల్చింగ్ విధానంతోపాటు డ్రిప్ సిస్టమ్‌లో పంట సాగు చేయడంతో మంచి దిగుబడి వచ్చింది. నెల రోజుల నుంచి టమాట పంట చేతికి అందడంతోపాటు క్రమంగా ధర పెరగడం వల్ల రైతు నర్సింహారెడ్డి పంట పండింది. ఇప్పటివరకు సుమారు 2,500 పైచిలుకు బాక్సుల టమాటాలు విక్రయించానని, ప్రస్తుతం ఒక బాక్సు టమాట ధర రూ.2,000 నుంచి రూ.2,500 వరకు పలుకుతున్నదని రైతు తెలిపాడు. ఇలా టమాటాల విక్రయం ద్వారా సుమారు రూ.30 లక్షలు పైగానే ఆదాయం వచ్చినట్టు నర్సింహారెడ్డి పేర్కొంటున్నాడు. ఇప్పటికి 30 శాతం పంటను విక్రయించగా 70 శాతం పంట పొలంలోనే ఉన్నది. మరో నెల రోజులలో మిగతా పంటను సైతం విక్రయించనున్నట్టు తెలిపాడు. టమాటా ధర ఇలాగే కొనసాగితే.. పంట పూర్తయ్యే వరకు రైతు నర్సింహారెడ్డికి సుమారు కోటి రూపాయల వరకు ఆదాయం వచ్చే అవకాశం ఉన్నది. ఉత్తమ రైతుగా ఎంపికైన నర్సింహారెడ్డిని రాజేంద్రనగర్ వ్యవసాయ యూనివర్సిటీలో జరిగిన సమావేశంలో సీఎం కేసీఆర్ అభినందించారు.

**పంట దిగుబడి, మంచి ధరతో ఆదాయం**



ఏటా నా పొలంలో కూరగాయలు సాగు చేస్తాను. ఈసారి 10 ఎకరాలలో టమాట సాగు చేయగా చక్కటి దిగుబడి, మంచి ధర రావడంతో ఆదాయం పెరిగింది. ఇప్పటికే సుమారు 2,500 పైగా బాక్సుల టమాటలు విక్రయించాను. సుమారు రూ.30 లక్షల ఆదాయం వచ్చింది. 70 శాతం పంట చేతికి అందాల్సి ఉన్నది. ధరలు ఇలాగే కొనసాగితే టమాటల విక్రయం ద్వారా చక్కటి ఆదాయం వస్తుంది.

# ఆస్టర్ పూలకు మంచి డిమాండ్.!





బొకేలు, ఫంక్షన్లలో డెకరేషన్ కోసం ఉపయోగిస్తున్న సువాసనలు వెదజల్లే పూలకు ప్రస్తుతం మంచి డిమాండ్ ఉంది. ఒకప్పుడు కేవలం లిల్లీ, గులాబీ పూలను మాత్రమే డెకరేషన్లో వాడేవారు. ప్రస్తుతం అందంతో పాటు సువాసనలు వెదజల్లుతూ అందరినీ ఆకట్టుకుంటున్న పూలు జాబితాలోకి ఆస్టర్ పూలు కూడా వచ్చి చేరాయి. మార్కెట్లో ప్రస్తుతం వీటికి మంచి డిమాండ్ ఉండటంతో రైతులు ఆరు బయట, పాలీ, గ్రీన్ హౌజ్ లు ఏర్పాటు చేసి సాగు చేసేందుకు ముందుకు వస్తున్నారు. సాధారణంగా చల్లని వాతావరణంలో మాత్రమే పండే ఈ పంట తెలుగు రాష్ట్రాల్లో కూడా సాగు చేస్తూ లాభాలు అర్జిస్తున్న రైతులు ఎందరో ఉన్నారు. ఈ మొక్క వేర్లు కూడా నేలపైనే ఉంటాయి. కాబట్టి.. నీటి ఎద్దడిని, అధిక వర్షాలను తట్టుకోలేదు. అయినప్పటికీ కొంతవరకు ఉష్ణోగ్రతను తట్టుకొని దిగుబడినిస్తుంది. ఈ పంట సాగు చేస్తున్న నేల ఎప్పటికీ తేమగా ఉండేటట్లు చర్యలు తీసుకోవాలి. ఈ మొక్క రకం ఆధారంగా నాటిన 70-80 రోజులకే దిగుబడి మొదలవుతుంది.అధిక ఉష్ణోగ్రతను కొంత వరకు తట్టుకుంటుంది. నీటి సౌకర్యం ఉంటే వేసవిలో కూడా సాగు చేయవచ్చు. ఆస్టర్లో పింక్, ఊదా, తెలుపు రంగు రకాల్లో పూలు ఉన్నాయి. అధిక దిగుబడితో పాటు ఆకర్షణీయంగా కనిపించే ముద్ద, పలుచని రకాల పూలకు మంచి డిమాండ్ ఉంది. కాబట్టి మార్కెటింగ్ ఇబ్బంది లేకుండా.. రైతు లాభాలు పొందవచ్చు. సారవంతమైన అన్ని రకాల నేలల్లో ఈ సాగు చేపట్టవచ్చు. ప్రధానంగా నీరు ఇంకే ఎర్ర గరప నేలలు సాగుకు అనువుగా ఉంటాయి. ఈ సాగు చేపట్టాలనుకుంటే సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో నారు పోసుకోవాలి. జనవరి నుంచి ఫిబ్రవరి వరకు దిగుబడి వస్తుంది. మొక్క నాణ్యతతో ఉండాలంటే నారు దశలోనే జాగ్రత్తలు వహించాలి. ఎకరా చేనులో సాగు చేయాలంటే దాదాపు 1-1.5 కిలోల విత్తనం సరిపోతుంది. మొక్కలు-వరుసల మధ్య 30 సెంటీమీటర్ల దూరం పాటించి విత్తుకోవాలి. ఈ సాగులో చీడల సమస్య కూడా పెద్దగా ఉండదు. ఈ పంట కాలం 4 నెలలు. దిగుబడి వస్తున్న కొద్దీ కోతలు చేపడుతుంటారు. ఒక పంటలో దాదాపు 10-15 కోతలు చేపట్టే అవకాశం ఉంటుంది. మేలైన సస్యరక్షణ చర్యలు చేపడితే దాదాపు ఎకరాకు 4-5 టన్నుల దిగుబడి సాధించవచ్చు.

# కాసుల పంట డ్రాగన్ ఫ్రూట్
## సాగు వివరాలు - ప్రభుత్వ ప్రోత్సాహం

కొత్త పంటలు సాగు చేస్తూ అధిక దిగుడులు సాధించడం కోసం తెలుగు రైతులు ప్రత్యామ్నాయ పంటలపై ఆసక్తి చూపిస్తున్నారు. ఇందులో ప్రధానంగా డ్రాగన్ ఫ్రూట్ ఒకటి. మొదట్లో అధిక పెట్టుబడి అవుతున్నప్పటికీ రైతులకు అధిక లాభాలు తెచ్చిపెడుతోన్న పంట ఇది. ఒక్కసారి నాటితే దాదాపు 15-20 ఏళ్లపాటు దిగుబడినివ్వడం, ఆశించిన దానికంటే ఎక్కువే ఆదాయం వస్తుండటంతో రైతులు సాగుకు ఆసక్తి చూపిస్తున్నారు. ఇందులో ఉన్న పెద్ద సమస్యల్లా.. అధిక పెట్టుబడి. మొక్కలు, ఎరువులు, పోల్స్, ప్రధాన పొలం తయారీ, ట్రాన్స్పోర్ట్ ఛార్జీలు, డ్రిప్, కూలీ ఖర్చులన్నీ కలిపి ఎకరాకు దాదాపు రూ.6 లక్షలకు పైనే ఖర్చవుతుంది. ఈ ఫ్రూట్లో అధిక రోగనిరోధక శక్తి ఉండటం, ఔషధాల తయారీలో ఉపయోగించడంతో ప్రస్తుతం మార్కెట్లో భారీ డిమాండ్ ఏర్పడింది. విదేశాల్లో పండించే ఈ పంటకు అనుకూలమైన నేలలు మన దేశంలో ఉండటం విశేషం. దీంతో పాటు విత్తిన ఏడాది లోపే దిగుబడి మొదలై ఎక్కువ రోజులు రైతు లాభపడవచ్చు. 20-30 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత, నేల %జూ౧% 5.5 నుంచి 7 వరకు ఉన్న నేలల్లో ఈ మొక్క బాగా పెరుగుతుంది.

**ఎకరాకు 4 టన్నుల దిగుబడి:**

రసాయన ఎరువులతో సేద్యం చేయడం కంటే, సేంద్రియ విధానంలో సాగు చేస్తే అధిక లాభాలు, నాణ్యమైన దిగుబడులు పొందవచ్చని అనుభవమున్న రైతులు అంటున్నారు. కేవలం మొదటి ఏడాది పెట్టుబడి పెడితే మళ్లీ మీకు పెద్దగా ఖర్చేమీ ఉండదు. ఈ మొక్కలు, పండ్లను జంతువులు తినవు. చీడపీడల బెడద తక్కువే. మార్కెట్లో ప్రస్తుతం కిలోకు ధర రూ.150-200 వరకు పలుకుతోంది. మేలైన సేద్యం చేపడితే ఒక్కసారి పంట కోసినప్పుడు ఎకరాకు 2-4- టన్నులకు పైనే దిగుబడి వస్తుంది. టన్నుకు దాదాపు రూ.1.5లక్షల పైనే ఆదాయం ఉంటుంది. నాటుకున్న రెండో సంవత్సరం నుంచి రూ.9 లక్షల నికర దిగుబడి తీసుకోవచ్చు.

**సాగు వివరాలు:**

ఇది తీగ మాదిరిగా పాకుతూ పెరుగుతుంది. కాబట్టి కొమ్మలు వాలిపోకుండా ఎకరాకు దాదాపు 500 సిమెంట్ పోల్స్ను 10ఐ7 ఫీట్ల దూరంతో నాటుకోవాలి. పోల్ పై ఓ రౌండ్ సిమెంట్ బిళ్లను అమర్చాలి. కొందరు రైతులు టైర్లను అమరుస్తున్నారు. దీని ద్వారా మొక్కకు వేడి ఎక్కువ తాకి, కాయ, కాండం కుళ్లే అవకాశాలు ఉన్నాయి. ఒక్కో పోల్కు 4 మొక్కలు నాటుకోవాలి. అవి కిందికి వాలిపోకుండా.. తీగలు, ట్యూబ్లో గట్టిగా కట్టాలి.



**ప్రభుత్వ ప్రోత్సాహం:**

నీరు నిలువని సారవంతమైన అన్ని రకాల నేలలు, ప్రధానంగా ఇసుక నేలలు అనుకూలంగా ఉంటాయి. ఎంచుకున్న మొక్క రకాన్ని బట్టి ప్రతీ 15 రోజులకు ఒకసారి నీటిని అందించాలి. డ్రిప్ విధానం ద్వారా నీటిని అందిస్తే మొక్కలకు సమృద్ధిగా నీరు అంది, ఏకరీతిన పెరుగుతాయి. ఎకరం భూమిలో దాదాపు 1,800-2వేల వరకు మొక్కలు నాటుకోవాలి. ఒక చెట్టు దాదాపు 40-50 పండ్లనిస్తుంది. ఒక్కో పండు 400-500 గ్రాములు ఉంటుంది. సాధారణంగా రకాన్ని బట్టి, జూన్ నుండి డిసెంబర్ వరకు నెలకు ఒక పంట చొప్పున వస్తుంది. ఇందులో తెలుపు, ఎరుపు రకాలుంటాయి.

చాలా వరకు కొనుగోలుదారులు ఎరుపు రకాన్ని ఇష్టపడుతుంటారు. రుచికి తియ్యగా, అధిక ఔషధ గుణాలుండటంతో కొనుగోళ్లు ఎక్కువ జరుగుతున్నాయి.

కాబట్టి మీ నేల స్వభావం, మార్కెటింగ్ చూసుకున్న తర్వాతే సాగు మొదలుపెట్టండి. ప్రస్తుతం దీని సాగుకు ప్రభుత్వం ఉపాధి హామీ పథకంలో రైతుకు కొంత వరకు ఆసరా అవుతోంది. నర్సరీల నుంచి మొక్కలు తెప్పించడం, గుంతలు తీయించడం, డ్రిప్ సౌకర్యం కల్పించడం వంటివి ప్రభుత్వమే చేస్తుంది. సాగుకు అధిక ఖర్చులు ఉండటంతో అర ఎకరానికి మాత్రమే రాయితీ ఇస్తుంది.

# పెటునియా పూల సాగు.!





పెటునియా ఎండాకాలంలో మాత్రమే పూసే వార్షిక మొక్క. కొన్ని రకాల పెటునియాలు బహు వార్షిక మొక్కలు. ఇది సొలనేసియా కుటుంబంలో చెందిన మొక్క. పెటునియా పూలు గరాటు ఆకారంలో ఉంటాయి. సంకరణ పద్ధతి ద్వారా వివిధ రకాల పూలు తయారు చేస్తారు. పెటునియా మొక్కలు బోర్డర్ మొక్కగా, కుండీలలో పెంచటానికి, వేలాడే పూల కుండీలలో వివిధ రకాలుగా పెంచవచ్చును. ట్రంపెట్ ఆకారంలో ఉన్న పెటునియా పూలు ఎండాకాలంలో ఫ్లవర్ బెడ్‌లలో, కిటికీలలో అలంకరణకు పెట్టి కుండీలలో పెంచుకోవచ్చు.

**రకాలు :** ల్కెమ్ ల్కెట్, రోజ్ స్టార్, షుగర్ డాడీ, కార్పెట్ సిరీస్, వేవ్ బ్లూ, ఫాంటసీ, మొదలగు రకాలు వివిధ రంగులలో, ఆకృతులలో పూలు వస్తాయి.

**వాతావరణం :** పెటూనియా మొక్కలు సూర్యకాంతి చానా అవసరం, సుమారుగా 5-6 గంటలు సూర్యకాంతి పడితే ఈ మొక్కలు బాగా పెరుగుతాయి. నీడ ప్రాంతంలో పెంచితే తక్కువుగా పూలు వస్తాయి.

**నేలలు :** మంచి సారవంతమైన ఎర్ర నేలలు, ఇసుక నేలలు సాగుకు అనుకూలం, నేల ఉదజని సూచిక 6-7 ఉంటే మొక్క బాగా పెరుగుతుంది. ఉదజని సూచిక 7 కన్నా తక్కువుగా ఉంటే మొక్కలో ఇనుము లోపం తలెత్తుతుంది.

**ప్రవర్ధనము :** విత్తనం ద్వారా ప్రవర్ధనము : గ్రాండిఫ్లోర్ రకానికి చెందిన పెటూనియా మొక్కలను విత్తనం ద్వారా సాగుచేయవచ్చు. విత్తనం నాటడానికి ముందు నేలను బాగా దున్ను కోవాలి. దానికి కుళ్ళిన పశువుల ఎరువును కలుపుకొని నాటడానికి ఒక రోజు ముందు బాగా నీరు పెట్టాలి. 20-22% ఉష్ణోగ్రత వద్ద విత్తనం బాగా మొలకెత్తుతుంది. మొక్క వారం రోజుల వయసులో వేరు కుళు ళ్ళ సోకకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.

లేత కాండం మొక్కల ద్వారా ప్రవర్ధనము : సుమారు 3 ఇంచెస్ పొడవుగల లేత కాండం మొక్కలు కాండం చివర కొన నుండి తీసుకోవాలి. సగం పొడవున వరకు ఆకులను తీసివేయాలి. ముందుగా సిద్ధం చేసి పెట్టుకున్న మట్టి మిశ్రమంలో నాటుకోవాలి.

**నాటడం :** ఎప్పుడు అయితే కొమ్మకు 3 - 4 వరుసల ఆకులు వస్తాయో అప్పుడు వాటిని తీసి కుండీలలో నాటుకోవాలి. నాటడానికి ముందు కుండీలోని మట్టి మిశ్రమాన్ని పూర్తిగా తడిచేయాలి లేదా వివిధ ప్రదేశాలలో అలంకారం కోసం బెడ్డింగ్స్‌గా, బోర్డర్స్‌గా, గుంపులుగా ఈ మొక్కలను నాటుకోవచ్చు. ఎరువులు నాటడానికి ముందు నేలలో కుళ్ళిన పశువుల ఎరువును వేసుకోవాలి. నాటిన తరువాత 450 గ్రా. 10-10-10 ఎరువును చదరపు మీటరు వైశాల్యంలో ఉన్న నేలకి వేయాలి.

**నీటియాజమాన్యం :** పెటునియా మొక్క కొంత వరకు ఎండను తట్టుకుంటుంది. కానీ నేల రకాన్ని బట్టి, నేలలోని తేమ శాతాన్ని బట్టి వారానికి ఒక్క సారి కానీ, రెండు సార్లు కానీ నీటిని ఇవ్వాలి.

**తలలు తుంచడం :** మొక్క 15 సెంటీ మీటరు పొడవు పెరిగిన తరువాత తలలు తుంచడం చేయాలి. పెటునియాలలో తలలు తీయడం వల్ల శాఖీదు పెరుగుదల తగ్గి, పక్క కొమ్మలు ఎక్కువుగా వచ్చి పూలు ఎక్కువుగా వస్తాయి. ఎండిపోయిన పూలను తుంచివేయడం వలన కూడా కొత్త పూలు ఎక్కువుగా వచ్చే అవకాశం ఉంది.

**ప్రూనింగ్ :** ఎండాకాలం బాగా ముదిరిన తరువాత పెటునియా మొక్క కాండం బాగా పెరిగి వాటి చివరన పూలు వస్తాయి. ఇలాంటి సందర్భం లో కాండను ప్రూనింగ్ చేయడం ద్వారా ఎ క్కువుగా పక్క కొమ్మలు వచ్చి ఎక్కువ పూలు పూస్తాయి.

# తోటకూర.. అన్ని రుచుల కలిపిన ఆకు కూరని ఎలా సాగు చేయాలి?



మన రాష్ట్రంలో ఆకు కూరలన్నీ కలిపి ప్రస్తుతం సుమారుగా 16,740 ఎకరాలలో సాగుచేయబడి, 36,823 టన్నుల దిగుబడినిస్తున్నాయి. ఆకు కూరలు సమీకృత పోషకాహారంలో చాలా ముఖ్యమైన భాగం. ఇందులో ఎక్కువ లవణాలు, విటమిన్లు, ప్రోటీన్లు ఉన్నాయి.మనం పండించే ఆకుకూరల్లో తోటకూర ముఖ్యమైనది. ఎలాంటి పరిస్థితుల్లో పెంచటానికి అనువైనది. శీతాకాలంలో ఉష్ణోగ్రత 15 సెల్సియస్ కంటే తక్కువ ఉంటే పెరుగుదల సరిగా ఉండదు.ఇసుకతో కూడిన గరప నేలలు అనుకూలం. ఉదజని సూచి 6.0 – 7.0 ఉన్న నేలలు అనుకూలం.

నీరు నిలిచే బంకమట్టి నేలలు, ఇసుక నేలలు పనికిరావు. నేలను 4 – 5 సార్లు బాగా దుక్కిదున్నాలి. ఎకరాకు 10 టన్నుల పశువుల ఎరువును వేయాలి. మళ్ళను బాగా చదునుగా చేసుకోవాలి.తోటకూరని ఎక్కువగా వర్షాకాలం అయితే జూన్ నుండి అక్టోబరు నేలలో సాగు చేస్తారు. వేసవికాలంలో మే నేలలో సాగు చేస్తే మంచి దిగుబడి వస్తుంది. ఎకరాకు 800 గ్రాముల విత్తనం అవసరమవుతుంది. విత్తనం వేసేటప్పుడు 10 రెట్లు సన్నటి ఇసుకతో కలిపి వేయాలి. నారుమడిలో పోసుకొని కూడా 20 సెం.మీ. దూరంలో నాటుకోవచ్చు. ఈ విధంగా చేస్తే 1 కిలో విత్తనం సరిపోతుంది. విత్తనం వెదజల్లితే ఎకరాకు 2 కిలోల విత్తనం కావాలి.

**తోటకూర రకాలు:**

ఆర్.ఎన్.ఎ. 1: ఆకులు, కాండం లేత ఆకుపచ్చ రంగులో ఉంటాయి. ఈ రకంలో విటమిన్ 'ఎ','సి'లు అధికంగా ఉండటంతో పాటు కాండం కూడా పీచు లేకుండా చాలా మృదువుగా ఉండి, రుచికరంగా ఉంటుంది. నెలరోజుల్లో ఒక ఎకరాకు 6-7 టన్నుల వరకు దిగుబడినిస్తుంది. మొదటి కోత విత్తిన 15-20 రోజులకు వస్తుంది. కోత తరువాత బాగా శాఖలు విస్తరిస్తాయి. నీటి ఎద్దడి, తెల్ల ఆకుమచ్చ తెగులును తట్టుకొని అధిక దిగుబడి నిస్తుంది. ఆంధ్రప్రదేశ్ లోని అన్ని ప్రాంతాల్లో ఖరీఫ్, వేసవి కాలంలో పండించేందుకు అనువైనది.

ఆకులు,కాండం లావుగా ఉండి కండ కలిగి ఉంటాయి. ఒక ఎకరానికి 3-3.5 టన్నుల దిగుబడిని 25 రోజులలో ఇస్తుంది. ఆకులు వెడల్పుగా ముదురు ఆకుపచ్చ రంగుతో ఉంటాయి. విత్తనాలు చిన్నవిగా, నల్లగా ఉంటాయి.

ఆకులు కోలగ, ముదురు ఆకుపచ్చ రంగులో పొడవుగా ఉంటాయి. కాండం లేతగ, మృదువుగా ఉంటుంది. విత్తిన 30 రోజులకు కోతకు వస్తుంది. కాండం కూడ కూరగా పనికి వస్తుంది. ఎకరాకు 4-5 టన్నుల వరకు దిగుబడినిస్తుంది. విత్తనాలు పెద్దవిగా, నల్లగా ఉంటాయి.

మొక్కలు పొట్టిగా, ఆకులు చిన్నవిగా ఉంటాయి.

**సిరికూర :**

మొక్కలు పొట్టిగ, ఆకులు చిన్నవిగ ఉంటాయి. కాండం, వేరు కలిసే చోట గులాబిరంగులో ఉంటుంది. నాటిన 25 రోజులకు లేత మొక్కలను కాండంతో సహా కూరగా వాడుకొనవచ్చు. ఈ రకాలే కాకుండా పూసాకీర్తి, పూసాకిరణ్, పూసాలాల్ చౌలై, అక్క అర్క అరుణ రకాలను కూడా రైతులు సాగు చేస్తున్నారు. ఎకరాకు 20 కిలోల నత్రజని, 20 కిలోల భాస్వరం, 20 కిలోల పొటాష్ ల నిచ్చే ఎరువులను వేసి బాగా కలియదున్నాలి. కత్తిరింపులు తీసుకునే రకాలకు ఎకరాకు 30 కిలోల నత్రజనిని మూడు భాగాలుగా చేసి ప్రతి కత్తిరింపు తర్వాత నత్రజనిని వేసి నీరు పెట్టాలి.విత్తిన 15 %--% 20 రోజుల తర్వాత 20గ్రా యూరియా, ఒక లీటరు నీటికి, 20 పి.పి.యమ్ జిబ్బరెల్లిక్ ఆసిడ్ , ఒక లీటర్ నీటికి కలిపిన ద్రావణం పిచికారి చేస్తే అధిక లాభాలు వస్తాయి. అంతేకాక 25% నత్రజని ఆదా అవుతుంది. కలుపు నివారణకు ఎకరాకు డ్యుయల్ మందును తేలిక నేలలకు ఒక లీటరు లేదా బరువు నేలలకు 1.5 లీ. చొప్పున 200 లీటర్ల నీటిలో కలుపుకొని విత్తినలు నాటిన 24 - 48 గంటలలో భూమిపై పిచికారి చేయాలి. భూమిలో తేమను బట్టి 7 - 10 రోజుల వ్యవధితో నీరు కట్టాలి. వేసవిలో ప్రతి 5 - 6 రోజులకు ఒక తడిని ఇవ్వాలి.

ఆకుల అడుగు భాగాన తెల్లటి బుడిపెల వంటివి ఏర్పడతాయి. ఆకు పైభాగాన లేత పసుపు రంగు మచ్చలు ఏర్పడి, పండుబారి ఎండిపోతాయి. దీని నివారణకు లీటరు నీటికి 3గ్రా. కాపర్ ఆక్సీక్లోరైడ్ లేదా 2.5 గ్రా. మాంకోజెబ్ మందును కలిపి పిచికారి చేయాలి. ఆకుల అడుగు భాగం బాగా తడిచేలా చూడాలి.

చిన్న, పెద్ద పురుగులు ఆకులను కొరికి వేయడం వలన ఆకులు పనికి రాకుండా పోవడమేగాక, మార్కెట్ లో సరైన రేటురాదు. వీటి నివారణకు మలాథియాన్ 2 మి.లీ. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. పిచికారి చేసిన తర్వాత కనీసం 10 రోజుల వ్యవధి ఇచ్చి ఆకుకోయాలి.

కోత రకాలలో విత్తిన 25 రోజులకు మొదటి సారిగా తరువాత ప్రతి వారం నుండి 10 రోజులకు ఒక కోత చొప్పున 90 రోజులలో 4 %--% 5 టన్నుల వరకు దిగుబడి వస్తుంది. మొక్కను వేర్లతో సహా పీకి కట్టలు కట్టే రకాలలో 3 టన్నుల వరకు దిగుబడి వస్తుంది.

# ఈ కోడి మాంసం కిలో 1200 రూపాయలు.!






కరోనా తర్వాత అందరూ ఉద్యోగం కన్నా వ్యాపార చేసుకోవడమే మేలు అన్ని అనుకుంటున్నారు. సొంత గ్రామంలో ఉండి అక్కడే వ్యాపారం చేసుకోవడానికి అందరూ ఇష్ట పడుతున్నారు. గ్రామంలోనే ఉంటూ లక్షల్లో లాభాలిచ్చే బిజినెస్ ఐడియాలతో వ్యాపారం చేయాలి అనుకున్న వారికి కడక్‌నాథ్ కోళ్ల వ్యాపారం మార్కెట్లో ఈ మధ్య కాలంలో బాగా సందడి చేస్తుంది. కడక్‌నాథ్ కోళ్లు నలుపు రంగులో ఉండి, వాటి రక్త మాంసాలు కూడా నల్లగానే ఉంటాయి.కడక్‌నాథ్ కోళ్ళలో కొలెస్ట్రాల్ తక్కువగా ఉండటం వల్ల హార్ట్, షుగర్ పేషెంట్ల ఈ కోళ్లను తిన్నడం ఆరోగ్యానికి మంచిది. ఈ కడక్‌నాథ్ కోళ్ళలో ఐరన్, ప్రొటీన్లు ఎక్కువగా ఉంటాయి. కడక్‌నాథ్ కోళ్లను తిన్నడం వల్ల శరీరానికి చాలా పోషకాలు లభిస్తాయి. అందువల్ల మార్కెట్లో ఈ కోళ్ళకి మంచి డిమాండ్ ఉంది.మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో కడక్‌నాథ్ కోళ్లను ఎక్కువగా పెంచుతున్నారు. ఈ ప్రాంతాల్లో కోడక్‌నాథ్ కోళ్లను కాలీమాసీ అని అంటారు. ఈ రాష్ట్రాల్లో కోడక్‌నాథ్ కోళ్ళకి మంచి డిమాండ్ ఉండటంతో కృషి విజ్ఞాన కేంద్రాలు కడక్‌నాథ్ కోడి పిల్లలను అందిస్తుంది. ఈ కడక్‌నాథ్ కోళ్లు మధ్యప్రదేశ్‌లోని ఝబువా జిల్లాలో పుట్టడం వల్ల ఆ కడక్‌నాథ్ కోళ్లుకు జిఐ ట్యాగ్ కూడా ఇచ్చారు.

ఈ కడక్‌నాథ్ కోళ్ల వ్యాపారాన్ని మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వాలు సబ్సిడీలు, పథకాలు ఇస్తున్నారు. ఛత్తీస్‌గఢ్‌లో కడక్‌నాథ్ కోళ్ల వ్యాపారానికి 53,000 పెట్టుబడి అవుతుంది. ఈ 53,000 పెట్టుబడిని ప్రభుత్వ అకౌంట్లో డిపాజిట్ చేస్తే, ప్రభుత్వమే 1000 కోడిపిల్లలు, 30 కోళ్ల జాలీ, 6 నెలల పాటు ఉచిత దాణాను ఇచ్చి టీకా, ఆరోగ్య సంరక్షణ బాధ్యతను కూడా ప్రభుత్వమే తీసుకుంటుంది. ఈ కోళ్ల మార్కెటింగ్ కూడా ప్రభుత్వం సహాయం చేస్తుంది.

ఒక్క కడక్‌నాథ్ కోడిపిల్ల 70-100 రూపాయలు ఉంటుంది. ఈ కడక్‌నాథ్ కోడి గుడ్డు 20-30 అమ్ముతున్నారు.ఇతర రాష్ట్రలో 1000 కడక్‌నాథ్ కోడిపిల్లలతో వ్యాపారికి షెడ్ నిర్మించడానికి, కేజ్‌లల్లో పెంచడానికి, దాణా, ఇతర ఖర్చులు 4 లక్షలు వరకి పెట్టుబడి అవుతుంది. ఈ కడక్‌నాథ్ కోడిపిల్లలలు మూడు నాలుగు నెలల్లో అమ్ముకోవచ్చు.ఒక్క కడక్‌నాథ్ కోడి రెండు కిలోల వరకి పెరుగుతుంది. ఒక కిలో కడక్‌నాథ్ కోడి 1000-1200 వరకు మార్కెట్లో అమ్ముతున్నారు. ఈ కోళ్ల వ్యాపారం ఆన్లైన్ ద్వారా కూడా చేస్తున్నారు. ఆన్లైన్లో ఒక కోడి 800 వరకి అమ్ముతున్నారు. 1000 కోడి పిల్లలతో వ్యాపారం చేస్తే 9 లక్షల వరకి లాభాలు వస్తాయి.

# బీర సాగులో అద్భుతాలు.. లక్షల ఆదాయం.!



కూరగాయల సాగు, ఉత్పత్తిలో ప్రపంచంలోనే భారత్ నెంబర్ వన్. మన రైతులు ఎప్పటికప్పుడు అధునాతన పద్ధతులు, సంకరజాతి విత్తనాలు ఉపయోగిస్తూ కూరగాయల సాగులో అధిక దిగుబడులు సాధిస్తున్నారు. పూర్వ బీర సాగు చేసిన రైతులు నేలపై పాటించేవారు. ఆ విధానంలో పెద్దగా దిగుబడులు వచ్చేవి కావు. నేడు కొందరు రైతులు అడ్డ పందిరి విధానంలో బీర సాగు చేస్తూ లక్షల్లో సంపాదిస్తున్నారు. శ్రీకాకుళం జిల్లా సోంపేట సమీపంలో మండపిల్లి గ్రామ రైతు పార్వతీశం బీర సాగులో అపార అనుభవం గడించారు. ఏటా మూడు పంటల బీర సాగు చేస్తూ ఆదర్శ రైతుగా నిలిచారు.

అడ్డు పందిరి విధానంలో అధిక దిగుబడులు

నెల రోజులు పాకిన మొక్కలను అడ్డ పందికి పాకిస్తారు. ముందుగా అవు కర్రలు వాటిని అల్లుతూ లంగరు వైరు చుట్టి వాటికి బీర మొక్కలను పాకిస్తున్నారు. తీవ్రమైన గాలులు వచ్చినా అడ్డ పందిరి పడిపోకుండా కట్ట కర్రలు ఉపయోగిస్తున్నారు. లంగరు తీగ కేజీ రూ.300 ఉంటుంది. 25 సెంట్ల భూమికి 5 కేజీలు అవసరం అవుతుంది. అంటే 25 సెంట్లకు రూ. 1500 ఖర్చవుతోంది. లావు తాడు మరో 5 కేజీలు అవసరం ఉంటుంది. నెల రోజులు నేలపైన పాకిన మొక్కలను లంగరు వైరుకు పాకిస్తున్నారు. దీని వల్ల దిగుబడులు బాగా పెరుగుతున్నాయి. కాయ కోయడం కూడా చాలా తేలిక. 75 రోజులకే బీర లో మంచి దిగుబడులు తీయవచ్చని పార్వతీశం తెలిపారు. పంట వేసిన రెండున్నర నెలల నుంచి ఆ తరవాత మూడు నెలల వరకు దిగుబడి వస్తుంది. ఇలా 105 రోజుల పాటు రోజు విడిచి రోజు బీర కాయల దిగుబడులు వస్తున్నట్టు రైతు పార్వతీసం వారి అనుభవాలను పంచుకున్నారు.

ఈస్ట్ కోస్ట్ కంపెనీకి చెందిన రామా అనే వెరైటీ బీరను సాగు చేసి ఎకరాకు రూ.2 లక్షల ఆదాయం తీస్తున్నారు. 25 సెంట్లలో రోజు మార్చి రోజు వంద కేజీల దిగుబడి వచ్చిందని రైతు తెలిపారు. కిలో రూ.40కి విక్రయించారు. 25 సెంట్లలో 30 క్వింటాళ్ల దిగుబడి సాధిస్తున్నారు. ఇలా సగటున కిలో రూ.30 ధర అనుకున్నా 25 సెంట్లలో రూ.90 వేల ఆదాయం సంపాదిస్తున్నారు.

సొరసాగులో రైతు దిట్ట

సొర, బెండ సాగుతో ఏటా రూ.2 లక్షలు సంపాదిస్తున్నారు.కేవలం 90 సెంట్ల భూమిలో మూడు రకాల కూరగాయలు సాగు చేస్తూ సంవత్సరం పొడవునా దిగుబడులు సాధిస్తున్నారు. ఏటా మూడు పంటలు, మూడు రకాల కూరగాయల సాగుతో ప్రతి రోజూ ఆదాయం వస్తోందని రైతు పార్వతీశం చెబుతున్నారు. పొలం వద్దకే వచ్చి వ్యాపారులు కొనుగోలు చేసి తీసుకెళుతున్నారని ఆయన చెప్పారు.

# సేంద్రియ వ్యవసాయంలో చెరుకు సాగు చేయడం ఎలా ?

నీటి సదుపాయం ఉన్న మెరక భూములు లేదా తోట భూములు అనువైనవి. తేమను పోషకాలను ఎక్కువగా నిలుపుకోలేని తెలికనేలలను సేంద్రియ పదార్థాలువేసి అభివృధి పరచి చెఱకు నాటు కోవాలి . సారహీనమైన, లోతు తక్కువ కలిగి నేల పైపోరా గట్టి పడే భూము లను లోతైన దుక్కిచేసి ఎకరాకు 1 టన్ను పొడిగా చేసిన వేరుసెనగ తొక్కలను లేక వారి ఊక వేసి అభివృద్ధి పరచుకోవాలి . పాల చౌడభూముల్లో చెఱకు నాటేటపుడు, ముందుగా లవణాలను మురుగు నీటి కలవ ద్వారా తిసివేయాలి. లవణ పరిమితి నేలలో సెంటి మీటరుకు 2 మీలీ మోస్ లకన్నా ఎక్కువ ఉండకూడదు. క్షారభుములకు జిప్సం వేసి అభివృధి పరచి నాటుకోవాలి రేగుర్ నేలలో నిజామాబాదు, చల్క భూముల్లో 45 సెం.మీ. వరకు లోతు దుక్కి చేస్తే వేళ్ళ వ్యాప్తి బాగా ఉంటుంది.

పూత పూయని చెరుక చిగురు భాగంగాని, 7-8 నెలల వయస్సు గల లేవడి తోటల చెరుకును గాని మూడు కళ్ళ ముచ్చెలుగా కొట్టి విత్తనంగా వాడాలి . లేవడి తోటలను పెంచేందుకు ముదురు తోగుల నుంచి సేకరించిన గడలను మొదలు, చివర 1/3 భాగాలకు తీసివేసి మూడు కళ్ళ ముచ్చెలుగా చేసి, వేడి నీటిలో 52 సెల్సియస్ వద్ద 30 నిముషాలు లేదా తేమతో మిళితమైన వేడి గాలి 54 సెల్సియస్ వద్ద 4 గంటలు విత్తన శుద్ధి చేయాలి . వేడి నీటి విత్తన శుద్ధి ద్వారా కాటుక, గడ్డిదుబ్బ, ఆకుమాడు తేగుళ్ళను అరికట్టవచ్చు.

%కోస్తా ఆంధ్రాలో జనవరి %--% మార్చి మాసాల్లో, తెలంగాణాలోని ఎక్సాలి పంటను డిసంబర్ జనవరిలో ఆడాల్సి ఆగష్టు, సెప్టెంబర్లోను, రాయలసీమ ప్రాంతంలో జనవరి, ఫెబ్రవరిలోను నాటుకోవచ్చు. ముందుగా ఆడుటకు నవంబరు, జనవరి , మధ్యకాలంలో ఆడుటకు ఫెబ్రవరి %--% మార్చి, ఆలస్యంగా ఆడుటకు మార్చి లో అనువైన రకా నేలను 25-30 సెం .మీ లోతు వరకు ఇనుప నాగలితో దున్ని మెత్తటి దుక్కి చేయాలి 4-6 వారాలకు ముందు ఎకరాకు 10 టన్నుల పశువుల ఎరువు లేదా 5 టన్నుల బాగా ఆరిన పొడి ఫిల్టర్ మడ్డి వేసి కలియ దున్నాలి. చదును చేసిన తరవాత కాలువలను, బోదెలను రిడ్జర్ లేదా రెక్కల నాగలితో వేసుకోవాలి. కాలువ వెడల్పు 30 సెం .మీ లోతు 20 సెం మీ వుండాలి . చాళ్ళ మద్య స్వల్పకాలిక 80 సెం .మీ మద్యకాలిక రకాలకు 90 సెం .మీ ఆలస్యంగా వర్షాధారంగా నాటే చెఱకు కు 60 సెం.మీ ఎడం ఉండాలి.

పచ్చిరొట్ట ఎరువులు:

పొలంలో పైరు లేనపుడు పచ్చిరొట్ట పైర్లు జనుము, జీలుగ, పిల్లి పెసర పెంచుకొని 50 శాతము పుత దసలో ఉన్నపుడు భూమిలో కలియ దున్నాలి.

సేంద్రియ ఎరువులు:



4-6 వారాలకు ముందు ఎకరాకు 10 టన్నుల పశువుల ఎరువు లేదా 5 టన్నుల బాగా ఆరిన పొడి ఫిల్టర్ మడ్డి వేసి కలియ దున్నాలి. నత్రజని నందించే జీవన ఎరువులైన అజటోబాక్టర్ 2 కిలోలు ఎకరాకు లేదా అజోస్పైరిల్లం 4 కిలోలు ఎకరాకు 500 కిలోల పశువుల ఎరువులో కలిపి 2 దఫాలుగా నాటిన మూడవ రోజున సగభాగం నాటిన 45 వ రోజున మిగిలిన సగభాగాన్ని వేసుకోన్నట్లితే నత్రజని ఎరువుల్లో షుమారు 25 శాతం వరకు తగ్గించుకోవచ్చు. అలాగే ఎకరాకు 4 కిలోల ఫాస్ఫో బాక్టీరియా ముచ్చెలు నాటిన తరువాత ఆరవ రోజున జివ తడి ఇచ్చేముందు వేసుకుంటే భాస్వరపు ఎరువుల్లో షుమారు 25 శాతం వరకు ఆదా చేయవచ్చు.

పంట మొదటి నాలుగు నెలల్లో బాల్యదశ ఆరు రోజులకొకసారి, పక్వదశలో నవంబరు నుండి చెఱకు నరికే వరకు మూడు వారాలకొకసారి నీరు పెట్టాలి. బిందు సేద్యపద్ధతి అవలంభించడం వలన పరిమిత నీటి వనరులను పొదుపుగా వాడుకోవచ్చును జంట పాళ్ళ పద్ధతిలో 2.5లి3.5 చెరుకు సాగు చేసినప్పుడు, బిందు సేద్యపద్ధతి లో ఖర్చును తగిన్చుకోవచ్చును. నీటి ఎద్దడి పరిస్థితుల్లో చెరుకు నాటిన 3 వ రోజు ఎకరాకు 1.25 టన్నుల చొప్పున చెత్త కప్పటం ద్వారా భూమిలోని తేమ త్వరగా కోల్పోకుండా నివారించడంలో బాటు కలుపు, పీక పురుగుల ఉధృతి తగ్గించవచ్చు . ఈ యూరియా, మ్యురేట్ ఆఫ్ పోటాష్ 2.5 శాతాన్ని పైరు మీద పిచికారి చేయాలి . చెరువుల క్రింద వర్షాధారంగా సాగుచేసినపుడు, చెఱకు తోటకు బాల్య దశలో మొదటి తడిపెట్టిన 30 రోజులకు రెండవ తడిని పెట్టడం మంచిది వర్షాకాలంలో తోటల్లో నీరు నిల్వకుండా చూడాలి. మురుగునీటి కాల్వల ద్వారా గాని, నత్తగుల్ల లేదా ఆర్కిమెడిస్ సు ద్వారా నీటిని త్వరగా తీసివేయాలి. సాగునిటిలో లవణాల సాంద్రత అధికంగా ఉన్నపుడు 2 మి.ల్లీ మోస్లు సెం.మీ.కు, సోడియం కార్బోనేట్ అవశేషం లీటరు కు 5 మి.ల్లీ ఈక్వివలెంట్ల కన్నా అధికంగా ఉన్నపుడు పంచదార దిగుబడులు రసనాణ్యత తగ్గుతాయి.